www.jagritiweekly.com
సంపుటి : 77 సంచిక : 23 పుటలు : 52

# జాగృతి

కలి 5127-శ్రీ విశ్వావసు చైత్ర శుద్ధ విదియ
31 మార్చి-06 ఏప్రిల్ 2025
వెల : ₹20/-

## జానకీరాముల పరిణయం – జగత్కల్యాణం





## భద్రంగా ధరిత్రికి భారత పుత్రిక

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

77 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక


శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది & శ్రీరామ నవమి
శుభాకాంక్షలు
S.V. POOJA HOSPITAL
Plot No.33, Dharma Reddy Colony, Phase - II, Hydernagar,
Kukatpally, Hyderabad -500 072. Ph : 040-48511992.
Prof. Dr. K. Ram Singh
M.S. Gen. Surgeon
PROFESSOR OF SURGERY
Osmania Medical College
Osmania General Hospital, Hyd.
24/7 service
Dr. P. Premalatha
MBBS, D.G.O.
Obstetrician & Gynaecologist
Regd No. 42239
ఇక్కడ అన్ని రకాల ఆపరేషన్స్ చేయబడును
For Appointment Call : 9515 455 455
Constant care early cure

I ❤ HPCL
SVR SCHOOL
RK fuel mart, Opp Hanuman Temple Karmanghat,
SVR educational society, Saroornagar
Karnati Timber depot, Lingojiguda.
శ్రీ విశ్వావసు నామ సంవత్సర
ఉగాది & శ్రీరామ నవమి
శుభాకాంక్షలతో
Karnati Prudhvi Nataraj
Karnati Krishna Chaitanya

జాగృతి ఆధ్వర్యంలో ఏపీయూఎస్ వ్యవస్థాపక కార్యదర్శి

## స్వర్గీయ కొండపాక కిషన్‌రావు స్మారక

'నవలల పోటీ- 2025'కి రచయితలను ఆహ్వానిస్తున్నాం..



1936-2022

**ప్రథమ బహుమతి**
**రూ. 25,000**

**ద్వితీయ బహుమతి**
**రూ. 20,000**

**సూచనలు :**

- ఇతివృత్తం భారతీయ జీవన విధానానికి, విలువలకు అద్దం పట్టేదిగా ఉండాలి. సామాజిక, చారిత్రక, పౌరాణిక అంశాలను స్వీకరించవచ్చు. వ్యావహారిక భాషలోనే ఉండాలి.
- నవల 125-150 (ఎ4, 15 పాయింట్) పేజీలకు మించరాదు.
- సాధ్యమైనంతవరకు డీటీపీ చేయించిన రచనలనే, పోస్ట్ ద్వారా మాత్రమే పంపాలి. వ్రాతప్రతులైతే చక్కని దస్తూరితో, ఒక్క కొట్టివేత కూడా ఉండరాదు.
- నవల మీద రచయిత పేరు ఉండరాదు. విడిగా హామీపత్రంలో పూర్తి చిరునామా మొబైల్ నంబర్‌తో సహా రాయాలి. రచన తమ సొంతమని, అనువాదం, అనుసరణ కాదని, ఎక్కడా ప్రచురితం, ప్రసారం కాలేదని హామీ ఇవ్వాలి.
- ఎంపిక విషయంలో తుది నిర్ణయం న్యాయనిర్ణేతలదే. ఉత్తర, ప్రత్యుత్తరాలకు తావు లేదు.
- నవలలు పంపవలసిన చిరునామా : 3-4-228/4/1, జాగృతిభవన్, లింగంపల్లి, కాచిగూడ, హైదరాబాద్- 500027.

**నవలలు మాకు చేరవలసిన ఆఖరి తేదీ : 08 ఏప్రిల్, 2025**






జాగృతి పాఠకులకు,
శ్రేయోభిలాషులకు

శ్రీ విశ్వావసు నామ సంవత్సర
శ్రీరామ నవమి &
బీజేపీ ఆవిర్భావ దినోత్సవ
(ఏప్రిల్ 6)
శుభాకాంక్షలతో...





Dr. Kilaru Dileep, B.E. (Civil), LLB, MBA, Ph.D
Vaaradhi Co-ordinator, (State Public Grievance Cell) BJP

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.**

జి.తుకారాం : సర్క్యులేషన్ మేనేజర్
**040-27561453 / 9959997013**

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

| | | |
|---|---|---|
| కె. దుర్గారెడ్డి : | అసోసియేట్ ఎడిటర్ | - |
| సబ్ ఎడిటర్ : | - | 9959991304 |

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ

## చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ "To Bank / UPID" ఆప్షన్ వాడండి.

Link / QR Code ద్వారా మీ చందా చెల్లించినప్పుడు Remarks దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

5 సం॥ల చందా రూ.4000 సంవత్సర చందా రూ.850

**బ్యాంకు ఖాతా వివరాలు**

A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L


– సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

అంధుడు అంధులకు నాయకత్వం వహిస్తున్న తీరులోనే కాంగ్రెస్ ఇతర ప్రతిపక్షాల తీరు కనిపిస్తున్నది. కానీ ఆ గుడ్డితనం ఇన్నాళ్లకి ప్రపంచ శక్తిగా ఎదుగుతున్న భారత్‌కు గండి కొట్టేదే. నిజానికి ఈ పక్షాలన్నీ యథాతథ స్థితిని కోరుతున్నవే. దేశం ఒక్క అడుగు కూడా ముందుకు వేయడం వీటికి ఇష్టం ఉండదు. దేశం పట్ల, దేశభద్రత పట్ల అధికార పక్షానికే కాదు, తమకూ బాధ్యత ఉంటుందన్న వాస్తవానికి ఇవి ఎప్పుడో నీళ్లొదిలాయి. నియోజకవర్గాల పునర్ విభజన పేరుతో ఇప్పుడు జరుగుతున్న వీరంగం అందుకు సంబంధించినదే.

నియోజకవర్గాల పునర్ విభజనతో దక్షిణాదికి అన్యాయం జరిగిపోతుంది, ఇక తిరుగుబాటే తమకు శరణ్యం వంటి అవాచ్యాలు వెల్లువెత్తిస్తున్న విపక్ష నేతలు మొదట సమాధానం చెప్పవలసిన ప్రశ్న– అసలు పునర్ విభజన పని మొదలయిందా? దీని మీద కేంద్ర ప్రభుత్వం ఏదైనా కార్యాచరణ, విధివిధానాలు ప్రకటించిందా? లేదే! అయినా ఆలూ లేదు చూలూ లేదు కొడుకు పేరు సోమలింగం అన్న తీరులో విపక్ష శిబిరం అఘోరిస్తున్నది. ఇక దున్నపోతు ఈనిందంటే దూడను కట్టేయమన్న చందంగా ఉంది దేశంలో మీడియా ధోరణి. పునర్ విభజన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలనీ, 1971 జనాభా లెక్కల ప్రకారమే పునర్ విభజన చేయాలనీ కోరుతూ చెన్నైలో మార్చి 22న జరిగిన సమావేశంలో పాల్గొన్నవారు ఆత్మశోధన చేసుకోవాలని ఆర్‌ఎస్‌ఎస్ సంయుక్త కార్యదర్శి అరుణ్‌కుమార్ కోరారు. నిజానికి ఇప్పుడు ప్రతిపక్షాలు లేవదీస్తున్న ఆందోళన అర్థరహితమైనదే కాదు, దేశ సమైక్యతకు భంగకరం కూడా. కొత్తగా జనాభా లెక్కలు తీయలేదు. ఏ చట్టసభలోను చర్చ జరగలేదు. అసలు పునర్ విభజన పేరుతో ఏ బిల్లునూ రూపొందించలేదు. అయినా ఎందుకీ రగడ అంటున్నారాయన. ఈ గొడవంతా ప్రజల కోసమా? మీమీ రాష్ట్రాల శ్రేయస్సు కోసమేనా? లేదా మీమీ రాజకీయ అజెండా కోసమా? మొదట తేల్చి చెప్పాలని అరుణ్ కుమార్ నిగ్గదీయడం అందుకే. పునర్ విభజన ప్రక్రియ ఏదీ మొదలు కాకుండానే ఎందుకీ రాద్ధాంతమో చెప్పాలని ఆ నేతలను అంతా నిలదీయాలని అభిప్రాయపడడం న్యాయమే. 2002లో జరిగిన పునర్ విభజన, చట్టం తెచ్చిన

**శాలివాహన 1947 శ్రీ విశ్వావసు చైత్ర శుద్ధ విదియ**

## లోపలి పేజీలలో...




6లో

ముఖపత్ర కథనం

**భద్రంగా ధరిత్రికి భారత పుత్రిక**

ధారావాహిక నవల

**తూర్పు-పడమర**

– గన్నవరపు నరసింహమూర్తి



20లో

ఆ నో భద్రాః

**ధరాతలం మీద దాశరథి అడుగుజాడ**



26లో

# జాగృతి

## సంపాదకీయం

తరువాత జరిగింది. 1972లోనూ అదే పద్ధతి.

చెన్నై సమావేశానికి వేదికను ఏర్పాటు చేసిన తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ఒక్క కొత్తమాట కూడా చెప్పలేదు. పునర్ విభజనకు జనాభాను ప్రాతిపదికగా తీసుకోకూడదన్నది ఆయన ఉవాచ. ఇక అందులో పాల్గొన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, బీఆర్ఎస్ నేత కేటీఆర్, కేరళ ముఖ్యమంత్రి పినరయ్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అందరిదీ ఒకటే ముక్తాయింపు. దక్షిణాదికి 'బీజేపీ అన్యాయం' చేస్తోందనే. పినరయ్ అయితే సమాఖ్య వ్యవస్థ మీద సంఘ్ బహిరంగ యుద్ధం

# చెన్నై సమావేశం

ఆరంభించిందంటూ నోటి వాటం ప్రదర్శించారు. కాబట్టి ఈ ఆమాంబాపతు పార్టీల ఏడుపంతా నియోజకవర్గాల పునర్ విభజన మీదనా? లేక బీజేపీని వచ్చే ఎన్నికలలో అయినా ఓడించడం గురించా? అన్న ప్రశ్న తలెత్తుతుంది. స్టాలిన్ అనే ద్రవిడవాదపు నూతిలో కప్ప దృష్టి మాత్రం త్వరలో రాష్ట్రంలో జరగబోయే ఎన్నికలు, వాటిలో ఆయన, ఆయన కుటుంబ భవిష్యత్తుకే పరిమిత మన్నది నిజం. ఇక రేవంత్‌రెడ్డి మాటలన్నీ రాహుల్ గాంధీ అంతరంగాన్ని బయటపెట్టేవే. సమాఖ్య స్ఫూర్తికి విఘాతం, దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయాల పరంపర అంటూ బీఆర్ఎస్ నాయకుడు కేటీఆర్ పెద్ద పెద్ద సుద్దులు పలికారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి సదస్సుకు హాజరుకాకున్నా కొంచెం ఇంచుమించు విపక్షం గొంతునే అనుసరించారు. ఎందుకో పాపం, మమతా ఈ సదస్సుకు దూరంగా ఉన్నారు. బీజేపీని గుడ్డిగా వ్యతిరేకించేవే అయినా ఎస్పీని, ఆర్‌జేడీని పిలవలేదు. అవి ఉత్తరాది పార్టీలని కాబోలు. జనాభాను పరిగణనలోనికి తీసుకుని నియోజకవర్గాల పునర్ విభజన చేయడం అపచారం అంటోంది ఈ శిబిరం. ఎందుకంటే జనాభా నియంత్రణను తుచ తప్పకుండా పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు ఇంకా రూపురేఖ లేని పునర్ విభజన చేటు చేస్తుందని వీళ్ల ఊకదంపుడు. వీళ్లంతా ప్రజాస్వామ్యం, సమాఖ్య వ్యవస్థ, రాజ్యాంగం విరుద్ధం, ప్రజాహితం వంటి మాటలు మాట్లాడుతుంటే దయ్యాల సదస్సులో వేదాలు వల్లించినట్టే ఉంది. ఈ దేశంలో మెజారిటీ మతస్థుల మనోభావాలను దారుణంగా గాయపరిచిన ఉదయనిధి స్టాలిన్ తండ్రితో పాటే సదస్సుకు హాజరై దాని అసలు ఉద్దేశానికి అద్దం పట్టారు.

ఏ విధంగా చూసినా చెన్నై సమావేశం విభజనవాదులు, హిందూత్వ వ్యతిరేకులు, కేవలం బీజేపీ వ్యతిరేకులు, అర్బన్ నక్సల్స్ కూడిక. వేర్పాటువాదుల వేదిక. త్వరలో జరగబోయే ఎన్నికలలో తమ కుటుంబం గెలవాలన్న ఆశ ఒకరిది. వారి రాష్ట్రంలో మూడో పార్టీ స్థానంలో ఉన్న బీజేపీ తమకు పోటీకి తయారుకావడం భరించలేని వారు ఇంకొకరు. అంతా సొంత అజెండాలతో కొలువు తీరినవారే. నియోజక వర్గాల పునర్ విభజన అంత ప్రజాస్వామ్య వ్యతిరేకమే అయితే, రాజ్యాంగ విరుద్ధమే అయితే న్యాయస్థానాన్ని ఆశ్రయించ వచ్చు కదా! ప్రజలని ఎందుకు రెచ్చగొట్టడం? ఉత్తర భారతం, దక్షిణ భారతం అని పదే పదే వల్లించడం ఎందుకు? పంజాబ్‌కు సీట్లు తగ్గిపోతాయని ఎవరూ అనలేదు. మరి మాన్ ఎందుకు వచ్చినట్టు? ఇది చాలు, ఇది వేర్పాటువాదుల హడావిడి అని చెప్పడానికి. వీళ్లంతా దేశాన్ని 1946 నాటికి తీసుకుపోవాలని అనుకుంటున్నారా? మళ్లీ సంస్థానాలకు ప్రాణప్రతిష్ఠ చేసి కుటుంబాలకు అప్పగించి కులకాలని కోరుతున్నారా? ఇవన్నీ కాకున్నా పాతికేళ్ల వరకు అసలు పునర్ విభజన మాటే ఎత్తరాదని అనడానికి వీళ్లెవరు? ★




అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్




కథ

**శుభమస్తు**

– కోటమర్తి రాధాహిమబిందు





| | | | | | |
|---|---|---|---|---|---|
| ఔరంగజేబ్ ప్రేతాత్మ భారత్‌ను భయపెట్టలేదు! (జాతీయం) | - | 12 | జానకీరాముల పరిణయం–జగత్కల్యాణం (ప్రత్యేక వ్యాసం) | - | 29 |
| అప్పుల సుడిలో ప్రాజెక్టుల విలవిల (తెలంగాణ) | - | 16 | చీకటితెరలో పగటివేషం (గళమెత్తిన గతం) | - | 30 |
| కోస్తాకు కీలకం గుల్లలమోద క్షిపణి కేంద్రం (ఆంధ్రప్రదేశ్) | - | 18 | మత రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధం (అ.భా.ప్ర.సభ) | - | 32 |
| కమలామణి! (మహిళ) | - | 22 | లాజిక్, మ్యాజిక్ లేని 'షణ్ముఖ' (సినిమా) | - | 38 |
| కొల్లిమర్ల వెంకటేశ్వర్లు–సైద్ధాంతిక నిబద్ధతకు చిరునామా | - | 23 | అహ్మదాబాద్ వేదికగా 2036 ఒలింపిక్స్...? (క్రీడ) | - | 39 |

# భద్రంగా ధరిత్రికి

భారత సంతతికి చెందిన వ్యోమగామి సునీతా విలియమ్స్ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం – ఐఎస్ఎస్ నుంచి సురక్షితంగా భూమికి తిరిగి వచ్చారు. తొమ్మిది నెలల సుదీర్ఘ నిరీక్షణకు స్వస్తి పలుకుతున్నట్టుగా భారత కాలమానం ప్రకారం మార్చి 19, బుధవారం తెల్లవారుజామున 3.27 గంటలకు అమెరికాలో ప్రైవేటు అంతరిక్ష పరిశోధన సంస్థ స్పేస్ఎక్స్‌కు చెందిన 'క్రూ డ్రాగన్ ఫ్రీడమ్' వ్యోమనౌక సునీతా విలియమ్స్‌తో పాటుగా మరో ముగ్గురు వ్యోమగాములను అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రంలోని తలహాస్సీ నగరంలో అట్లాంటిక్ సముద్ర తీర ప్రాంతానికి సురక్షితంగా చేర్చింది. ఆమెతో పాటుగా ఒకరి తర్వాత ఒకరు అన్నట్టుగా డ్రాగన్ నుంచి వెలుపలకు వచ్చిన ఇతర వ్యోమగాములు నిక్ హేగ్, అలెగ్జాండర్, విల్మోర్ చిరునవ్వులు చిందిస్తూ విజయసంకేతంగా బొటనవేలును చూపించారు.

ఐఎస్ఎస్ నుంచి బయలుదేరిన డ్రాగన్ అట్లాంటిక్ సముద్ర జలాలకు 18 వేల అడుగుల ఎత్తులో ఉండగా డ్రాగన్‌కు చెందిన రెండు డ్రోగ్‌చూట్లు తెరుచుకున్నాయి. అప్పటికి డ్రాగన్ గంటకు 560 కి.మీ.ల వేగంతో సముద్రం వైపునకు వస్తోంది. డ్రోగ్‌చూట్లు విచ్చుకున్న కారణంగా వ్యోమనౌక వేగం గణనీయంగా తగ్గిపోయింది. ఆ తర్వాత దాని వేగం గంటకు 190 కి.మీ.లకు చేరుకునేసరికి డ్రాగన్ సముద్ర జలాలకు 6,500 అడుగుల ఎత్తులో ఉంది. సరిగ్గా అప్పుడే దాని వేగాన్ని మరింత తగ్గించడానికి అన్నట్టుగా రెండు పారాచూట్లు తెరుచుకున్నాయి. కాసేపటికి పునరుపయోగించే డ్రాగన్ వ్యోమనౌక నెమ్మదిగా సముద్ర జలాల్లోకి ఓ గాలి బుడగలా దిగి తేలియాడ సాగింది. ఆ సరికే డ్రాగన్‌ను మేగన్ నౌక మీదకు సురక్షితంగా చేర్చడానికి అవసరమైన సిబ్బందితో ఆ చుట్టుపక్కల మోహరించిన స్పీడ్ బోట్లలో ఒకటి వేగంగా నీటిని చీల్చుకుంటూ డ్రాగన్ దగ్గరకు చేరుకుంది. స్పీడ్ బోట్‌లో ఉన్న ముగ్గురు ఉద్యోగుల్లో ఒకరు పబ్లిక్ పార్కులో రాకెట్‌ను పోలిన జారుడు బల్లపైకి పిల్లలు లంఘించినట్టుగా వ్యోమనౌక మీదకు ఎగిరి దుమికాడు. డ్రాగన్‌ను తాళ్లతో బంధించి, దానిపైనే ఉండిపోయాడు. ఈ లోగా అప్పటికే అక్కడకు చేరుకున్న డాల్ఫిన్లు వ్యోమనౌక చుట్టూ తిరుగుతూ సముద్ర జలాల్లో గంతులు వేయసాగాయి. ఆ తర్వాత స్పీడ్ బోటు తోడు రాగా మేగన్ నౌకను చేరుకున్న డ్రాగన్‌ను నౌకకు అమర్చిన రెండు భుజాలను గుండ్రంగా కలిపినట్టుగా ఉన్న ఓ ఛత్రం మేగన్ మీద ఉన్న వృత్తాకారంలో ఉన్న మెత్తటి పరుపు మీదకు చేర్చింది. అనంతరం ఆ పరుపు పట్టాల మీదుగా డ్రాగన్‌ను నౌక మధ్య భాగంలోకి చేర్చింది. అక్కడ ఉన్న సిబ్బంది వ్యోమనౌకపైకి గొట్టాలతో నీళ్లను పోయడం ద్వారా దానిని శుద్ధి చేశారు. అదే సమయంలో సుదీర్ఘ ప్రయాణం చేసిన తర్వాత ఏ మాత్రం వేడి దాని మీద ఉన్నా కానీ అది ఈ జలాభి షేకంతో చల్లారిపోయింది. ఆ తర్వాత డ్రాగన్‌పైన ఉన్న చిన్నపాటి తలుపును తెరిచారు. సిబ్బందిలో ఒకరు లోపలకు వెళ్లారు. లోపల నలుగురు వ్యోమగాములు ప్రత్యేక దుస్తులతో, పక్కపక్కనే ఉన్న నాలుగు కుర్చీల్లో కూర్చొని మెలకువగా కనిపించారు. అలా లోపలకు వెళ్లిన వ్యక్తి మొదటగా ఆ నలుగురు దగ్గర ఉన్న ట్యాబ్‌లను తీసుకొని లోపలి నుంచే బైట ఉన్న సిబ్బందికి అందించాడు. బైట ఉన్న సిబ్బంది ఆ తర్వాత తెరిచి ఉన్న తలుపునకు ఓ చెక్కబల్ల లాంటి దాన్ని చేర్చారు. అదే సమయానికి ఓ స్ట్రెచర్‌ను కూడా అక్కడికి తీసుకువచ్చారు. ఒకరి తర్వాత ఒకరు అన్నట్టుగా నలుగురు





# భారత పుత్రిక

వ్యోమగాములను డ్రాగన్ లోపలి నుంచి వెలుపలకు తీసుకొనివచ్చారు. వెలుపలకు వచ్చిన ఆ నలుగురు చిరునవ్వులు చిందించారు. అప్పటికే సిద్ధంగా ఓ హెలికాప్టర్ వారిని హ్యూస్టన్‌లో నాసాకు చెందిన హ్యూస్టన్ అంతరిక్ష కేంద్రానికి తరలించింది. ఆ విధంగా 286 రోజులు ఐఎస్ఎస్‌లో అనుకోకుండా ఉండిపోయిన సునీతా విలియమ్స్ రోదసి యాత్ర సుఖాంతమైంది.

**భారత పుత్రికకు అభినందనల వెల్లువ**

భూమి మీదకు క్షేమంగా తిరిగి వచ్చిన సునీతా విలియమ్స్ పైన అభినందనలు, శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఇదే విషయమై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఎక్స్‌లో పోస్ట్ చేసిన ఓ సందేశంలో సునీతా విలియమ్స్‌ను 'భారత పుత్రిక' అని పిలిచారు. ఆమెతో పాటుగా మరో ముగ్గురు వ్యోమగాములను సురక్షితంగా భూమికి చేర్చడం వెనుక కృషి చేసిన యావత్ బృందానికి అభినందనలు తెలిపారు. "వారి చరిత్రాత్మక యాత్ర సంకల్పం, సంఘటిత శ్రమ, అసాధారణమైన సాహసం సమ్మిళితమైన ఓ వృత్తాంతం. వారి దృఢ సంకల్పానికి సెల్యూట్ చేస్తున్నాను. వారు ఆరోగ్యవంతులుగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను" అని రాష్ట్రపతి పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ వ్యోమగాములకు స్వాగతం పలికారు. ప్రధాని ఎక్స్‌లో రాసుకొచ్చిన ఓ సందేశంలో "క్రూ 9కు సుస్వాగతం. ఈ ధరిత్రి మీరు లేని లోటును తట్టుకోలేకపోయింది. వారు ఎదుర్కొన్న పరీక్ష శౌర్యం, తెగింపు, హద్దుల్లేని మానవ స్ఫూర్తికి పరీక్ష. సునీతా విలియమ్స్, తదితర వ్యోమగాములు నిజమైన పట్టుదల అంటే ఏమిటో మరోసారి మనకు చూపించారు. అనంతమైన అజ్ఞాతాన్ని ఎదుర్కోవడంలో అచంచలమైన వారి సంకల్పం కోట్లాది మందికి శాశ్వతంగా స్ఫూర్తిని ఇస్తుంది" అని ప్రధాని కొనియాడారు. ఇదే సందర్భంగా భారత్‌కు రావాల్సిందిగా సునీతా విలియమ్స్‌కు మోదీ ఆహ్వానించారు.

**సునీతా పూర్వీకుల గ్రామంలో హరహర మహదేవ్**


సునీతా విలయమ్స్ భూమి మీదకు సురక్షితంగా చేరుకున్నారనే వార్త గుజరాత్‌లోని మెహ్‌సనా జిల్లాలోని ఆమె తండ్రి దీపక్ పాండ్యా పూర్వీకుల గ్రామం ఝులసాన్‌లో సంబరాలు ఆకాశాన్ని అంటాయి. ఆ గ్రామ ప్రజలు ఆమె భూమికి తిరిగి వస్తున్నారనే వార్త తెలిసినప్పటి నుంచి ఆమె సురక్షితంగా చేరుకోవాలని ప్రార్థిస్తూ దేవాలయంలో గుమిగూడారు. యజ్ఞం నిర్వహించారు. అఖండ జ్యోతిని వెలిగించారు. గ్రామస్తులు టెలివిజన్‌పై సునీతా విలియమ్స్ భూమికి చేరుకున్న వైనాన్ని లైవ్‌లో చూడగానే బాణసంచా కాల్చారు. నాట్యం చేశారు. 'హరహర మహదేవ్' అంటూ లయకారుడైన మహాశివుడికి భజన చేశారు. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు సునీతా విలియమ్స్ ఫోటోతో ఊరేగింపు చేపట్టారు.

**గగన్‌యాన్‌కు ఊతం**

వ్యోమగామి సునీతా విలియమ్స్ ఐఎస్ఎస్‌లో తొమ్మిది నెలలు ఉండి భద్రంగా తిరిగి భూమికి చేరుకోవడంతో భారత్ ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్ మిషన్‌కు మద్దతు లభించినట్టయిందని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ – ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వీ నారాయణన్ అన్నారు. ఆయన మాట్లాడుతూ "దీని నుంచి మనం రెండు పాఠాలు నేర్చుకోవాలి. ఒకటి ఈ రకమైన మిషన్ సాంకేతికంగా ఎంతగానో పురోగమించినది. ఇక రెండవది ఇది ఓ సవాల్‌తో కూడుకున్న మిషన్. అంతరిక్ష కార్యక్రమంలో అయితే విజయం లేదంటే ఓటమి ఉంటుంది. నూటికి 95 శాతం విజయం అనే అంచనా ఏ మాత్రమూ ఉండదు. సునీతా విలియమ్స్ భూమికి తిరిగి చేరుకోవడాన్ని మేం నిశితంగా పరిశీలించడానికి కారణం మేము కూడా అలాంటి ఓ మిషన్ (గగన్‌యాన్) చేపడుతున్నాం కాబట్టి" అని అన్నారు.

ఇస్రో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గగన్‌యాన్ మిషన్ ఉద్దేశం ముగ్గురు వ్యోమగాములను వ్యోమనౌకలో భూమి నుంచి 400 కి.మీ.లపైన కక్ష్యలో మూడు రోజులు పరిభ్రమించేలా చేసి, వారిని తిరిగి భూమి మీదకు సురక్షితంగా తీసుకురావడం.





# పరిశోధనలకు అంతర్జాతీయ

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం – ఐఎస్ఎస్ భూమిని ఆవరించి ఉన్న కక్ష్యలో పరిభ్రమించే అతిపెద్ద అంతరిక్ష వాహనం. ఇది వ్యోమగాములు, అంతరిక్ష యాత్రికులకు ఓ ఇల్లు. ఐఎస్ఎస్ ఓ అద్వితీయమైన ప్రయోగశాల. దీనిని అనేక దేశాలు కలసికట్టుగా పనిచేసి నిర్మించాయి. వ్యోమగాములు రోదసీలోనే విడివిడిగా ఉన్న భాగాలన్నింటినీ కలపడం ద్వారా ఐఎస్ఎస్‌కు రూపకల్పన చేశారు. ఇది భూమికి దాదాపు 402.336 కి.మీ.ల ఎత్తులో భూమి చుట్టూ పరిభ్రమిస్తుంటుంది. గంటకు 28,163.52 కి.మీ.ల వేగంతో తిరుగుతుంది. దానర్థం అది ప్రతి 90 నిమిషాలకు ఒకసారి భూమి చుట్టూ పరిభ్రమిస్తుంది. అమెరికా సమాఖ్య ప్రభుత్వానికి చెందిన ఓ స్వతంత్ర ఏజెన్సీ నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ – నాసా రోదసిలో మనుషుల జీవనాన్ని, పనితీరును తెలుసుకునేందుకు దీనిని వినియోగిస్తోంది. ఇలా తెలుసుకున్న విషయాలు భవిష్యత్తులో మానవులను కనీవినీ ఎరుగని రీతిలో రోదసీలోకి పంపించడాన్ని సుసాధ్యం చేస్తుంది.

**ఐఎస్ఎస్‌కు ఎన్నేళ్లు?**

ఐఎస్ఎస్ తొలి భాగానికి అంకురార్పణ నవంబరు, 1998లో జరిగింది. రష్యాకు చెందిన ఓ రాకెట్ రష్యన్ జార్యా అనే నియంత్రణ మాడ్యూల్‌ను అంతరిక్షంలోకి పంపించింది. అమెరికా దేశానికి చెందిన ఎండీవర్ అనే రోదసీ నౌక రెండు వారాల తర్వాత జార్యాను కక్ష్యలో కలుసుకుంది. అంతరిక్ష సిబ్బంది యూనిటీ నోడ్‌ను జార్యాతో జోడించారు. తర్వాతి రెండేళ్లలో ఐఎస్ఎస్ కోసమని మరిన్ని భాగాలను జోడించారు. మొట్టమొదటగా ఐఎస్ఎస్ సిబ్బంది నవంబర్ 2, 2000లో చేరుకున్నారు. కాలం గడుస్తున్న కొద్దీ మరిన్ని భాగాల జోడింపుతో నిర్మాణం కొనసాగింది. నాసా, ప్రపంచమంతటా ఉన్న దాని భాగస్వాములు 2011 నాటికి అంతరిక్ష కేంద్రం నిర్మాణాన్ని పూర్తి చేశాయి.

**ఫుట్‌బాల్ స్టేడియం సైజులో**

ఐఎస్ఎస్ పరిమాణంలో ఓ ఐదు పడక గదుల ఇల్లు లేదా రెండు బోయింగ్ 747 జెట్‌లైనర్లు అంత ఉంటుంది. ఇందులో ఆరుగురికి చోటు ఉంటుంది. అదే ఐఎస్ఎస్‌ను భూమి మీద తూచినప్పుడు దాని బరువు 45,359.237 కిలోలు లేదా 45.359 టన్నులు ఉంటుంది. దీనికి బిగించిన సౌర ఫలకాల అమరిక అంచుల నుంచి కొలిచినప్పుడు అది ఓ ఫుట్‌బాల్ స్టేడియం అంత ఉంటుంది. ఇదంతా అమెరికా, రష్యా, జపాన్, ఐరోపా దేశాలు పంపించిన ప్రయోగశాల మాడ్యూల్స్‌ను కలుపుకొని వేసిన లెక్కలు.

**పని చేస్తుందిలా..**

ఐఎస్ఎస్‌లో వ్యోమగాములు శాస్త్రీయ పరిశోధన చేసుకోవడానికి ఉపకరించే ప్రయోగశాలలకు తోడు అనేక ఇతర విభాగాలు ఉంటాయి. రష్యా ప్రప్రథమంగా పంపించిన మౌలిక వ్యవస్థలతో కూడిన మాడ్యూళ్లు ఇది పనిచేయడానికి ఎంతగానో అవసరపడతాయి. అవి మానవులు బస చేయడానికి చోటును కూడా సమకూరుస్తాయి. నోడ్స్ అని పిలిచే మాడ్యూళ్లు దీనిలో విభాగాలను ఒకదానితో మరొకదాన్ని అనుసంధానం చేస్తాయి. ఐఎస్ఎస్ తన రెక్కలను చాపుతున్నట్టుగా సౌర ఫలకాలు ఉంటాయి. ఇవి దీనికి విద్యుచ్ఛక్తి కోసమని సూర్యుడి





# అత్తవారిల్లు.. అంతరిక్ష కేంద్రం



నుంచి సౌర శక్తిని సేకరిస్తాయి. సౌర ఫలకాలు లంగోటీని పోలిన ట్రస్ అనే పొడవైన దాని ఆధారంగా ఐఎస్ఎస్‌కు అనుసంధానమై ఉంటాయి. ట్రస్ పైన అమర్చిన రేడియేటర్లు దీనిలో ఉష్ణోగ్రతను నియంత్రిస్తాయి.

ఐఎస్ఎస్‌కు ఆనుకొని వెలుపలి వైపు రోబొటిక్ బాహువులు బిగించి ఉంటాయి. ఇవి రోదసి కేంద్రం నిర్మాణంలో ఎంతగానో సాయపడటమే కాకుండా వ్యోమగాములు అందులో నుంచి వెలుపలకు వచ్చి శూన్యంలో నడుస్తున్నప్పుడు వారికి వెన్నుదన్నుగా ఉంటాయి. రోదసి యాత్రికులు వెలుపలకు తెరుచుకునే ఎయిర్‌లాక్స్ గుండా బైటకు వచ్చి అంతరిక్షంలో నడుస్తుంటారు. డాకింగ్ పోర్టులు ఇతర వ్యోమనౌకలను ఐఎస్ఎస్‌తో అనుసంధానం కావడానికి అనుమతిస్తాయి. ఈ పోర్టుల ద్వారానే కొత్త రోదసి యాత్రికులు, సందర్శకులు ఇక్కడికి చేరుకుంటారు. వారు భూమి నుంచి ఐఎస్ఎస్‌కు చేరుకోవడంలో రష్యన్ సోయుజ్ సేవలందిస్తుంది. రష్యన్ సోయుజ్‌కు చెందిన రోబొటిక్ వ్యోమనౌక ఐఎస్ఎస్‌కు అవసరమైన



వస్తువులను డాకింగ్ పోర్టుల ద్వారా సరఫరా చేస్తుంది. స్పేస్ఎక్స్‌కు చెందిన అంతరిక్ష నౌకలు కూడా ఇలాంటి పనిలోనే ఉంటాయి.

**వెండితో నీటి శుద్ధి!**

భూమి నుంచి ఐఎస్ఎస్‌కు దేన్నయినా రవాణా చేయడం చాలా ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. ఉదాహరణకు ఒక గ్యాలన్ నీరు అంటే 3.78 లీటర్ల నీటిని ఐఎస్ఎస్‌కు చేర్చాలంటే 83,000 డాలర్ల ఖర్చవుతుంది. అందులో నలుగురు వ్యోమగాములు ఉంటారు. వారిలో ఒక్కొక్కరికి తాగడానికి, తదితర అవసరాలకు రోజుకు 12 గ్యాలన్ల నీరు కావాలి. అంత నీరు పంపించాలంటే నాసాకు ఖర్చు తడిసి మోపెడంత అవుతుంది. అందుకని ఐఎస్ఎస్ అందుబాటులో ఉన్న ప్రతీ నీటి బొట్టును ఒడిసిపట్టే ఓ సంమిశ్రమైన నీటి వ్యవస్థను కలిగి ఉంటుంది. అది పునరుపయోగించే స్నానపు నీరు, అంతకు ముందు ఉండిపోయిన వ్యోమగామి చెమట, మూత్రం, తదితరాలను శుద్ధి చేసిన తర్వాత వచ్చే తాగు నీటిని వ్యోమగాములకు సమకూరుస్తుంది. ఐఎస్ఎస్ అదే సమయంలో అత్యవసరం కోసమని దాదాపు 530 గ్యాలన్ల నీటిని సైతం నిల్వ ఉంచి పెడుతుంది. నాసా నీటి వ్యవస్థలు ఐఎస్ఎస్‌లో నీటి ఎద్దడి లేకుండా మనుషుల నుంచి, పరిశోధన కోసమని తెచ్చిన జంతువుల శ్వాస నుంచి తేమ, చెమట, మూత్రం, నీటి సింకుల నుంచి వాడగా వచ్చిన నీరు, స్నానపు నీటిని సేకరిస్తుంటాయి. ఇదే విషయమై ఐఎస్ఎస్ నీటి వ్యవస్థను అలబామాలో మార్షల్ ఫ్లయిట్ సెంటర్ నుంచి నిర్వహించే లేనె కార్టర్ మాట్లాడుతూ "మీరు అది మూత్రాన్ని శుద్ధి చేయగా వచ్చిన నీరు అని అనుకోనంతవరకు అచ్చం మన దగ్గర బాటిల్‌లో దొరికే నీటిలాగే మంచి రుచిగా ఉంటుంది" అని అన్నారు. అలాగని అక్కడున్న వ్యోమగాములందరూ మూత్రాన్ని శుద్ధి చేయగా వచ్చిన నీటిని తాగుతారు అని అనుకుంటే పొరపాటే. ఐఎస్ఎస్‌లో రెండుగా ఉన్న నీటి వ్యవస్థల్లో ఒకటి అమెరికాది ఐతే మరొకటి రష్యాది. అమెరికా నీటిలో ఎలాంటి మలినాలు లేకుండా ఉండటానికి అయోడిన్ వాడుతుంటే రష్యా మాత్రం అయోడిన్‌కు బదులుగా వెండి లోహాన్ని వినియోగిస్తుంటుంది.

**ఊపిరాడేదెలా?**

భూమికి దాదాపు 400 కి.మీ.ల ఎత్తున ఉన్న ఐఎస్ఎస్‌లో ఉన్న మనుషులకు ఊపిరాడటానికి ఎలక్ట్రోలిసిస్ – విద్యుద్విచ్ఛేదనం అనే ప్రక్రియ పనికొస్తుంది. ఇది ఆక్సిజన్‌ను తయారు చేస్తుంది. ఇందుకోసమని ఆక్సిజన్ ఉత్పాదక వ్యవస్థ –ఓజీఎస్ ఐఎస్ఎస్‌లో ఉంటుంది. ఇది నీటిని ఎలక్ట్రోలైజ్ చేయడం ద్వారా ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇలా ఉత్పత్తి ఐన ఆక్సిజన్‌ను ఐఎస్ఎస్ కేబిన్‌లలోకి పంపిస్తారు. ఓజీఎస్ పర్యావరణ నియంత్రణ, జీవ మద్దతు వ్యవస్థ – ఈసీఎల్ఎస్ఎస్‌లో ఓ భాగంగా



**బాణాల నిచ్చెనతో స్వర్గానికి బాలభీముడు**

1972లో వచ్చిన 'బాలభారతం' తెలుగు సినిమాలో బాల భీముడు తన తల్లి కుంతీదేవి వ్రతం కోసమని ఐరావతం తేవడానికి తన సోదరుడు అర్జునుడు బాణాలతో చేసిన నిచ్చెన ఎక్కి స్వర్గానికి చేరుకొని ఐరావతంతో నేల మీదకు తిరిగి వస్తాడు. అప్పట్లోనే పాండవులు చేపట్టిన గగన్‌యాన్ మిషన్ ఇది.


శ్రీ విశ్వావసు నామ సంవత్సర
శ్రీరామ నవమి &
బీజేపీ ఆవిర్భావ దినోత్సవ
ఏప్రిల్ 6
శుభాకాంక్షలు
శ్రీమతి & శ్రీ చింతల అరుణ - సురేందర్ యాదవ్
నాగోల్ డివిజన్ కార్పొరేటర్
బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి


LAKSHMI ELITE PARK
Sarayapalli, Kadapa -Karool High Beside, Mydukaru
BLOCK-A
The Dazzling Elevation
Rera number : P11060155347
శ్రీ విశ్వావసు నామ సంవత్సర
ఉగాది & శ్రీరామ నవమి శుభాకాంక్షలతో
12/4/2025 నుండి వర్క్ మొదలు పెట్టబడును, అడ్వాన్స్ బుకింగ్ చేయబడును.
లక్ష్మీ ఎలైట్ పార్క్ నందు అతి తక్కువ ధరకు లభించును. గ్రేటర్ కమ్యూనిటీ కలదు.
ఆసక్తి గలవారు సంప్రదించవలసిన నెంబరు : 96763 19327
శ్రీ మాచనూరు సుబ్బరాయుడు
బి.జె.పి. మైదుకూరు నియోజకవర్గ కన్వీనర్ మేనేజింగ్ డైరెక్టర్...
లక్ష్మీ ఎలైట్ పార్క్, సర్వాయిపల్లె రోడ్డు, కడప-కర్నూలు హైవే ప్రక్కన, మైదుకూరు, సెల్: 9676319327







పనిచేస్తుంటుంది. ఈసీఎల్ఎస్ఎస్‌లో ఓజీఎస్‌తో పాటుగా నీటిని తిరిగి సేకరించే వ్యవస్థ–డబ్ల్యూ ఆర్ఎస్ ఉంటుంది. ఓజీఎస్, డబ్ల్యూఆర్ఎస్ ఈ రెండూ కూడా కాడెద్దుల్లా కలిసికట్టుగా పనిచేస్తుంటాయి.

**ట్యూబుల్లో ఆహారం నుంచి సమోసాల దాకా..!**

మానవుడు రోదసిలోకి అడుగుపెట్టిన తొలి రోజుల్లో అంటే 1961లో తన ఆకలి తీర్చుకోవడానికి చిన్నపాటి అల్యూమినియం గొట్టాల నుంచి లేహ్యం లాంటి ఆహారాన్ని తినేవాడు. దశాబ్దాలు గడుస్తున్న కొద్దీ పెరుగుతున్న టెక్నాలజీకి తోడు ఇంటి దగ్గర ఏవైతే తింటున్నారో దాదాపు అలాంటి ఆహారాన్ని అంతరిక్షంలో వ్యోమగాములు ఇష్టంగా తినే మంచి రోజులు వచ్చేశాయి. రోదసిలో ఐఎస్ఎస్ ఆవిర్భవించిన కొద్ది రోజులకే అందులో బస చేసిన వారికి మన పుల్కాలను పోలిన టోర్టిల్లాలను రుచి చేసే భాగ్యం దక్కింది. టోర్టిల్లా అప్పటి నుంచి ఇప్పటివరకు ఐఎస్ఎస్‌కు ఎంతో మంది యాత్రికులు వస్తూపోతున్నప్పటికీ అందరికీ ఇష్టమైన ఆహారంగా నిలిచి పోయింది. టోర్టిల్లాతో ఉన్న సౌలభ్యం ఏమిటంటే దీనితో అల్పాహారం, హామ్‌బర్గర్లు, జెల్లీ సాండ్ విచ్‌లు చేసుకోవచ్చు. ఆ తర్వాతి కాలంలో పిజ్జాలు, కాయగూరలు, పండ్లు, ఐస్‌క్రీమ్ ఐఎస్ఎస్ తలుపు తట్టాయి. వ్యోమగాముల జిహ్వ చాపల్యాన్ని తీర్చాయి. భారతీయ మూలాలు ఉన్న సునీతా విలియమ్స్ ఓ అడుగు ముందుకు వేసి ఐఎస్ఎస్‌కు సమోసాను పరిచయం చేశారు. ఆమె ఒకానొక సందర్భంలో అంతరిక్ష నౌకలో శుభ్రంగా వంట చేసుకొని తిన్నారు. ఐఎస్ఎస్‌లో రానున్న రోజుల్లో మూడో విజిల్ రాగానే పప్పు, అన్నం పెట్టిన కుక్కర్ కట్టేయ్ అంటూ ప్రయోగశాలలో ఉన్న ఓ వ్యోమగామి మరో వ్యోమగామిని పురమాయించినా ఆశ్చర్య పోవాల్సిన పనిలేదు.

**మానవసహిత రోదసి యాత్రలకు పుట్టినిల్లు**

మానవులు నిత్యం రోదసీలో ఉండటాన్ని ఐఎస్ఎస్ సుసాధ్యం చేసింది. ఇది తన కార్యకలాపాలను ప్రారంభించుకున్న నాటి నుంచి మనుష్యులు నిత్యం అందులో ఉంటూనే వస్తున్నారు. వ్యోమగాములు దీంట్లో ఉన్న ప్రయోగశాలలను ఉపయోగించుకుంటూ భూప్రపంచంలో కానీ మరెక్కడ కానీ చేయలేని పరిశోధన చేస్తున్నారు. ఈ పరిశోధన భూమిపైన మానవాళికి ప్రయోజనాలు చేకూరుస్తుంది. అలా అంతరిక్షంలో చేస్తున్న పరిశోధనను మన దైనందిన జీవనంలో సైతం వినియోగించుకుంటున్నాం. పరిశోధన ఫలితాలను ‘స్పినోఫ్స్’ అంటారు. అంటే అనుత్పాదకతలు అని అర్థం. మానవులు మైక్రో గ్రావిటీ – సూక్ష్మ గురుత్వాకర్షణ నెలకొన్న పరిస్థితుల్లో ఎక్కువ కాలం ఉన్నప్పుడు వారి దేహానికి ఏమౌతుందనే దానిపైన కూడా శాస్త్రవేత్తలు అధ్యయనం చేస్తుంటారు. నాసా, దాని భాగస్వామ్య దేశాలు ఒక అంతరిక్ష నౌకను ఆరోగ్యంగా ఎలా ఉంచేదీ నేర్చుకున్నాయి. ఇలా నేర్చుకున్న పాఠాలన్నీ కూడా భవిష్యత్తులో అంతరిక్షంలో చేపట్టే శోధనలకు కీలకమౌతాయి. నాసా ప్రస్తుతం ఇతర ప్రపంచాలను కనుక్కోవడానికి పనికొచ్చే ఓ ప్రణాళికపై కసరత్తు చేస్తోంది. అంతరిక్షంలో ఐఎస్ఎస్ ఏర్పాటుతో ఆ కసరత్తుకు దశాబ్దాల క్రితమే తొలి అడుగు పడింది. నాసా ఐఎస్ఎస్ నుంచి నేర్చుకున్న పాఠాలను రోదసిలో మునుపెన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో దూరతీరాలకు చేరుకునే మానవసహిత యాత్రలను చేపట్టడానికి వాడుకుంటుంది.

– జాగృతి డెస్క్



# సునీతా విలియమ్స్‌లా కావాలంటే...

ఎవరైనా అంతరిక్షంలో స్పేస్‌వాకర్‌గా ఎంతో అనుభవాన్ని సంపాదించుకున్న సునీతా విలియమ్స్ లాగా వ్యోమగామి కావాలనుకుంటే అలాంటివారికి సైన్స్ అండ్ టెక్నాలజీలో మంచి బ్యాక్‌గ్రౌండ్ ఉండాలి. సునీతా విలియమ్స్ యూఎస్ నావల్ అకాడమీ నుంచి ఫిజికల్ సైన్స్‌లో పట్టభద్రులయ్యారు. ఆ తర్వాత ఆమె ఫ్లోరిడా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి ఇంజనీరింగ్ మేనేజ్‌మెంట్‌లో మాస్టర్స్ డిగ్రీ చేసారు. అమెరికాలో నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ – నాసా, స్పేస్‌ఎక్స్ తరహాలో మనదేశంలో భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ – ఇస్రో వ్యోమగాములను, శాస్త్రవేత్తలను తయారుచేస్తుంటుంది. వారి ద్వారా రోదసిలో పరిశోధనలను చేయిస్తుంటుంది. ఇస్రోలో చేరాలని ఆశించేవారు ఏరోనాటిక్స్, ఆస్ట్రో ఫిజిక్స్, ఏరోస్పేస్, ఫిజిక్స్, మ్యాథమేటిక్స్, కంప్యూటర్ సైన్స్, కెమిస్ట్రీ లేదా బయాలజీలో ఇంజనీరింగ్ లేదా సాధారణ డిగ్రీ చేసి ఉండాలి. అదే ఇస్రోలో ఉన్నత హోదాల కోసమైతే ఏరోస్పేస్ ఇంజనీరింగ్ లేదా ఆస్ట్రోఫిజిక్స్ ఇంజనీరింగ్‌లో మాస్టర్స్ డిగ్రీ చేసి ఉండాలి. భారత్‌లో ఆస్ట్రోనాట్ ప్రోగ్రామ్‌లకు ప్రవేశాలు ప్రతిభ, ప్రవేశ పరీక్షల ద్వారా జరుగుతాయి. అందుకోసమని సీపీజీయాటీ, ఐఐటీ జేఏఎం, జీఏటీయీ లాంటి ప్రధానమైన ప్రవేశపరీక్షలు ఉన్నాయి. భారత్‌లో స్పేస్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్‌లో ఉత్తమ ఇన్‌స్టిట్యూట్‌లుగా ఐఐటీ–మద్రాస్, ఐఐటీ–బాంబే, ఐఐటీ–కాన్పూర్, ఐఐటీ–ఖరగ్‌పూర్, ఐఐటీ–హైదరాబాద్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఐఐఎస్‌టీ), నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) – ఢిల్లీ పేరొందాయి. ★

**ప్రశాంతంగా ఉండే చరిత్రాత్మక నగరం నాగపూర్ మళ్లీ రణరంగమైంది. కారణం– మరాఠాల మీద మూడు వందల ఏళ్ల క్రితం మొగలులు ప్రారంభించిన యుద్ధం ఇంకా కొన సాగుతూ ఉండడమే. ఔరంగజేబ్ ప్రేతాత్మ ప్రేరణతో ముస్లిం మతోన్మాదులు రెచ్చి పోయారు. క్రీస్తుశకం 1707లో చనిపోయిన ఆఖరి మొగల్ పాదుషా ఔరంగజేబ్ పంథాలోనే నడవాలను కుంటున్న మతోన్మాదులే దీనికి కారణం. శివాజీ మహరాజ్‌నూ, ఆయన కుమారుడు శంభాజీనీ ముప్పుతిప్పలు పెట్టిన ఔరంగజేబ్ సమాధిని తొలగించాలంటూ ఆరంభమైన నిరసనను దారి మళ్లించారు. రంజాన్ మాసంలో ముస్లింల మత గ్రంథానికి అవమానం జరిగిందనే దుష్ప్రచారంతో ఔరంగజేబ్ భక్తులు విధ్వంసానికి దిగారు. వక్ఫ్ చట్ట సవరణ ముహూర్తం దగ్గర పడడం ముస్లిం మతోన్మాద శక్తులను నిలవనీయక పోవడం మరొక కారణం. 'ఛావా' చిత్రం తర్వాత మరాఠా ప్రజల్లో పెల్లుబుకుతున్న చైతన్యాన్ని ఆ వర్గాలు జీర్ణించుకోలేకపోవడం మరొకటి. ఈ సినిమా మీద నేతలు వ్యక్తం చేసిన అభిప్రాయాలను కూడా వక్రీకరించి, అల్లర్లకు పథకం వేశారు. పాకిస్తాన్ మనస్తత్వం కలిగిన ఉన్మాదులకు, బాంగ్లా కుట్రదారులు తోడయ్యారన్న అభిప్రాయం కూడా ఇప్పుడు వ్యక్తమవుతున్నది.**

చారిత్రక సత్యాలు కటువుగానే ఉంటాయి. విదేశీయులైన మొగలులపై ఎందరో పోరాడారు. ఔరంగజేబ్ సామ్రాజ్య విస్తరణ, దాని వెనుక దాగి ఉన్న హిందూ ద్వేషాలను గట్టిగా ప్రతిఘటించిన వీరుడు ఛత్రపతి శివాజీ. శివాజీని ఎదుర్కొనడానికి ఔరంగజేబ్ మరాఠా నేలకు వచ్చాడు. దక్కను పాలకులతో యుద్ధాలు చేస్తూనే అహ్మద్‌నగర్‌లో మరణించాడు. ఔరంగజేబ్ కోరిక మేరకు అతడి మృతదేహాన్ని ఆధ్యాత్మిక గురువు షేక్ జైనుద్దీన్ దర్గాలో పక్కనే ఖననం చేశారు. ఇది శంభాజీనగర్ (గతంలో ఔరంగాబాద్) సమీపంలోని ఖుల్దాబాద్‌లో ఉంది.

**అసెంబ్లీలో ఔరంగజేబ్‌కు ప్రశంసలా?**

ఔరంగజేబ్ క్రూరత్వాన్ని చరిత్ర ప్రతి పుట ఘోషిస్తుంది. శివాజీ, ఔరంగజేబ్ ఘర్షణ తెలిసి నంతగా శంభాజీ విషాద గాథ చరిత్రకు ఎక్కలేదు. శంభాజీ హిందూధర్మం నుంచి దూరం కావడం కంటే చావే నయం అనుకున్నాడు. అదే ఛావా సినిమా. ఇటీవల విడుదలైన 'ఛావా' శంభాజీని గుర్తు చేసింది. శంభాజీ మహరాజును చంపిన ఔరంగజేబ్ సమాధి మరాఠా నేలపై ఉండటం అవమానకరంగా ప్రజలు





అల్లర్ల సూత్రధారి ఫహీమ్ షమీమ్‌ఖాన్

భావిస్తున్నారు. అప్పుడే అసెంబ్లీలో ఔరంగజేబ్‌పై పొగడ్తలు కురిపించిన సమాజ్‌వాదీ పార్టీ ఎమ్మెల్యే అబూ ఆసిమ్ అజ్మీపై సస్పెన్షన్ వేటుపడింది. ఔరంగజేబ్, ఛత్రపతి శంభాజీ మహరాజ్ మధ్య జరిగిన యుద్ధాన్ని అబూ ఆసిమ్ అజ్మీ రాజకీయ పోరాటంగా అభివర్ణించాడు. ఈ వ్యాఖ్యలపై ఉభయసభలు దద్దరిల్లాయి. డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే తీవ్రంగా స్పందించారు. 'అజ్మీ ఉద్దేశ పూర్వకంగానే శివాజీని, శంభాజీని అవమా నించారు. ఔరంగజేబ్‌ను పొగిడారు. అటువంటి అజ్మీ ద్రోహి, అసెంబ్లీలో కూర్చునే అర్హత ఆయనకు లేదు' అని నిప్పులు చెరిగారు. సమాజ్‌వాదీ పార్టీ ఎమ్మెల్యేను అసెంబ్లీ నుంచి బహిష్కరించారు. ఈ క్రమంలో ప్రశాంతంగా ఉండే నాగపూర్‌లో చిచ్చు రగిలింది. వీహెచ్‌పీ, బజరంగళ్ అల్లర్లు ప్రారంభించాయంటూ ఒక వర్గం మీడియా బొంకడం సమస్యను తీవ్రం చేసింది.

**ఆరంభం**

మార్చి 17న నాగపూర్‌లోని మహల్ ప్రాంతంలో ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహం వద్ద బజరంగ్‌దళ్ కార్యకర్తలు ఆందోళన నిర్వహిం చారు. శంభాజీ హంతకుడు ఔరంగజేబ్ సమాధి మహారాష్ట్రలో ఉండకూడదని, తొలగించాలని డిమాండ్ చేశారు. జరిగింది ఇదే. అయితే ఈ ప్రదర్శనలో ఓ వర్గానికి చెందిన మత గ్రంథాన్ని కాల్చారన్న వదంతులు వ్యాపించాయి. దీనిపై గణేశ్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు అందింది. ఆ తర్వాత భారీ సంఖ్యలో ఆ మతానికి చెందిన వారు నగరంలోని మహల్, కొత్వాలి, గణేశ్‌పేట్, చిత్నిస్ పార్క్, తలావ్ తదితర ప్రదేశాల్లో గుమిగూడారు. రాత్రి 7:30 గంటల ప్రాంతంలో ఓ గుంపు శివాజీ చౌక్ సమీపంలోకి చేరుకుంది. వీరు ఔరంగజేబ్‌కి మద్దతుగా నినాదాలు చేశారు. వీరి దగ్గర ఆయుధాలు, పెట్రోలు కనిపించాయి. పోలీసులు, క్విక్ రెస్పాన్స్ టీమ్, రాష్ట్ర రిజర్వ్ బలగాలను భారీ ఎత్తున అక్కడ మొహరించారు. పలుచోట్ల 144 సెక్షన్ విధించారు. చిత్నిస్ పోలీసుస్టేషన్‌పై ఆందోళనకారులు రాళ్లు రువ్వారు. ఈ గుంపును చెదరగొట్టడానికి పోలీసులు లాఠీచార్జి చేశారు. టియర్ గ్యాస్ కూడా ప్రయోగించారు. దుండగులు రాళ్లు రువ్వుతూ ఇళ్లు, దుకాణాలు, వాహనాలకు నిప్పంటించారు. నిప్పంటించిన వాహనాల్లో పేలుళ్ల శబ్దం వినిపించి నట్లు సమాచారం. హన్సపురి ప్రాంతంలో రాత్రి 10.30 నుండి 11.30 గంటల మధ్య మరో ఘర్షణ చెలరేగింది. ఒక అల్లరి మూక వాహనాలను తగలబెట్టింది. కొన్ని ఇళ్లు, ఒక క్లినిక్‌ను ధ్వంసం చేసింది. అల్లర్ల తీరు ఒక పథకం ప్రకారం జరిగినట్లు ఉంది. మత గ్రంథానికి అవమానం జరిగిందనే



పుకార్లను సృష్టించడం ద్వారా దుండగులు పెద్ద సంఖ్యలో గుమిగూడారు. ఆ ప్రాంతాల నుంచి తమ వారి వాహనాలను ముందుగానే తరలించేశారు. ఆ తర్వాతే హింసకు పాల్పడ్డారు. నాగపూర్‌లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కేంద్ర కార్యాలయం ఉంది. ఈ నగరంలో మతఘర్షణలను లేవదీసి సంఘ్‌ను ఈ వివాదంలోకి దించే కుట్ర కూడా ఉందని భావిస్తున్నారు

**మహిళా పోలీసులతో అసభ్యంగా..**

అల్లర్లలో 30 మందికి పైగా సామాన్య ప్రజలు, 34 మంది పోలీసులు గాయపడ్డారు. వారిలో నాగపూర్ డీసీపీ నికేతన్ కదమ్ ఒకరు. 'అకస్మాత్తుగా ఓ వీధి నుంచి 100 మంది గుంపు వచ్చేసింది. ఆయుధాలు, పెట్రోల్, కత్రలతోనే వచ్చారు. వారిని వెనక్కి పంపడానికి ప్రయత్నాలు చేశాను. కొందరు తగ్గారు. కానీ.. ఒకడి వద్ద గొడ్డలి ఉంది. దీంతో ముందుకు వచ్చి, దాడి చేశాడు. దీంతో నా చేతికి

తీవ్రంగా గాయమైంది. రాళ్లు రువ్వడంతో కొందరు అధికారులు గాయపడ్డారు' అని కదమ్ వెల్లడించారు. ఆ ప్రాంతంలో కొందరు ఆర్పీపీకి చెందిన మహిళా కానిస్టేబుల్‌పై అసభ్యంగా ప్రవర్తించేందుకు యత్నించి నట్లు గుర్తించారు. ఇతర మహిళా పోలీసులను అసభ్య పదజాలంతో దూషించారు. దీనిపై గణేశ్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది

**పరిస్థితులు అదుపులోకి..**

అల్లర్లను అదుపులోకి తెచ్చిన పోలీసులు కర్ఫ్యూ విధించారు. నాగపూర్‌లో మొత్తం ఐదు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. సీసీ టీవీ కెమెరాల ఆధారంగా 104 మంది విధ్వంసకారులను గుర్తించారు. 92 మందిపై చర్యలు ప్రారంభించారు. వారిలో 12 మంది మైనర్లే. సామాజిక మాధ్యమాల్లోని 68 పోస్టులు నాగపూర్‌లో అల్లర్లను రెచ్చగొట్టాయని, వాటిని

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఘటనలపై ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని ప్రచారాల వల్ల హింస చెలరేగినట్లు తెలిపారు.

నాగపూర్ అల్లర్ల సూత్రధారి ఫహీమ్ షమీమ్ ఖాన్ (38)ను పోలీసులు మార్చి 19న అరెస్ట్ చేశారు. ఎఫ్ఐఆర్‌లో అతడి పేరును ప్రధాన నిందితుడిగా అధికారికంగా చేర్చారు. ఫహీమ్ షమీమ్ ఖాన్ మైనారిటీస్ డెమొక్రటిక్ పార్టీ నగర అధ్యక్షుడు. నాగపూర్‌లోని యశోధరనగర్ సంజయ్ బాగ్ కాలనీలో ఉంటాడు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో నాగపూర్ నియోజకవర్గం నుంచి ఎండీఏ తరపున పోటీ చేశాడు. ఘర్షణలు చెలరేగడానికి కొద్దిసేపటి ముందు ఫహీమ్ ఖాన్ 500 మందిని సమీకరించి రెచ్చగొట్టే ప్రసంగం చేసినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది.

నిర్మాణాత్మక సంభాషణలపై దృష్టి పెట్టాలని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సునీల్ అంబేకర్ పిలుపు నిచ్చారు. ప్రజలు విభజన భావజాలాలను తిరస్క రించాలని కోరారు. అల్లర్లపై విశ్వహిందూ పరిషత్ తీవ్రంగా స్పందించింది. బజరంగ్ దళ్ కార్యకర్తలపై, వారి ఇళ్లపై, మహిళలపై ముస్లిం సమాజంలోని ఓ వర్గం దాడికి దిగిందని విశ్వహిందూ పరిషత్ జాతీయ ప్రధాన కార్యదర్శి మిళింద్ పరాండే అన్నారు. హింసాకాండకి ముందు హిందువులు ఖురాన్‌ను తగలబెట్టారని మత ఛాందసులు తప్పుడు వార్తలను ప్రచారం చేశారన్నారు. ఔరంగజేబ్ సమాధిని అభివృద్ధి చేయాలన్న ఆలోచనే సరికాదన్నారు. దీనికి బదులుగా ఔరంగజేబును ఓడించిన మరాఠా యోధులు ధనాజీ, శంభాజీ, రాజారాం మహారాజ్

# ఔరంగజేబ్ ప్రేతాత్మ భారత్‌ను భయపెట్టలేదు!




తొలగించి.. వాటికి కారకులైన వారిపై కేసులు పెడుతున్నామని పోలీసులు వెల్లడించారు. సమాచారం అందగానే మహారాష్ట్ర సీఎం ఫడణవీస్ స్పందించారు. రాష్ట్ర శాసనసభలో మాట్లాడుతూ మేము ఔరంగజేబ్ సమాధిని రక్షిస్తాం.. కానీ కీర్తించడానికి అనుమతించమని తెలిపారు. "50 సంవత్సరాల క్రితం భారత పురావస్తు సర్వే సంస్థ ఔరంగజేబ్ సమాధిని రక్షిత ప్రదేశంగా ప్రకటించి నప్పటి నుండి మనం దానిని రక్షించాల్సి రావడం దురదృష్టకరం. దానిని రక్షించడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత అన్నారు. ఔరంగజేబు వేలాది మందిని చంపాడు, కానీ మనం అతని సమాధిని రక్షించాలి... కానీ ఔరంగజేబును కీర్తించాలనే ఆలోచనను నేను అణిచివేస్తాను" అని ఫడణవీస్ సభకు చెప్పారు. ఎలాంటి ప్రచారాలను నమ్మవద్దని, ప్రజలు శాంతంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. నాగపూర్ నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్న

నాగపూర్‌లో అల్లర్లకు పాల్పడిన విధ్వంసకారులే ఆస్తుల నష్టాన్ని భరించాలని ముఖ్యమంత్రి ఫడ్నవీస్ శాసనసభలో స్పష్టం చేశారు, వారి నుంచే నష్ట పరిహారాన్ని వసూలు చేస్తామని, అవసరమైతే వారి ఇళ్లపైకి బుల్డోజర్లను ప్రయోగిస్తామని తెలిపారు. తాము కూల్చిన భవనాలు, దుకాణాలకు విధ్వంస కారులు పరిహారం చెల్లించకపోతే వారి ఆస్తులను విక్రయించి బాధితులకు అందజేస్తామని అన్నారు. ఈ అల్లర్లలో బాంగ్లాదేశ్ ప్రమేయం ఉందనే వార్తలు కలకలం రేపాయి. దుండగుల్లో కొందరు బంగ్లా చొరబాటుదారులు ఉన్నారని అంటున్నారు. నాగపూర్ పోలీస్ సైబర్ సెల్ తాజా అల్లర్లకు, బాంగ్లాదేశ్‌కు మధ్య సంబంధాలను కనుగొంది. ఇప్పటివరకు, 97 సోషల్ మీడియా పోస్టులు అభ్యంతరకరంగా, నకిలీగా గుర్తించారు. బంగ్లాదేశ్ ఐపీ చిరునామాలు కలిగిన కంప్యూటర్ల నుండి ఇలాంటి అనేక సోషల్ మీడియా పోస్టులు జనరేట్ అయినట్లు కనిపెట్టారు.


**ఆర్ఎస్ఎస్ ఖండన**

ఆ ఘర్షణలను రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఖండించింది. 'ఔరంగజేబ్ సమాధి అంశం తీవ్ర ఘర్షణలకు దారి తీసింది. ఈ సమాధి నేటికి సంబంధించింది కాదు. ఈ హింస సమాజానికి హానికరం' అని ఆర్ఎస్ఎస్ అఖిల భారతీయ ప్రచార్ ప్రముఖ్ సునీల్ అంబేకర్ పేర్కొన్నారు. దేశ నిర్మాణం,

స్మారకాన్ని అదే స్థానంలో నిర్మించాలని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు.

**జేబ్‌తో ఫడణవీస్‌కు పోలికా?**

దేవేంద్ర ఫడణవీస్ ఔరంగజేబ్ వంటి క్రూరుడని ఆ రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ హర్షవర్ధన్ సప్కల్ విమర్శించడం కలకలం రేపింది. ఈ వ్యాఖ్యలపై బీజేపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. రాష్ట్ర రాజకీయ సంస్కృతికి ఉన్న గుర్తింపును అవమానిస్తూ.. కాంగ్రెస్ మరింత దిగజారిపోయిందని మహారాష్ట్ర బీజేపీ చీఫ్ చంద్రశేఖర్ బవాంకులే దుయ్యబట్టారు. హర్షవర్ధన్ సప్కల్ వ్యాఖ్యలు మహారాష్ట్ర ఉభయసభల్లో కూడా దుమారం చెలరేగింది. సప్కల్‌పై చట్ట ప్రకారం చర్య తీసుకుంటామని ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్, రెవెన్యూ మంత్రి చంద్రశేఖర్ బవంకులే హామీ ఇచ్చారు.



**క్రాంతిదేవ్ మిత్ర**
సీనియర్ జర్నలిస్ట్

**'అల్లర్లు, అరాజకాలు సృష్టించండి! ప్రభుత్వాలను అస్థిరపరచండి' ఇది 13వ శతాబ్దానికి చెందిన మాకియవిల్లీ రాజనీతి. జార్జి సోరోస్ అనే అమెరికా– హంగేరియన్ యూదు విధ్వంసకుడిది కూడా ఇదే పంథా. ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ బోధిస్తున్నదీ ఈ నీతినే. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో మర్రి చెన్నారెడ్డిని ముఖ్యమంత్రి గద్దె దించడం కోసం వై.ఎస్. రాజశేఖరరెడ్డి, 1969లో కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు మర్రి చెన్నారెడ్డి ఇదే వ్యూహం ప్రయోగించా రన్న ఆరోపణలు ఉన్నాయి. అంతా కాంగ్రెస్ వారే. ఇవన్నీ ఇప్పుడెందుకు గుర్తు చేసుకోవలసి వచ్చిందంటే మార్చి 17 రాత్రి మహారాష్ట్రలోని నాగపూర్‌లో అల్లర్లు జరిగాయి. రౌడీ మూకలు మహల్ ప్రాంతంలో కార్లకు నిప్పు పెట్టారు. షాపులు లూటీ చేశారు. ఆర్ఎస్ఎస్ కార్యాలయంపై దాడి చేశారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసు అధికారుల తలలు పగలగొట్టారు. గొడ్డళ్లతో చేతులు నరికారు. రాళ్ల వర్షం కురిపించారు. ఇదంతా ఎందుకు?**

# మత కల్లోలాల వ్యూ




'ఛావా' అనే ఒక సినిమా వచ్చింది. ఔరంగజేబ్ దుర్మార్గం, శంభాజీ పరాక్రమం చిత్రీకరించిన చిత్రమది. మహారాష్ట్రలోని శంభాజీనగర్ జిల్లాలో ఔరంగజేబ్ సమాధి ఉంది. దానిని తొలగించాలని విశ్వహిందూ పరిషత్, బజరంగదళ్ కార్యకర్తలు ఆందోళన చేశారు. 'మా ఔరంగజేబు మహాత్ముడు' అంటూ అబ్దుల్లా ఆజ్మీ అనే సమాజవాది పార్టీ నాయకుడు ముంబాయిలో ప్రకటించడం వివాదానికి కారణం. ఔరంగజేబు దుర్మార్గాలు ఇన్నీ అన్నీ కావు. 36000 హిందూ దేవాలయాలు ధ్వంసం చేయించాడు. కాశీ విశ్వేశ్వర దేవాలయం నేలమట్టమయింది. మధుర శ్రీకృష్ణ దేవాలయం ధ్వంసం చేశాడు. గోల్కొండలోని అబుల్ హసన్ తానాషాపై దండెత్తాడు. ఎందుకు? ఔరంగజేబ్ సున్నీ, తానాషా షియా. ఔరంగజేబ్ హిందూ పాలకుడు శంభాజీనీ, సిక్కుల తొమ్మిదవ గురువు తేగ్ బహదూర్ సింగ్‌ను మాత్రమే కాదు, సున్నీలు కానివారినీ వదలలేదు. సోదరుణ్ణి హత్య చేశాడు. తండ్రి షాజహానును ఆగ్రా జైలులో పెట్టాడు. తాగేందుకు నీళ్లు కూడా ఇవ్వకుండా చంపాడు. ఇంతటి క్రూరస్వభావుణ్ణి అఖిలేష్ యాదవ్ పార్టీ ఎస్‌పీ 'మంచోడు' అంటున్నది. ఎందుకు? ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికలు రాబోతున్నాయి. లోగడ మహారాష్ట్రలో జరిగిన ఎన్నికలలో ఉద్ధవ్ ఠాక్రే, శరత్ పవార్ ఓడిపోయారు. అందుకని రాహుల్ గాంధీ కాంగ్రెసు పార్టీతో కలసి వారు అడ్డతోవలలో రాజ్యాధికారం పొందాలని ప్రయత్నిస్తున్నారు. ప్రశాంత్ కిషోర్ వ్యూహం అదే.

ప్రియాంకా చతుర్వేది (ఉద్ధవ్‌ఠాక్రే యూబీటి) అనే ప్రతినిధి మాట్లాడుతూ 'శాంతి భద్రతలు కాపాడడంలో దేవేంద్ర ఫడణవీస్ ప్రభుత్వం విఫలమయింది. కాబట్టి రాజీనామా చేయాలి' అని ఒక ప్రకటన విడుదల చేసింది. సరిగ్గా ఇదే కాంగ్రెసు ఆశించిన వ్యూహం. మొత్తంగా చూస్తే ఇదొక సాలెగూడు.

దేశంలో మతకల్లోలాలు మొదటిసారి కాదు. ఇవే ఆఖరివీ కాదు. హిందువులు, ముస్లిములు, క్రైస్తవులు కలసి ఎందుకు సహజీవనం చేయలేక పోతున్నారు? బెంగాల్‌కు మమతా బెనర్జీ ఎందుకు నిప్పు పెట్టింది? దేశానికి నిప్పు పెట్టండి అని బహిరంగంగా కాంగ్రెసు పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ పిలుపునిచ్చాడు. రాజ్యంతో పోరాడతా నన్నాడు. ప్రధానమంత్రి పదవి ఆశించి, భంగపడి దేశం మీద ఇలా కక్ష సాధిస్తున్నాడు.

తమిళనాడు భారత్‌లో అంతర్భాగం కాదని తమిళనాడు సీఎం ఎం.కె. స్టాలిన్ వదరుతూనే ఉన్నాడు. ఎవరూ ఏం చేయలేకపోతున్నారు. ఈ దుర్మార్గాల వెనుక చైనా, పాకిస్తాన్‌లు ఉన్నాయనేది సుస్పష్టం. బెలూచిస్తాన్‌లో విభజనోద్యమం ఊపందుకున్నది. పాకిస్తాన్ ఏ క్షణంలోనైనా కుప్పకూలిపోవచ్చు. అందుకని భారతదేశంలో అప్రజాస్వామిక మార్గాలలో హింసను ముమ్మరం చేసింది.

దేవేంద్ర ఫడణవీస్ ఇప్పుడు ఏం చేస్తారు? ఈ దుర్మార్గాలపై శిక్షలు లేవా? కాంగ్రెసు, ఉభయ కమ్యూనిస్టు, ముస్లిం లీగ్, సమాజవాద పార్టీ, డీఎంకే, తృణమూల్ కాంగ్రెసు పార్టీలను ఎన్నికల సంఘం నిషేధించగలదా? నిషేధించవలసిన అవసరం లేదా? వాటి కారణంగా ప్రజలకు ప్రజాస్వామ్యం మీద, రాజ్యాంగం మీద నమ్మకం పోతుంటే మీనమేషాలు లెక్కించడం ఏమిటన్నదే సామాన్యుడి ఆవేదన. రాజ్యాంగేతర మార్గాల ద్వారా అధికారం హస్తగతం చేసుకోవచ్చుననుకుంటే ఇక ఎన్నికల ప్రక్రియ ఎందుకు?

నాగపూర్‌లో ఆర్ఎస్ఎస్ కేంద్ర కార్యాలయం ఉంది. దీనిమీద దాడి చేయాలని 1948లో కాంగ్రెసు వారు ప్రయత్నించారు. సంఘ్‌ను అణచివేయాలని నెహ్రూ వంశం ప్రయత్నిస్తూనే ఉంది. చరిత్రను జాగ్రత్తగా అధ్యయనం చేస్తే గత నూరేండ్లుగా కాంగ్రెసు పార్టీ హిందువుల అణచివేత కోసమే పని చేసింది. షౌకత్ అలీ, షేక్ ముజిబుర్ రహమాన్, మహమ్మద్ అలీ జిన్నాలతో మహాత్మా గాంధీ స్నేహం చేశాడు. కాంగ్రెస్ అవకాశం దొరికినప్పుడల్లా కమ్యూనిస్టులతో కలిసి ఆర్ఎస్ఎస్‌ను అణచివేయాలని ప్రయత్నించింది. అవసరమైతే విదేశాలకు వెళ్లి సైన్యం సమకూర్చుకొని హిందుత్వంపై యుద్ధం చేస్తానని 1950లో జవహర్లాల్ నెహ్రూ ప్రకటించాడన్నది నిజం.

2019లో కాంగ్రెసు నాయకుడు మణిశంకర అయ్యర్ కరాచీలోని దునియా టీవిలో ఐఎస్ఐ నాయకులతో ఇలా చెప్పాడు, 'నరేంద్ర మోదీని ఓడించాలంటే మాకు మీ ప్రత్యక్ష సహాయం అవసరం'. లష్కరే తోయిబా, అల్ ఖైదా, జైషే మహమ్మద్, ఇత్తెహాదుల్ ముస్లిమీన్, ముస్లిం లీగ్, ఐసిస్, పి.ఎస్.ఐ. వంటి జీహాదీ ఉగ్రవాద సంస్థలు భారతదేశంలో సక్రియంగా పనిచేస్తున్నాయి. వీరిని నియంత్రించటంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు దుర్లభమవుతున్నది. కారణం ఇంటి దొంగలు


# హం కాంగ్రెస్‌సదే!

కావడమే. అర్బన్ నక్సల్స్ ముఖ్యమంత్రుల స్థానంలో ఉంటే శాంతి భద్రతల పరిరక్షణ ఎలా సాధ్యం?

మహారాష్ట్ర పరిస్థితి చూద్దాం. గత మూడు శతాబ్దాలుగా మహారాష్ట్రపై జిహాదీ దాడులు జరుగుతూనే ఉన్నాయి. చరిత్రలో ఛత్రపతి శివాజీ అవతరణకు ఆ దాడులే ప్రధాన కారణం కాదా? మహారాష్ట్ర ముస్లింల వైఖరి గురించి కొద్దిగా గుర్తుకు తెచ్చుకోవాలి. 1925లో నాగపూర్‌లో శ్రావణ శుక్రవారం వ్రతాలు జరుగుతున్న సందర్భంగా మహిళలపై జిహాదీలు దాడి చేశారు. హిందువులు భయపడి భాగో భాగో అంటూ పరుగెత్తారు. ఈ సన్నివేశం కేశవరావు బలిరాం హెడ్గేవార్ చూచి జాగో జాగో అని పిలుపునిచ్చారు. అదే రాష్ట్రీయ స్వయంసేవక సంఘ అవతరణకు ముహూర్తం. బాలాసాహెబ్ ఠాక్రే శివసేన పార్టీని స్థాపించాడు. (ఆయన కొడుకు ఉద్ధవ్ తండ్రి ఆదర్శాలకు విరుద్ధంగా కాంగ్రెసు, ముస్లింలీగ్ తో చేతులు కలిపాడు). అణగి ఉన్న జిహాదీ మనస్తత్వం మళ్లీ విజృంభిస్తున్నది. మహారాష్ట్ర రాజధాని ముంబాయి భారత ఆర్థిక రాజధాని. దీనిని హస్తగతం చేసుకోవడానికి ఉగ్రవాదులు నిరంతరం ప్రయత్నిస్తూ ఉన్నారు. దీనికి అంతం ఎక్కడ?

నాగపూర్ ప్రశాంత నగరం. ఈ సమీపంలోనే రాంటెక్ ఉంది. ఇక్కడే కాళిదాసు మేఘసందేశం రాశాడని లోకోక్తి. ఇక్కడ నుండే కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ, రాష్ట్ర మంత్రులు ఎన్నిక అయినారు. ఇప్పుడు జిహాదీ ఉగ్రవాదులు వీరికి కత్తులతో, గొడ్డళ్లతో, పెట్రోలు బాంబులతో సవాలు విసిరారు.

చాలా సంవత్సరాలుగా చెబుతున్నాను – హిందువులకు శత్రువులు హిందువులే అని. ఆనాటి అంభి, జయచంద్రలకు, ఈనాటి కపిల్ సిబాల్, అఖిలేష్ యాదవ్, శరత్ పవార్లకు తేడా ఏముంది? నాగపూర్ అల్లర్లను రిపబ్లిక్ ఛానల్ ప్రసారం చేసింది. తక్కిన వారు కళ్లు మూసుకున్నారు. ఎందుకని? వీరిలో యుఎస్ ఫండ్స్ జాబితాలో చాలామంది ఉన్నారు. అల్లర్లకు సంబంధించి నాగపూర్‌కు చెందిన మైనారిటీ పార్టీ నాయకుడు షాహింఖాన్ అరెస్టయ్యాడు. ఖురానును తగలబెట్టారు అనే అసత్యపు వార్తను సృష్టించి, వీడియోలు పెట్టి జనాలను రెచ్చగొట్టి అల్లర్లు సృష్టించాడని తెలుస్తున్నది. కదమ్ అనే నవయువకుడు 2019 బ్యాచ్ పోలీసు ఉన్నతాధికారిని ఉగ్రవాదులు నిన్నటి దాడులలో గొడ్డలితో చేయి నరికాడు. దీనికి ఎవరు బాధ్యత వహిస్తారో చెప్పండి సోనియాగాంధీ గారూ!! ఉగ్రవాదుల పడగ నీడలో భారత్ విలవిలలాడుతున్నది. ఈ రోగానిది వేయేండ్ల చరిత్ర. అర్బన్ నక్సల్స్, కల్చరల్ టెర్రరిజం, ఎకనమిక్ టెర్రరిజం, రెలిజియస్ టెర్రరిజం ఇల్లా భిన్నముఖాలలో ఉగ్రవాదం జడలు విప్పింది. దీనికి సభ్య సమాజం బలి అయిపోతున్నది. ఈ దుర్గతిని ముందుగానే ఊహించిన ప్రవక్త వినాయక దామోదర సావర్కర్. నేటికీ సావర్కర్‌ను కాంగ్రెస్ పరమనీచంగా దూషిస్తూనే ఉంది. ఇస్లామిక్, క్రైస్తవ ఉగ్రవాదులు దశాబ్దాలుగా అల్లర్లు సృష్టిస్తూ ఉంటే వాటిని ప్రభుత్వాలు రాజకీయ సంకల్పంతో స్వీకరించలేకపో యాయి. ఇవాళ నాగ పూర్‌లో జరిగిన దురా గతం రేపు హైదరాబాదులో జరగదని ఎవరైనా హామీ ఇవ్వగలరా?




**ప్రొ. ముదిగొండ శివప్రసాద్**

విశ్రాంత ఆచార్యుడు


నివాళి



# గాంధేయవాది కృష్ణభారతికి నివాళులు

ప్రముఖ గాంధేయవాది పసల కృష్ణకుమారి (కృష్ణభారతి) (92) మార్చి 23న హైదరాబాద్‌లో కన్నుమూశారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పడమర విప్పర్రుకు చెందిన స్వాతంత్ర్య సమరయోధ దంపతులు పసల కృష్ణమూర్తి, అంజలక్ష్మిల కుమార్తె కృష్ణకుమారి బాల్యంలోనే స్వరాజ్య సమరం పట్ల ఆకర్షితులయ్యారు. అవివాహితగా ఉంటూ తల్లిదండ్రుల స్ఫూర్తితో సామాజిక రంగాలలో ఇతోధికంగా సేవలు అందించారు. పేద పిల్లల విద్యకు, గోశాలలకు గుప్తదానాలు చేశారు. సంపన్న కుటుంబంలో పుట్టిన ఆమె కన్నవారి ఆశయాలను అందిపుచ్చుకొని చివరిదాకా నిరాడంబరంగానే జీవించారు. భవిష్యత్తులో బంగారం ధరించబోమని గాంధీజీకి ఆమె తల్లిదండ్రులు ఇచ్చిన మాటనే ఆమె పాటించారు.

భీమవరంలో 2022 జూలైలో మన్యవీరుడు అల్లూరి సీతా రామరాజు విగ్రహాన్ని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఆవిష్కరించిన సందర్భంలో ఆమెకు పాదాభివందనం చేసి సత్కరించి, ఆశీస్సులు అందుకున్నారు. 'స్వరాజ్య సమరయోధుల కుటుంబంలో అందునా కారాగారం (వేలూరు)లోనే జననం, అక్కడే అన్నప్రాశన గొప్ప విషయం' అని ఆయన కొనియాడారు. ప్రధాన మంత్రి తన గురించి తెలుసుకొని సత్కరించడం పట్ల ఆమె నాడు ఎంతో హర్షించారు.

'నేను శ్రీకృష్ణుని మాదిరిగా కారాగారంలో పుట్టినందుకు కృష్ణ అని, భారతదేశ దాస్య శృంఖలాలు తెంచే ఉద్యమంలో పాల్గొన్నందుకు భారతి అని మా తల్లిదండ్రులు పేరు పెట్టారు' అని తన పేరు వెనుక ప్రత్యేకతను ఆమె వివరించేవారు.

'కృష్ణభారతి తమ తల్లిదండ్రుల వారసత్వాన్ని కొనసాగిస్తూ తమ జీవితాన్ని జాతి సేవకు అంకితం చేశారు. జీవితాంతం గాంధీ విలువలకు కట్టుబడ్డారు' అంటూ ఆమె మృతి పట్ల మోదీ సామాజిక మాధ్యమం వేదికగా తీవ్ర సంతాపం తెలిపారు. ★

# అప్పుల సుడిలో ప్రాజెక్టుల విలవిల





**తెలంగాణలోని పలు సాగునీటి ప్రాజెక్టులు నీళ్లతో కాకుండా.. అప్పులతో నిండాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఉన్న అప్పుల కింద వడ్డీలకే రూ. వేల కోట్లు వాయిదాల రూపంలో చెల్లిస్తోంది. ఈ పరిస్థితి ప్రభుత్వ ఆర్థిక రంగంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. నీటి పారుదల శాఖకు కేటాయింపులు చేసిన వాటిలో అప్పులు, వాటి వడ్డీలకు చెల్లించే మొత్తమే బడ్జెట్‌లో దాదాపు 50 శాతం దాకా ఉంటుండటం ఆందోళన కలిగిస్తోంది. ఈ పరిణామాలకు బాధ్యులు మీరంటే మీరంటూ గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పరస్పరం విమర్శలు చేసుకుంటున్నాయి.**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భావం సమయానికి సంపన్న రాష్ట్రం. కానీ, భారత రాష్ట్ర సమితి పార్టీ అధికారం నుంచి దిగిపోయే సమయానికి రాష్ట్రం అప్పుల కుప్పగా మారింది. ఇది ఎవరు అవునన్నా, కాదన్నా అది ఆ పార్టీ నిర్వాకమని కనిపిస్తోన్న వాస్తవం. అయితే, ఈ భయంకర నిజాన్ని ఆ పార్టీ అంగీకరించడం లేదు. పైగా.. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్‌పై విమర్శలు ,ఎదురుదాడి చేస్తోంది. ఇలా.. అధికార, ప్రతిపక్షాలు రాజకీయ ఆధిపత్యానికే ప్రాధాన్యం ఇస్తున్నాయి. మరోవైపు.. ప్రాజెక్టుల ఆపరేషన్, మెయింటెనెన్స్ చూసుకోవాలి. కొత్త ప్రాజెక్టుల నిర్మాణాలకు ఖర్చు చేయాలి. అయితే, వాస్తవ పరిస్థితి విశ్లేషించుకుంటే ఇది అసాధ్యంగా కనిపిస్తోంది.

ఈ పరిస్థితుల్లో కొత్తగా ప్రతిపాదిస్తున్న ప్రాజెక్టుల నిర్మాణం, ఇప్పటికే నిర్మాణ దశలో ఉన్న ప్రాజెక్టులకు నిధుల కటకట తప్పదు. చాలా యేళ్ల తర్వాత రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రాష్ట్రంలోని పలు ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టింది. పాలమూరు, డిండి, సీతారామ, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టులను ఏడాది లోగానే పూర్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దేవాదుల ప్రాజెక్టును కూడా వీలైనంత తొందరగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే, వాస్తవ పరిస్థితి చూస్తే ఈ లక్ష్యాలు నెరవేరే ఆశలు కనుచూపు మేరలో కనిపించడం లేదు. ప్రభుత్వం పెట్టుకున్న లక్ష్యం మేరకు ఈ ప్రాజెక్టులన్నీ పూర్తి కావాలంటే కనీసం రూ. 30 వేల కోట్లు అవసరం అవుతాయని సాగునీటిరంగ నిపుణులు లెక్కగడుతున్నారు. పైన చెప్పుకున్న ప్రాజెక్టులే కాకుండా.. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తి చేయాలంటే ప్రస్తుత అంచనాల ప్రకారమే... రూ.60 వేల కోట్లు అవసరం అవుతాయని అంటున్నారు.

ఇక, గత బీఆర్ఎస్ ప్రభుత్వం చాలా ప్రాజెక్టులను అస్సలు పట్టించుకోలేదు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు 2015లో రూ.35,200 కోట్ల అంచనా వ్యయంతో శంకుస్థాపన చేశారు. పనులు పూర్తికాకముందే 2023 సెప్టెంబర్‌లో నార్లాపూర్ డ్యామ్‌లోని ఓ పంపును అప్పటి ముఖ్యమంత్రి

అప్పులు మాత్రం కొండల్లా పెరిగిపోతూనే ఉన్నాయి.

2025–26 వార్షిక బడ్జెట్‌లో నీటి పారుదల శాఖకు రూ.23,373 కోట్లు కేటాయించారు. బడ్జెట్‌లో నీటి పారుదల శాఖకు రూ.27వేల కోట్లు కేటాయించాలని ప్రతిపాదనలు రూపొందించారు. అయితే, ఆర్థిక శాఖ.. రూ.23,373 కోట్లు బడ్జెట్‌లో ఇచ్చేందుకు ఆమోదించింది. అయితే, అందులో అప్పుల చెల్లింపు, ఇతర ఖర్చులకు రూ.11వేల కోట్లు అవసరం అవుతాయంటున్నారు అధికారులు. అంతేకాదు.. వీటిలో కేవలం కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన వాయిదాల కిందే రూ. 7వేల కోట్లు చెల్లించాల్సి ఉందట. అంటే.. ప్రాజెక్టుల అప్పుల్లో దాదాపు 70శాతం ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టుపైనే ఉన్నాయని అర్థమవుతోంది. నీటి పారుదల శాఖ సిబ్బంది జీతభత్యాలకు మరో రూ.1,600 కోట్లు అవసరం అవుతున్నాయి. వీటిని బట్టి చూస్తే.. ఈ శాఖకు కేటాయించిన బడ్జెట్‌లో ఇవి పోను మిగిలే.. రూ.12 వేల కోట్లు మాత్రమే అందుబాటులో ఉంటాయి. ఆ డబ్బులతోనే.. ఇప్పటికే పూర్తయిన

కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రారంభించారు. ప్రాజెక్టులోని 2, 3, 4, 6, 7, 11, 14, 15, 17 ప్యాకేజీలకు సంబంధించిన పనులు ఇంకా అసంపూర్తిగానే ఉన్నాయి. ఇప్పుడు నార్లాపూర్ రిజర్వాయర్ పూర్తికాగా.. ఏదుల రిజర్వాయర్ చివరి దశలో ఉంది. నార్లాపూర్ నుంచి లక్ష్మీదేవిపల్లి వరకు ఆరు రిజర్వాయర్లతో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టులో ఇంకా కాలువల నిర్మాణం కూడా పూర్తి కాలేదు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ డిజైన్ల దశలోనే ఉంది. నార్లాపూర్ నుంచి ఏదుల జలాశయానికి నీళ్లు



తరలించే కాలువ పనులు పూర్తి కాలేదు. ఆ మార్గంలో మధ్యలో పెద్ద బండరాయి అడ్డు రావడంతో కంట్రోల్డ్ బ్లాస్ట్ చేయాల్సి రావడంతో.. తిరిగి టెండర్లను పిలిచే యోచనలో ప్రభుత్వం ఉంది. నార్లాపూర్ రిజర్వాయర్ నుంచి సాతాపూర్ సొరంగం వరకు 8 కిలోమీటర్ల మేర కాలువలు నిర్మించాల్సి ఉంది. ఆ కాలువ మధ్యలో నాలుగు వంతెనలు కట్టాల్సి ఉంటుంది. ఈ పనులన్నీ పూర్తయితేనే నార్లాపూర్ నుంచి ఏదుల వరకు నీటి తరలింపునకు అవకాశం ఉంటుంది. మొత్తంగా పాలమూరు ప్రాజెక్టును పూర్తి చేయాలంటే మరో రూ.22 వేల కోట్లకు పైగానే అవసరమవుతాయని అంచనాలు ఉన్నాయి. మరోవైపు.. ఈ ప్రాజెక్టుకు నీటి కేటాయింపులపై అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల డీపీఆర్‌లను తిప్పి పంపింది. దానికి సంబంధించిన పనులు కూడా ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉన్నాయని అధికారులు అంటున్నారు. కాగా, ఈ బడ్జెట్‌లో పాలమూరు ప్రాజెక్టుకు ప్రభుత్వం రూ.1,700 కోట్లు మాత్రమే కేటాయించింది. ఈ నిధులతో ప్రాజెక్టును ఈ ఏడాది చివరి నాటికి అందుబాటులోకి తేవడం సాధ్యం కాదన్న వాదనలు వినిపిస్తున్నాయి.

ఇక, డిండి ఎత్తిపోతల ప్రాజెక్టు పూర్తి చేసేందుకు కూడా భారీగానే నిధులు అవసరం అవుతాయంటున్నారు అధికారులు. రూ.6,190 కోట్ల అంచనాలతో ప్రారంభించిన ఈ ప్రాజెక్టుకు ఏదుల రిజర్వాయం నుంచి నీటిని తరలించాలని నిర్ణయించారు. అందులో భాగంగా రూ.1,800 కోట్లతో అంచనాలు సిద్ధం చేయబోతున్నారు. ఏదుల నుంచి కాలువలు తవ్వి, పోతిరెడ్డిపల్లి వద్ద రబ్బర్ డ్యామ్ నిర్మించి.. అక్కడి నుంచి డిండికి నీటిని తరలించాలన్నది ఈ ప్రాజెక్టు లక్ష్యం. అయితే, బడ్జెట్‌లో మాత్రం డిండి ఎత్తిపోతలకు రూ.1,600 కోట్లు కేటాయించారు.


మరోవైపు.. దేవాదుల ప్రాజెక్టు మోటార్‌ను ప్రారంభించి ఆయకట్టుకు నీళ్లివ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రాజెక్టునూ ఈ ఏడాది చివరికల్లా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అందుకు అనుగుణంగా రూ.300 కోట్లు కేటాయించింది. బడ్జెట్‌లో ఈ రెండు ప్రాజెక్టులకే ఎక్కువ నిధులను ప్రభుత్వం కేటాయించింది.

ఇక, ఉమ్మడి నల్గొండ జిల్లాలో మూడున్నర లక్షల ఎకరాలకు నీళ్లిచ్చేందుకు ప్లాన్ చేసిన ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పరిస్థితి ఒక అడుగు ముందుకు.. పది అడుగులు వెనక్కి అన్నట్టుగా తయారైంది. గత యేడాది డిసెంబర్‌లో ఈ ప్రాజెక్టు కోసం అంచనాలను సవరించిన ప్రభుత్వం రూ.4,650 కోట్లు మంజూరు చేసింది. మరో 9 కిలోమీటర్ల మేర సొరంగాన్ని తవ్వితే ప్రాజెక్టు నిర్మాణం దాదాపు పూర్తయినట్లే అంటున్నారు. కానీ, ఇప్పుడు అనుకోని ప్రమాదంతో ఆ పనులు కూడా సందిగ్ధంలో పడ్డాయి. నెల రోజులు గడుస్తున్నా రెస్క్యూ ఆపరేషన్లు ఇంకా కొనసాగుతున్నాయి. అయితే, ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలన్నా ఆ నిధులను మొత్తం ఖర్చు చేయాల్సి ఉంటుంది. కానీ, బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.900 కోట్లు మాత్రమే కేటాయించింది.

సీతారామ సాగర్ ప్రాజెక్టు విషయానికి వస్తే కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం ఇటీవల రూ.19 వేల కోట్లకు పెరిగింది. ఇప్పటికే రూ.9 వేల కోట్ల దాకా ఖర్చు చేశారు. 3.25 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీళ్లిచ్చే ఉద్దేశంతో చేపట్టిన ఈ ప్రాజెక్టుకు.. భూసేకరణ కోసమే రూ.6 వేల కోట్ల వరకూ ఖర్చు అవుతుందని అధికారులు చెబుతున్నారు. కానీ, ఈ ప్రాజెక్టుకు కూడా ప్రభుత్వం బడ్జెట్‌లో కేవలం రూ.699 కోట్లు మాత్రమే కేటాయించారు. కాగా, ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్‌లో మూలధన వ్యయం కింద రూ.33 వేల కోట్లు పెట్టింది. అందులో నీటిపారుదల ప్రాజెక్టుల కోసం పెట్టిన బడ్జెట్ దాదాపు రూ.8 వేల కోట్ల దాకా ఉంటుంది. అదే విధంగా.. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని నెట్టెంపాడు, కల్వకుర్తి ప్రాజెక్టులను కూడా వీలైనంత తొందరగా పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

పై పరిస్థితులు చూస్తే.. ప్రభుత్వ లక్ష్యాలకు, వాటికి బడ్జెట్‌లో కేటాయించిన నిధులకు పొంతన కుదరడం లేదు. అంటే.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ మేమో.. చాలావరకు అస్సలు ప్రాజెక్టులను పట్టించుకోలేదు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తే.. ప్రకటనలకు మాత్రమే ప్రాజెక్టులు పరిమితమవుతాయన్న చర్చ నడుస్తోంది.

**సుజాత గోపగోని**
**6302164068, సీనియర్ జర్నలిస్ట్**



కృష్ణాజిల్లా నాగాయలంక మండలంలోని గుల్లలమోదలో నెలకొల్పే ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు రెండో మిస్సైల్ టెస్టింగ్ రేంజి సెంటర్ (ఎంటీఆర్– క్షిపణి పరీక్ష కేంద్రం)కు భూమిపూజకు రంగం సిద్ధమవుతోంది. భారత రక్షణ మంత్రిత్వ శాఖ ఆ ఏర్పాట్లలో ఉంది. ఇప్పటికే మిస్సైల్ టెస్టింగ్ సెంటర్‌లో పరిపాలన భవనం పూర్తయింది. టెస్టింగ్ అవసరాలకు సంబంధించిన యూనిట్లను, బ్లాక్‌లను నిర్మించాలి. రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనులకు ఏప్రిల్‌లో ప్రధాని నరేంద్ర మోదీ వచ్చినపుడు ఈ మిస్సైల్ టెస్టింగ్ సెంటరుకు కూడా శంకుస్థాపన చేయించే అవకాశాలున్నాయి. వాస్తవానికి ఇటీవల మోదీ విశాఖపట్నం పర్యటన సందర్భంలోనే వర్చువల్‌గా శంకుస్థాపన చేయించడానికి అన్ని ఏర్పాట్లు చేశారు. చివరి నిమిషంలో ఆయన కార్యక్రమం నుంచి దీనిని తప్పించాల్సి వచ్చిందంటున్నారు.




# కోస్తాకు కీలకం గుల్లలమోద క్షిపణి

మిస్సైల్ టెస్టింగ్ రేంజి సెంటర్ అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్టు కావటంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీతో ప్రత్యేకంగా భూమిపూజ చేయించేందుకు రక్షణ మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. అమరావతి పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపనకు వస్తే పనిలో పనిగా ఈ టెస్టింగ్ సెంటర్‌కు కూడా శంకుస్థాపన చేయించాలని భావిస్తున్నారు. అమరావతి కార్యక్రమం లేకపోయినప్పటికీ త్వరలోనే ఆయన ద్వారానే ఈ కార్యక్రమం జరిగే అవకాశముంది.

**ఎలాంటి ప్రయోగాలు**

ఈ కేంద్రంలో ప్రధానంగా డీఆర్‌డివో ఆవిష్కరించే అనేక రకాల క్షిపణులను మిస్సైల్స్‌ను పరీక్షిస్తారు. పరీక్షల అనంతరం గుర్తించిన అంశాలతో వీటిని మరింత అభివృద్ధి చేస్తారు. ప్రత్యేకంగా రెండు రకాల మిసైల్స్‌ను పరీక్షించే అవకాశం ఉంది. దూర ప్రాంతాలను లక్ష్యంగా చేసుకునే బాలిస్టిక్ మిసైల్స్‌తో పాటు క్రూజ్ మిస్సైల్స్, యాంటీ మిస్సైల్స్ సిస్టమ్స్ వంటివి ఇక్కడ పరీక్షిస్తారు. మిస్సైల్ గైడెన్స్ సిస్టమ్స్, ప్రొపల్షన్ సిస్టమ్స్‌తో పాటు అనేక కీలక సాంకేతిక విభాగాలు ఏర్పాటు చేస్తారు. సిమ్యులేషన్, డేటా విశ్లేషణ కేంద్రాలు కూడా ఏర్పాటు చేస్తారు. మిస్సైల్‌ను పరీక్షించిన సందర్భంలో డేటాను విశ్లేషించేందుకు కంప్యూటర్ ఆధారితంగా సిమ్యులేషన్ వ్యవస్థలను ఉపయోగించుకుంటారు.

**భౌగోళిక పరిస్థితులు అనుకూలం**

ఈ క్షిపణి పరీక్షా కేంద్రానికి ఈ ప్రాంత భౌగోళిక పరిస్థితులే అనుకూల అంశాలుగా డీఆర్‌డీవో భావించింది. ఉపగ్రహం నుంచి ఈ ప్రాంతాన్ని పరిశీలించినా పరీక్షలు జరిపే స్థలంపై ఎక్కువ సమయం నీడ పడే అవకాశం ఉండటంతో రక్షణపరంగా అనుకూలంగా ఉంటుంది. ఇక్కడ జరిగే పరీక్షల గురించి ఇతర దేశాలు పసిగట్టే అవకాశం ఉండదని రక్షణ రంగ నిపుణులు అంచనా వేశారు. దీనికి తోడు క్షిపణి పరీక్షలు నిర్వహించే ప్రదేశం గుల్లలమోదలో ఇప్పటికే నిర్మితమైన పరిపాలన భవనం నుంచి నాలుగైదు కిలోమీటర్ల దూరంలో ఉండటం జనావాసాలపై ప్రభావం చూపకపోవటం పరీక్ష కేంద్రం ఏర్పాటుకు డీఆర్డీవో ఆసక్తి చూపడానికి మరోకారణం. అలాగే దీవి ప్రాంతం చుట్టూ ఉండే సముద్రం ఎక్కువగా మెరక తేలి ఉండటంతో సముద్రమట్టం గుండా ఈ ప్రాంతానికి ఇతర దేశాల రక్షణ ఓడలు రావటానికి ప్రతికూల అంశమని చెబుతున్నారు.





# కేంద్రం

**దశాబ్దంన్నరగా ఎదురుచూపులు**

రాష్ట్ర విభజనకు ముందే కేంద్ర ప్రభుత్వం ఈ క్షిపణి పరీక్ష కేంద్రాన్ని మంజూరు చేసింది. కాని అడుగు ముందుకు పడలేదు. రాష్ట్ర విభజన తరువాత వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం చొరవ కారణంగా కదలిక వచ్చింది. 381 ఎకరాలను కేటాయించగా, ఈ భూముల ప్రాంతంలో మడ అడవులు ఉండటంతో పర్యావరణవేత్తలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ అడవులకు ఇబ్బంది లేకుండా రాష్ట్ర ప్రభుత్వం తిరిగి భూములు కేటాయించడంతో సమస్య తొలగింది. ఈ ప్రాంతం సీఆర్‌జెడ్ పరిధిలో ఉండటంతో దాని నుంచి కూడా కేంద్రం 2018లో మినహాయింపునిచ్చింది. ఆ మరుసటి సంవత్సరం ఆగస్టు 9న కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ రెండోదశ అనుమతులు కూడా ఇవ్వటంతో ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకున్న డీఆర్డీవో చుట్టూ రక్షణ గోడ, పరిపాలన భవనం నిర్మించింది. తొలిదశలో రూ.1800 కోట్లకుపైగా అంచనాతో పనులు ప్రారంభించి 2021లో పూర్తి చేయాలని డీఆర్‌డీవో భావించింది. అందుకు గన్నవరం సమీపంలో అతిథిగృహాల నిర్మాణం, ముఖ్య శాస్త్రవేత్తల నివాస సముదాయాలకు స్థలాలు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. అయితే నాటి వైసీపీ ప్రభుత్వం స్పందించకపోవటంతో ఈ ప్రాజెక్టు నిలిచిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం సహకారం లేక ప్రాజెక్టు ముందుకు సాగలేదు. ఇటీవల ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి అధికారంలోకి రావటంతో రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలకు డీఆర్‌డీవో అంగీకారం తెలపటంతో ప్రాజెక్టు పట్టాలెక్కింది. గత అక్టోబరు నెలలో 10వ ప్రధాని మోదీ నేతృత్వంలోని సెక్యూరిటీ కమిటీ కౌన్సిల్ ఈ కేంద్రం ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ఇటీవలే ఈ కేంద్రం పరిపాలనా భవనం పనులు పూర్త య్యాయి. క్షిపణి పరీక్షకు సంబంధించిన మిగిలిన విభాగాలను కూడా ఏర్పాటు చేయాలి. రానున్న ఐదేళ్లలో రూ.26వేల కోట్ల మేర డీఆర్‌డీవో ఖర్చు చేసే అవకాశాలున్నాయి.

**ఉపాధి అవకాశాలు మెరుగు**

రక్షణ పరీక్ష కేంద్రం ఏర్పాటుతో యువతకు భారీఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని భావించవచ్చు. వేల కోట్ల విలువైన ఈ ప్రాజెక్టు, అందునా రక్షణ రంగ ప్రాజెక్టు కావటంతో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి, ఉద్యోగావకాశాలు మెరుగుపడతాయని స్థానికులు భావిస్తున్నారు. హైదరాబాద్‌లోని ఈసీఐఎల్ డీఆర్డీవోకు విడిపరికరాలు తయారుచేసే వందలాది చిన్న యూనిట్లు వెలిశాయని, అలాంటి అవకాశాలే ఇక్కడా మెరుగుపడతాయని డీఆర్‌డీవోకు విడిభాగాలు అందించే దివి పారిశ్రామికవేత్త ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కేంద్రానికి మౌలిక వసతులు సమకూర్చే క్రమంలో స్థానికంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని, అలాగే కార్మికులకు ఓ టౌన్‌షిప్ వచ్చే అవకాశం ఉందని, దీంతో ఈ ప్రాంత ప్రజల రూపురేఖలు మారే అవకాశం ఉంది.

**కృష్ణాతీరం కీలకం**

గుల్లలమోదలో క్షిపణి పరీక్ష కేంద్రం కృష్ణాతీరం అభివృద్ధిలో కీలకం కానుంది. ఈ కేంద్రానికి భారీ వాహనాల రాక పోకలకు అనువుగా రహదారుల నిర్మాణం జరిగి, ఈ ప్రాంతానికి బయటి ప్రాంతాలతో అనుసంధానత మరింత మెరుగుపడుతుంది ఇప్పటికే మచిలీపట్నం పోర్టు పనులు ప్రారంభమవటంతో కృష్ణాతీర ప్రాంతంలో మచిలీపట్నం కీలకమైన ఓడరేవుగా నిలవనుంది. మచిలీపట్నం రేవును కలుపుతూ జాతీయ రహదారి 65ను నిర్మించాలన్న, స్థానిక ఎంపీ విజ్ఞప్తి మేరచు డీపీఆర్‌ను తయారు చేస్తున్నారు. మొత్తం కోస్తా ప్రాంతాన్ని కలుపుతూ సాగరమాల ప్రాజెక్టు పేరుతో తీర రహదారి నిర్మాణం జరగనుంది. దీనికి తోడు రైల్వేలైన్ కూడా వచ్చే అవకాశాలున్నాయి. ఇప్పటికే రైల్వే మంత్రిత్వ శాఖ మచిలీపట్నం నుంచి బాపట్ల వరకు రైల్వేలైన్ ప్రతిపాదించగా, తొలిదశలో మచిలీపట్నం నుంచి రేపల్లె లేదా భట్టిప్రోలు వరకు కొత్త లైన్ వేసేందుకు రైల్వేశాఖ యోచిస్తోంది.

**పర్యాటకంగానూ ప్రగతి**


దివిసీమలో నాగాయలంక మండలం కేంద్రానికి 20 కిలోమీటర్ల దూరంలో గుల్లలమోద ఉంది. చుట్టూ మడ అడవులు, ఆవల సముద్రం, ఈ రెంటినీ కలుపుతూ కృష్ణానది మొత్తంగా అందమైన ప్రదేశం గుల్లలమోద. అక్కడి దీపస్తంభం (లైట్ హౌస్), ఆ ప్రాంతంలోని పచ్చదనాన్ని చూసేందుకు ప్రకృతి ప్రేమికులు ఉవ్విళ్లూరుతుంటారు. ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయాలనే డిమాండ్ ఎప్పటి నుంచో ఉంది.

నాగాయలంక పడవల రేవు నుంచి ప్రత్యేక పడవుల్లో గులల్లమోదకు చేరుకోవచ్చు. సొర్లగొంది. గుల్లలమోద, సంగమేశ్వరం, ఎదురు మొండి గ్రామాల నుంచి కృష్ణానదీ పాయల్లో ప్రయాణించి గుల్లలమోద దీపస్తంభం చేరుకోవచ్చు. దీనిని బ్రిటీష్ కాలంలో నిర్మించగా, 1972 సంవత్సరంలో ఆధునికీ కరించారు. తొమ్మిది అంతస్తులతో ఉన్న దీని ఎత్తు 135 అడుగులు.

1977లో వచ్చిన పెను ఉప్పెనతో ఐదో అంతస్తు వరకు వరద నీరు చేరినట్లు రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. ఈ దీపస్తంభాన్ని ఆధునికీకరంచిక ముందు సాయంకాలం దీప స్తంభాల అద్దాలను తుడిచి కిరోసిన్ దీపం వెలిగించే వారు. సుమారు 25 కిలో మీటర్ల దూరం వరకు దాని కాంతి కిరణాలు పడేవి. తదనంతరం దీపస్తంభాన్ని సోలార్ దీపంగా ఆధునీకరించారు.


**ఛార్జీల భారం**

గుల్లలమోద దీపస్తంభం ప్రత్యేకతను సంతరించు కుంది. ఈ ప్రాంత అందాలను తనివితీరా చూడాలంటే రానుపోను ఆరు గంటలపాటు 20 కిలోమీటర్ల పైగా లాంచీలో వెళ్లాలి. మత్స్యకారులు ఎక్కువ మొత్తాలను వసూలు చేస్తున్నారు. గుల్లలమోద దీప స్తంభాన్ని చూడాలని ఆసక్తి ఉన్నా... పడవ ప్రయాణంలోని భారీ చార్జీలను చెల్లించలేక పేద ప్రజలు వెనుకడుగు వేస్తున్నారు. దీప స్తంభం ప్రాంతాన్ని పాపికొండల తరహాలో అభివృద్ధి చేయాలి. వారానికి రెండుసార్లు పర్యాటక శాక పడవలను నడపాలి. పిల్లల పార్క్, దివిసీమ చరిత్ర తెలిపే మ్యూజియం ఏర్పాటు చేయాలి. మంచినీరు, భోజన, అల్పాహారం సౌకర్యాలు ఏర్పాటుచేయాలని, సందర్శకులకు తక్కువ ఛార్జీలు నిర్ణయించాలని పర్యాటకులు కోరుతున్నారు.



**తురగా నాగభూషణం**
సీనియర్ జర్నలిస్ట్

# తూర్పు పడమర



## 20



"సీసీ పుటేజీ పరిశీలిస్తే ఆ రోజు రాత్రి రవితేజ సమీర ఇంటి నుంచి బయటకొచ్చిన తరువాత మోటారు సైకిలు మీద బయలుదేరాడు. బయలు దేరినప్పటి నుంచీ అతన్ని ఒక ఎర్రటి కారు అనుసరించడం అందులో రికార్డైంది. అతను మూడు కిలోమీటర్లు వెళ్లిన తరువాత ఆ కారు ఆ మోటారు సైకిల్ని ఢీ కొట్టి వెళ్లిపోయింది. ఆ తరువాత అక్కడ దగ్గరలోని అతడిని ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆ కారు నంబరుని బట్టి అది మోహన్ అనే వ్యక్తిదని తేలింది. అతను రవితేజ బావమరిది. రవితేజ భార్య సులోచన 498ఎ కింద భర్తపై గృహహింస కేసు పెట్టింది. ఇరవై రోజుల క్రితం రవితేజ అమెరికా నుంచి రాగానే పోలీసులు అరెస్ట్ చేసారు. నాలుగు రోజుల తరువాత బెయిల్ మీద బయటకు వచ్చిన రవితేజ భార్యకి వెళ్లి ఆమెతో గొడవ పడ్డాడు. అప్పుడు సులోచనకి దెబ్బలు తగిలాయి. ఈలోగా అమెరికాలోని అతని స్నేహితుడి ద్వారా రవితేజ సమీరనే అమ్మాయిని పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి ఆమెను మోసం చేసాడనీ, ఆమె ఇతని మీద పోలీసు కంప్లైంట్ ఇచ్చిందన్న వివరాలు సులోచనకి తెలిశాయి. దాంతో ఆమె తన తమ్ముడు మోహన్‌కు అతనిపై ఓ కన్నేసి ఉండమంది. తన అక్కని కొట్టిన రవితేజ మీద మోహన్ కోపం పెంచుకొనీ అతన్ని వెంటాడటం మొదలు పెట్టాడు. ఆ విధంగా మొన్న రవితేజ సమీర ఇంటికి వచ్చి వెళుతుండగా, కారుతో ఢీ కొట్టాడు.



గన్నవరపు నరసింహమూర్తి

మా వాళ్లు మోహన్‌ను అదుపులోకి తీసుకున్నారు. హాస్పిటల్ నుంచి డిశ్చార్జి కాగానే రవితేజని కూడా సులోచనని కొట్టినందుకు అరెస్ట్ చేస్తాం. ఈ కేసులో సమీర కేమీ సంబంధం లేదు కాబట్టి ఎఫ్ఐఆర్ నుంచి ఆమె పేరుని తీసి వేశాయి" అని చెప్పాడు.

అతని చెప్పిన వివరాలు విన్న తరువాత నాకు చాలా ఆనందం కలిగింది. సుదీర్, దేవానంద్‌లకు కృతజ్ఞతలు చెప్పి సమీర ఇంటికి వచ్చాను.

నన్ను చూసి సమీర చాలా గాబరా పడింది. జరిగిన విషయాలు చెప్పిన తరువాత చాలా సంతోషించి కృతజ్ఞతలు చెప్పింది. మా అత్త కూడా నన్ను చాలా మెచ్చుకొంది. ఆ రాత్రి అక్కడే భోజనం చెయ్యమంది. భోజనాలప్పుడు సమీరకు నేను విశాఖపట్నంలో పెట్టిన సివిల్ సర్వీసెస్ కోచింగ్ కేంద్రం గురించి చెప్పాను. ఆమె నా మాటలకు నవ్వుతూ తను కూడా దానిలో కోచింగ్ తీసుకుంటాననీ చెప్పింది.

"సమీరా! ఈ సాఫ్ట్‌వేర్ రంగం నీకు అంతగా నప్పదనీ నా అభిప్రాయం. సివిల్ సర్వీసెస్ రాస్తే మంచిది. అందులో ఎంపికైతే సమాజానికి సేవ చేసే అవకాశం ఉంటుంది... ఈ దిశగా ఆలోచించు" చెప్పాను.

నా మాటలకు ఆమె ఆలోచిస్తూ మౌనం దాల్చింది. ఆ మర్నాడు మా ఊరు వెళ్లిపోయాను.

* * *

వారం రోజుల తరువాత ఒకరోజు సమీర వాళ్లతో పాటు మా ఊరు వచ్చేసింది. ఆ సాయంత్రం ఆమె మా ఇంటికి వచ్చింది. అమ్మ మా ఇద్దరికీ కాఫీ ఇవ్వడంతో ఇద్దరం కాఫీ కప్పులతో డాబా ఎక్కాము.

సాయం సంధ్య... చల్లటి మలయమారుతం.

**'జాగృతి' నిర్వహించిన స్వర్గీయ కొండపాక కిషన్‌రావు స్మారక నవలల పోటీలో ద్వితీయ బహుమతి పొందిన రచన**

ఎర్రటి పడమర...గోధూళి వేళ కావడంతో పొద్దువాలిపోతోంది. కొబ్బరి చెట్ల మీద పిచ్చుకల కిచకిచలు. మొత్తానికి వాతా వరణం ఆహ్లాదంగా ఉంది.

"ఏంటిలా వచ్చావు? శలవు పెట్టేవా"? అడిగాను.

"లేదు వంశీ! ఉద్యోగానికి రాజీనామా చేసేసాను" అంది సమీర.

"ఇంత ఆకస్మాత్తుగా ఏంటి ఈ నిర్ణయం? మరిప్పుడేం చేస్తావు".

"నాకా ఉద్యోగం నచ్చలేదు. అక్కడంతా



రాజకీయాలు. పైగా ఒత్తిడి... చేరుకోలేని టార్గెట్స్... ముఖ్యంగా ఉద్యోగంలో సంతృప్తి లేదు. అందుకే రాజీనామా చేసేసి వచ్చేసాను. ఇప్పుడు నువ్వు చెప్పినట్లు సివిల్ సర్వీసెస్, గ్రూప్ వన్ రాస్తాను. దానివల్ల ఎన్నో పుస్తకాలను చదివే అవకాశం తద్వారా బోలెడు జ్ఞానం కలుగుతుంది. ఈ చదువుకొనేప్పుడులా కాకుండా ఈసారి అనుభవిస్తూ చదువుతాను." అంది సమీర...

"ఇక్కడే చదువుతావా. ఎక్కడైనా కోచింగ్ తీసుకుంటావా?"

''విశాఖపట్నంలో కోచింగ్ కేంద్రం ప్రారంభించావు కదా? అందులో చేరతాను".

"ఒక పని చేయ్యకూడదూ? రాజు ఆ కోచింగ్ కేంద్రాన్ని నడుపుతున్నాడు. ఇప్పుడు చాలా మంది యువకులు చేరడంతో దానిని నిర్వహించడం వాడికి కష్టం అవుతోంది. నువ్వు దానిలో పార్టర్నగా చేరి దానిని నిర్వహిస్తూ ప్రిపేర్ అవ్వు. దాంతో నీకు ఉద్యోగం, చదువు రెండు అవకాశాలు కలుగుతాయి. ఆలోచించు. నీకిష్టమైతే నిన్ను ఆ సంస్థకి డైరెక్టర్‌గా నియమిస్తాను. నీకు జీతం కూడా లభిస్తుంది. రాజుకి పని ఒత్తిడి తగ్గుతుంది. అలా కొన్నాళ్లు డైరెక్టర్‌గా చేస్తే నువ్వు ఎంటర్‌ప్రెన్యువర్ అవుతావు." అన్నాను...

"ఉద్యోగంలో పడితే చదువు కుదరదనే దానిని వదులుకున్నాను. మళ్లీ ఇప్పుడు ఆ కోచింగ్ కేంద్రంలో చేరితే ద్విపాత్రాభినయం చెయ్యవలసి ఉంటుంది. ఆ పని నావల్ల అవుతుందంటావా?"

"తప్పకుండా? ఇన్నాళ్లూ నువ్వు చేసింది సాఫ్ట్‌వేర్ ఉద్యోగం. దానికి చదువుకు సంబంధం లేదు. కానీ కోచింగ్ కేంద్రంలో విద్యార్థులకు విభిన్న విషయాలను చెప్పవలసి ఉంటుంది. జాగ్రఫీ, చరిత్ర, ఆర్థిక శాస్త్రం, భూగోళశాస్త్రం, పౌర శాస్త్రం, తెలుగు, ఆంత్రోపాలజి, సోషియాలజీ, సైన్స్, ఇంజనీరింగ్, సాహిత్యం, అంతర్జాతీయ విషయాలు.. ఇలా ఎన్నో ... వాటిని చెప్పాలంటే నువ్వు ముందు అధ్యయనం చేయాలి. అధ్యయనం చేస్తేనే నీకు ఆ సబ్జెక్టుల మీద అవగాహన పెరుగుతుంది. ఒకసారి అవగాహన పెరిగి బోధన చేసావో నీకు అవి కరతలామలకం అవుతాయి. అవన్నీ నీ సివిల్స్ పరీక్షలకు ఆయుధాలవుతాయి. ఆ ఆయుధాలే నీకు విజయాన్ని అందిస్తాయి" అన్నాను.

కానీ అధ్యయనం, బోధన చేయగలనంటావా?

"తప్పకుండా చెయ్యగలవు.. నీ సంగతి నాకు తెలుసు. నువ్వు అనుకుంటే చెయ్యగలవు. ఒకసారి అధ్యయనం మొదలుపెడితే నీ మెదడు పదునెక్కి అక్షరు తూణీరంలో బాణాల్లా ఒకదాని తరువాత ఒకటి అలవోకగా వచ్చేస్తాయి. మెదడు షార్ప్ అవుతుంది. శివుడి మూడో కన్నులో భగ్గుమనే నిప్పు, ఓదార్చే చల్లదనం రెండూ ఉంటాయి. మన మెదడే మనకు మూడో కన్ను. అందులో తెలిసే చిన్నవిషయాలతో పాటు తెలియని విజ్ఞాన గని కూడా ఉంటుంది. మెదడులో నిక్షిప్తమై అంధకారంలో ఉన్న జ్ఞానజ్యోతిని వెలికి తియ్యటానికి అధ్యయనమనే చిరుదీపాన్ని వెలిగిస్తే ఆ చీకటి చెదిరి తేజోమయమై జ్ఞానసాగరం బయట పడుతుంది. అప్పుడు మెదడు వికసిస్తుంది. నిద్రాణంగా ఉన్న న్యూరాన్లు ఉత్తేజితమవుతాయి' అనీ చెప్పాను...

నా మాటలు ఆమెను బాగా ప్రభావితం చేసాయి.

"వంశీ! నువ్వు చాలా డబ్బు ఖర్చు పెట్టి దాన్ని ప్రారంభించావు. నేను దాన్ని సరిగ్గా నిర్వహించలేక దానికి నష్టాలు వస్తే నేను తట్టుకోలేను. ఆ అపరాధ భావం నన్ను జీవితాంతం వెంటాడుతుంది" అంది.

"ముందు నాది, నీది అనే భావన రానీయకు. అయినా నీతో ఒక విషయం చెబుదామని నాకు చాలా రోజులుగా అనుకుంటున్నా. సమయం రాక నాలోనే దాచుకున్నాను. మీ నాన్నకిష్టం లేదనీ నాకిష్టమైనా నీ ప్రేమని వదులుకున్నాను. చిన్నప్పటి నుంచీ కలిసి పెరగటం వల్ల నువ్వంటే నాకు ఇష్టం పెరిగింది. అది ఇంటర్ కొచ్చేసరికి ప్రేమగా పరిణమించింది. దాన్ని మూడుముళ్లతో వివాహ బంధంగా మార్చుకోవాలనీ ఎంతో ఉబలాటపడ్డాను. కానీ మీనాన్న వల్ల అడుగు ముందుకు వెయ్యలేక తప్పుకున్నాను. కానీ జీవితం ఒక ప్రహేళిక లాంటిది. దాన్ని అర్థం చేసుకోవడం అంత సులభం కాదు. మన జీవితాలూ అంతే... అవి ఎన్నో మలుపులు తిరిగి మళ్లీ మనముందుకొచ్చాయి. రెండు నదులు సంగమించే ముందు కొండలు, లోయల్లో ఎన్నో వంపులు తిరిగి దూరమై కొన్ని మైళ్లప్రవాహం తరువాత మళ్లీ దగ్గరై సంగమిస్తాయి. మన జీవితాలూ అంతే. ఎన్నో కష్టసుఖాలనెదుర్కొన్నాయి. నీకు ఇష్టమైతే చెప్పు. కలిసి జీవన ప్రస్థానాన్ని కొనసాగిద్దాం" అన్నాను.

నా మాటలకు చాలాసేపటి వరకు సమీర శూన్యంలోకి చూస్తూ మౌనం దాల్చింది. ఆమె చాలా సేపటి వరకు మాట్లాడక పోయేసరికి ఆమె కిష్టం లేదేమోననీ ఆమె వైపు చూసాను. ఆమె అప్పుడే ముఖం నా వైపు తిప్పింది.

ఆమె కళ్లు ఎర్రగా మారిపోయాయి. కళ్లలో చెమ్మగిల్లిన నీరు బయట పడాలనీ విశ్వ ప్రయత్నం చేస్తునాది.

"సమీరా! ఏం జరిగింది? " అనీ ఆత్రుతగా అడిగాను...

''నేనంటే అమ్మాయిని ధైర్యం చెయ్యలేక చెప్పలేకపోయాను. నువ్వు చెప్పకపోయేసరికి నీకిష్టం లేదనుకునీ ఆ బాధని నాలోనే దాచుకున్నాను. మరి నా మీద అంత ప్రేమ ఉండి కేవలం మా నాన్నకు భయపడి చెప్పకపోవడం తప్పుకాదా?" అంది మెల్లగా...

"పెళ్లి అంటే రెండు మనసుల కలయికే కాదు రెండు కుటుంబాల సంగమం. మన ప్రేమ గురించి వాటిని విడదీయటం ఇష్టం లేక మౌనంగా ఉండిపోయాను. నేను తప్పు చేశానని ఇప్పుడని పిస్తోంది. గతం గతః. ఇంక ఆలస్యం చెయ్యొద్దు.. రేపే మీ అమ్మకి చెబుతాను. ఆమె అంగీకారంతో మన పెళ్లి జరుగుతుంది" చెప్పాను.

నా మాటలు నిజమనీ చెబుతూ దూరంగా గుడిలోని గంటలు మారుమోగసాగాయి.

**(ముగింపు వచ్చేవారం)**



చిరకాలం భారతీయ జనసంఘ్‌కూ ఆ తరువాత భారతీయ జనతా పార్టీకీ సంస్థాగత కార్యదర్శిగా, జనసందేశ్, ఉదయ కమలం పత్రికల సంపాదకుడిగా కొద్ది కాలంపాటు జాగృతి సంపాదకత్వ శాఖలో పని చేసినవారు కొల్లిమర్ల వెంకటేశ్వర్లు. ఈ సంవత్సరం వారి శతజయంతి.

## కొల్లిమర్ల వెంకటేశ్వర్లు

# సైద్ధాంతిక నిబద్ధతకు చిరునామా


ఏప్రిల్ 7, 1925–సెప్టెంబర్ 15, 2012

కొల్లిమర్ల శ్రీరాములు, రంగనాయకమ్మ దంపతులకు ఆయన ఏప్రిల్ 7, 1925లో విస్సన్న పేటలో జన్మించారు వెంకటేశ్వర్లు. చిన్న తనంలోనే తల్లిగారు గతించడంతో మాతామహుల ఇంట్లో పెరిగారు.

విస్సన్నపేట, చోడవరాలలో ప్రాథమిక విద్య సాగించారు. గుంటూరులో హైస్కూలు లో చదువుకునే రోజుల్లోనే వారికి ఆర్‌ఎస్‌ఎస్‌తో పరిచయం అయ్యింది. అరండల్ పేట మోహన రంగనాయక స్వామి గుడిలో జరిగే శివాజీ శాఖకు తన సమీప బంధువు పెద్దిరాజు వెంకట్రావుతో కలిసి వెళ్లేవారు. అక్కడే నాటి గుంటూరు ప్రచారక్ గోపాలరావుజీ ఠాకూర్ సాంగత్యం లభించింది. వివాహమైన తరువాతనే (1944లో మేనత్త కుమార్తె ఝాన్సీలక్ష్మితో వారికి వివాహం జరిగింది. ఇద్దరు కుమార్తెల మధ్యలో ఒక కుమారుడు) ప్రచారక్‌గా వచ్చారు వెంకట్వేర్లు. 1945 నుంచి 1947 వరకు నరసరావు పేట, చీరాల, తిరుపతి ప్రాంతాల్లో పనిచేసారు. 1953లో గుంటూరు బ్రాడీపేట 2వ లైనులో భారత్ ట్యుటోరియల్స్ పేరుతో కాలేజీ నడిపారు. ఆంధ్ర ప్రాంత సంఘచాలక్‌గా పని చేసిన దెందుకూరు శివప్రసాద్ ఇక్కడే చదివారు. కాలేజీ పెట్టిన మరుసటి సంవత్సరమే జనసంఘ్‌లో బాధ్యత తీసుకోవాల్సి వచ్చింది. 1961 నాటికి కాలేజీని మూసివేయవలసి వచ్చింది. గోపాలరావుజీ ఠాకూర్, బాపూరావుజీ మోఘే, సోమేపల్లి సోమయ్య వంటి శ్రేష్ఠ కార్యకర్తల పర్యవేక్షణలో కొల్లిమర్ల తనను తాను ఒక యోగ్య కార్యకర్తగా మలుచుకున్నారు. దీన్‌దయాళ్‌జీ ప్రవచించిన ఏకాత్మ మానవ దర్శనాన్ని (విజయవాడలో 1965 లో జరిగిన జాతీయ మహాసభలలో పండిట్‌జీ దీనిని మొదటిసారిగా ప్రస్తావించారు) కార్యకర్తలకు సులభగ్రాహ్యమయ్యే రీతిలో బోధించడంలో కొల్లిమర్ల పేరుపొందారు. జనసంఘ్, భీజేపీ కార్యకర్తల శిక్షణా శిబిరాలలో ఏకాత్మ మానవ దర్శనానికి సంబంధించిన తరగతులను కొల్లిమర్ల గారు తరచు తీసుకుంటుండేవారు. ఈ కారణంగానే, బహుశః మాస్టారు అని సంబోధించే వారనుకోవచ్చు. 60వ దశకంలోనే జనసందేశ్ పత్రికను కొల్లిమర్ల గుంటూరులో ప్రారంభించారు. వాజపేయి వంటి పెద్దలు వచ్చినప్పుడు కొల్లిమర్ల అనువాదకుడిగా ఉండేవారు.

అత్యవసర పరిస్థితి సమయంలో కొద్దికాలం రహస్యంగా పనిచేసిన తరువాత తిరుపతిలో పట్టుబడి మీసా చట్టం కింద ముషీరాబాద్ జైలులో ఉన్నారు. ఆ సమయంలో వారి శ్రీమతి ఆరోగ్యం దెబ్బతిన్నది. ఆ తరువాత ఆమె కోలుకోలేదు. మీసా డిటెన్యూ గా ముషీరాబాద్ జైలులో కమ్యూనిస్టు/ నక్సలైట్ నాయకులతో వాడి, వేడి చర్చలు జరుగుతుండేవి. ఏ సమస్యనైనా జాతీయ దృక్కోణంలో సరైన ఉదాహరణలతో కొల్లిమర్ల వివరించేవారు. వైయక్తికంగా అందరితోనూ స్నేహశీలిగా ఉండేవారు. 1976లో భూమయ్య గౌడ్, కిష్టయ్య గౌడ్‌లను అదే జైలులో కొల్లిమర్ల ఉన్నప్పుడే ఉరితీశారు. అందుకు లెఫ్టిస్టులనూ, రైటిస్టులనూ కలిపి ఒకటిగా నిరసన కార్యక్రమం చేపట్టేట్లు చేయటంలో కొల్లిమర్ల కృతకృత్యులైనారు. పిల్లల చదువులూ, వివాహాలూ, తగినంత క్రమబద్ధమైన ఆదాయలేమి కారణంగా పూర్వీకుల నుంచి సంక్రమించిన ఆస్తులు కరిగిపోయాయి. ఆయన

## మాష్టారికి నివాళి



స్వర్గీయ శ్రీ కొల్లిమర్ల వేంకటేశ్వర్లు 'మాష్టారు'గారి శతజయంతి ఉత్సవం జరుపుకోవడం మిక్కిలి ముదావహం. ఆంధ్ర రాష్ట్రంలో ప్రప్రథమంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శాఖలు నెలకొల్పిన వారాయన. సంఘ సేవకులలో ప్రమాణులు శ్రీ కొల్లిమర్ల వెంకటేశ్వర్లు "మాష్టారు". ముఖ్యంగా గుంటూరు, కృష్ణాజిల్లాలలో విశేషకృషి జరిపి ఎన్నో సంఘ శాఖలను స్థాపించి, ఎందరినో స్వయంసేవకులను దేశ సేవకందించారు. శ్రీ నీలకంఠ మార్తాండ దేశపాండే (నెల్లూరు), దత్తాత్రేయ దండోపంత్ బందిష్టే (తెనాలి), వినాయక విశ్వనాథ పింగ్లే (విజయవాడ), గోపాలరావు మారుతిరావు ఠాకూర్ (బందరు), శ్రీపాద గజానన సహస్రభోజుని (ఏలూరి), వినాయక్ లక్ష్మణ దేశముఖ్ (రాజమండ్రి) విశేషంగా సంఘసేవ చేసారు. 'జాగృతి' స్థాపన తొలినాళ్లలో "మాష్టారు" ఎంతో సేవ చేశారు. భండారు సదాశివరావు, ముదిగొండ శివప్రసాద్, తూములూరి లక్ష్మీనారాయణ, కందర్ప రామచంద్రరావు, పొన్నాల రామచంద్రమూర్తి, పమిడిముక్కల వేంకటరామయ్య, మన్నవ గిరిధరరావులతోబాటు శ్రీ కొల్లిమర్ల "మాష్టారు" తమ సేవలందించారు.

దేశభక్తి, త్యాగనిరతి, సంఘసేవ, నిస్వార్థకృషి "మాష్టారి" ముఖ్య లక్షణాలు.

జూపూడి యజ్ఞనారాయణ, బోను వేంకటేశ్వరరావు "మాష్టారు"గారలు సహాధ్యాయులు. అట్టి మహానుభావులు "మాష్టారి" శతజయంతి సందర్భంగా ఆ మహనీయులకిదే మా శ్రద్ధాంజలి.

– బుద్ధవరపు వేంకటరత్నం
వ్యవస్థాపక సంపాదకులు, జాగృతి

బాధ్యతలు తీరేనాటికి గుంటూరులో స్వగృహమూ, కొల్లిమర్లలో భూమీ అమ్ముకుని సరూర్ నగర్, హైదరాబాదులో ఒక ఫ్లాట్ కొనుక్కోగలిగారు.

చిన్నమ్మాయి వివాహం కూడా అయిన తరువాత, వారి మకాం భాగ్యనగరానికి మారింది. బీజేపీ ఏర్పడిన తరువాత జనసందేశ్ పత్రిక ఆఫీసు హైదరాబాదుకు మారటం దానికి కారణం! అక్కడి నుండి కూడా తన కార్యక్షేత్రానికి (అనంతపూర్ జిల్లా) తరచు ప్రయాణాలు చేస్తుండేవారు. వయసు మీద పడిన తరువాత, ఒక ప్రమాదంలో కొంచెం గాయ పడటం కారణంగానూ ఆయన పర్యటనలు కాస్త తగ్గాయి. జనసందేశ్ పని మాత్రం చూస్తుండే వారు.

ఒక ప్రమాదంలో వారి కోడలు మరణించింది. అనంతపురం జిల్లా పర్యటన సమయంలో ప్రమాదం జరిగి మెడ కండరాలు దెబ్బతిన్నాయి. కాస్త వెనక్కు చూడాలంటే మొత్తం మనిషే తిరగ వలసి వచ్చేది. ఇన్ని సమస్యల మధ్య కూడా ఎప్పుడూ తన బాధలు తాను నిర్వహిస్తున్న బాధ్యతల మీద ప్రభావం చూపనీయ లేదు. ఎప్పుడూ సిటీ బస్‌లోనే ప్రయాణిస్తూ ఉండేవారు. ఆయన గౌరవవేతనం పెంచాలనే ప్రతిపాదనను, మరింత సుఖవంతంగా ప్రయాణించ మనే అభ్యర్థనను సున్నితంగా తోసి పుచ్చేవారు అని పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేసిన వ్యక్తులు చెప్పేవారు. వెంకటేశ్వర్లు మృదుస్వభావి, మృదు భాషీ కూడా! కానీ తాను జాగృతి వారపత్రికకు రాయ దలుచుకున్న కాలమ్ కోసం ఆయన ఎన్నుకున్న పేరు – కచటతపలు! తెలుగుభాష వాటికి పరుషాలని పేరు!! సూటిగా, స్పష్టంగా తాను చెప్పదలుచుకున్న విషయాలు అవి పరుషంగా ఉన్నప్పటికీ, దేశ హితం కోసమైతే నిర్ద్వంద్వంగా చెపుతానని ఆయన తన శీర్షిక ద్వారా చెప్పకనే చెప్పారేమో!

చివరగా ఒక విషయం. కొల్లిమర్ల చరమదశలో వారి పెద్దమ్మాయి, శ్రీమతి రంగనాయకమ్మ వారి మోక్షాసక్తిని గుర్చి ప్రశ్నిస్తే–నేను మళ్లీ భారతదేశం లోనే జన్మించి భరతమాత సేవకుడిగా ఉంటాను, మోక్షగామిని కాదలుచుకోవటం లేదు అన్నారట!!

బహుశః చివరి శ్వాస వరకూ ఆయన మనసులో ఉన్న మాటలు అవేనేమో!!

**(7వ తేదీన గుంటూరులో ఉత్సవం సందర్భంగా..)**




**మునిపల్లె వేంకటకృష్ణమోహన్**

**శత జయంతి ఉత్సవ సమితి కార్యదర్శి**



# చినుకు కోసం ఎదురుచూస్తున్న కవి




‘ఇప్పటికీ చినుకు పడలేదు/ మా ఇంటికి ఎదురుగా ఉన్న చెట్టేమో కొట్టేశారు/ కారణం అదేనా?’ ఇది 59వ జ్ఞానపీఠ్ అవార్డుకు ఎంపికైన వినోద్‌కుమార్ శుక్లా కవితలలో ఒకటి. ఆయన కవితా శైలి, తాత్త్వికతను అర్థం చేసుకోవాలంటే దీనికి కొనసాగింపుగా ఉండే పంక్తులు కూడా గమనించాలి. ‘ఓ ఆదివాసుల్లారా! వృక్షాలు మిమ్మల్ని వీడలేదు/ మీకు మీరై అడవినీ వీడి వెళ్లలేదు కూడా/ ఈ ఏడాది నగర వీధులలో నడచిపోతున్న గుంపులని చూశాను/ వాళ్లతో వాడిపోయిన పసివాళ్లని చూశాను/ వనాలు లేని వనవాసులు/ అదే కారణమా?’ చెట్టు మీద వర్షం మీద ప్రేమ ఉన్న కవి శుక్లా అనిపిస్తుంది. వర్తమానంలోని ఒక పెను విషాద పరిణామాన్ని తన కవితలో దర్శింపచేశారాయన.

‘ఈ జీవితంలో నేను చాలా చూశాను. ఇంకా ఎంతో విన్నాను. మరెంతో అనుభూతి చెందాను. కానీ చాలా తక్కువే రాయగలిగాను’.. శుక్లా గతంలో ఒక ముఖాముఖీలో అన్నమాట ఇది. భారతదేశంలోనే ఆ అత్యున్నత సాహిత్య పురస్కారానికి శుక్లాను ఎంపిక చేసినట్టు భారతీయ జ్ఞానపీఠ్ కమిటీ మార్చి 22న ప్రకటించింది. శుక్లా రచనా శైలిలో కనిపించే నిరాడంబరత, ఉద్విగ్నతలు గొప్పగా ఉంటాయని జ్ఞానపీఠ్ కమిటీ వ్యాఖ్యానించింది. కథకునిగా, నవలాకర్తగా, కవిగా ఆయనకు హిందీ సాహిత్యంలో ప్రత్యేక స్థానం ఉంది. ఈ పురస్కారం అందుకోబోతున్న 12వ హిందీ రచయిత శుక్లా. చత్తీస్‌గఢ్ నుంచి జ్ఞానపీఠ్ అందుకుంటున్న మొదటి రచయిత కూడా. తాను చూసిన జీవితంలో, విన్నదానిలో రాయవలసినది ఎంతో ఉందని, తాను కన్నుమూసేలోగా అదంతా రాయడానికే ప్రయత్నిస్తానని 88 ఏళ్ల శుక్లా చెబుతున్నారు. జీవితం తాను ఊహించనంత వేగంగా మారిపోతోందని, అంత వేగంతో తాను రాయగలనా అని మాత్రం అనిపిస్తూ ఉంటుందని, అదే తనను ఒక సందిగ్ధంలోకి నెడుతున్నదని ఆయనే చెప్పుకున్నారు. ఆయన 1937లో పుట్టారు. తల్లి బెంగాలీ సాహిత్య అభిమాని. మంచి పాఠకురాలు. శుక్లా 20 ఏట ప్రముఖ హిందీ కవి గజానన్ మాధవ్ ముక్తిబోధ్ ఆయన గ్రామానికి (రాజనందన్‌గావ్) వచ్చారు. అప్పటికే తాను రాసిన కొన్ని కవితలను ఆ ప్రముఖునిగా చూపారు శుక్లా. అప్పటి నుంచి వాటిని పత్రికలకు పంపించడం ఆరంభించారు.

శుక్లా సర్రియలిస్ట్ శైలికి ప్రసిద్ధి చెందారు. కొన్ని రచనలలో మ్యాజిక్ రియలిజం స్పర్శ కూడా ఉంటుంది.

ఐదు దశాబ్దాల శుక్లా సాహితీ ప్రస్థానంలో ఎన్నో రచనలు ఉన్నాయి. ‘లఘభగ్ జై హింద్’ ఆయన తొలి కవితా సంకలనం. అది 1971లో వెలువడింది. ‘నౌకర్ కీ కమీజ్’, ఖిలేగా తొ దేఖేగా’, ‘దీవార్ మే ఏక్ ఖిడ్కి’ ఆయనకు మంచి పేరు తెచ్చిన నవలలు. దీవార్ మే ఏక్ ఖిడ్కి (గోడలో ఒక కిటికీ నివాసం ఉంది) కథా సంకలనానికి 1999లో కేంద్ర సాహిత్యం అకాడమి పురస్కారం లభించింది. ‘పేడ్ పర్ కమ్రా’, ‘మహా విద్యాలయ’ కథా సంకలనాలు ఆయనకు ప్రత్యేక స్థానం తెచ్చి పెట్టాయి. కవిగా, ‘వో ఆద్మీ చలే గయా నయా గరమ్ కోర్ట్ పెహెన్ కర్’, ఆకాశ్ ధర్తీ కో ఖటక్త హై’, కవితా సే లంబీ కవిత’ హిందీ కవిత్వంలో విశిష్ట స్థానం కలిగి ఉన్నాయి. ఆయన బాల సాహిత్యం కూడా అందించారు. ★

# ధార్మిక నిలయం దక్షిణాపథం




ప్రసంగిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**భా**రత్ ఎప్పుడూ ఎలాంటి దండయాత్రల వల్ల ఓడిపోలేదని, ఎప్పుడూ తన ధార్మిక వారసత్వాన్ని నిలబెట్టుకుంటూనే ఉందని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. ఇతిహాస సంకలన సమితి తెలంగాణ ఆధ్వర్యంలో హైదరాబాద్ వేదికగా Dakshinapatha through the ages-glory of BHARATHపై మూడు రోజుల పాటు రాజేంద్ర నగర్‌లోని TSCABలో మార్చి 15న జాతీయ సదస్సు ప్రారంభమైంది. ఈ సందర్భంగా ముసునూరి నాయకులపై రచించిన పుస్తకాన్ని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ… హైదరాబాద్ కేంద్రంగా దక్షిణాపథ సమావేశం జరగడం సముచితంగా ఉందన్నారు. ఎందుకంటే ఇక్కడ సాంస్కృతిక సంగమంతో పాటు గొప్ప నిర్మాణ శైలి కూడా సమృద్ధిగా ఉందన్నారు. భారత్ ముఖ్యంగా దక్షిణాపథం ఎల్లప్పుడూ ధర్మం, జ్ఞానం, ఆధ్యాత్మికతకు నిలయంగా ఉందన్నారు. దక్షిణాపథ నాగరికత గురించి ఎక్కువగా హంపి, విజయనగరం, వరంగల్ ప్రదేశాలలో శాసనాలలో లిఖించి ఉందని అన్నారు.

భారతదేశ చరిత్రను, వారసత్వాన్ని సమకాలీనంగా అర్థం చేసుకోవడానికి దేశీయ జ్ఞాన వ్యవస్థలు, మౌఖిక చరిత్రలు, నాణేల శాస్త్రం, రాతప్రతులను అధ్యయనం చేయాలని గవర్నర్ సూచించారు. కాంచీపురం, రామప్పకి చెందిన కళాత్మకత, ఆధ్యాత్మిక వైభవం గొప్ప వారసత్వానికి సజీవ ఉదాహరణలుగా నిలుస్తాయన్నారు. దక్షిణాపథంలోని ప్రాంతాలు చాలా గొప్ప గొప్ప ఆధ్యాత్మిక సంప్రదాయాలకు నిలయాలుగా నిలుస్తాయన్నారు.

దక్షిణాపథంలో గొప్ప మహిళలు, రాణులు, కవయిత్రులు, కళాకారులు, అక్క మహాదేవి వంటి ఆధ్యాత్మిక మహిళలు కూడా ఉన్నారని గవర్నర్ అన్నారు. దక్షణాపథం ప్రపంచ వాణిజ్య మార్గంతో, రోమ్, ఆఫ్రికా, యూరప్‌లతో అనుసంధానించి ఉందన్నారు. అంతర్జాతీయ సంబంధాల కారణంగా దక్షిణాపథం గొప్పతనం విశ్వవ్యాప్తమైందని వివరించారు. తాను త్రిపుర ప్రాంతం నుంచి గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తించడానికి ఇక్కడికి వచ్చినప్పుడు తనకు రామప్ప గురించి తెలియదన్నారు. అదే విధంగా అసోం వెలుపలి ప్రజలకు లచిత్ బడ్‌ఫుకాన్ గురించి తెలియదన్నారు. ఎప్పుడూ పానిపట్టు యుద్ధాలలో ఎలా ఓడిపోయామో మాత్రమే అధ్యయనం చేశామని, అంతేకానీ.. భారత్ తన ఆధ్యాత్మిక వారసత్వం, పరాక్రమ వీరుల ప్రతిఘటన ద్వారా ఎలా గెలిచిందో ఎప్పుడూ అధ్యయనం చేయలేదని, ఆ కోణంలో చరిత్రను అర్థం చేసుకోలేకపోయామన్నారు. ఆత్మగౌరవం లేకుండా ఏ జాతి కూడా ఆత్మనిర్భర్ కాలేదని గవర్నర్ పేర్కొన్నారు.

అంతకు ముందు ఇతిహాస సంకలన సమితి తెలంగాణ ప్రాంత అధ్యక్షుడు ఆచార్య కిషన్‌రావు అతిథులకు స్వాగతం పలికారు. దక్షిణాపథ సెమినార్ అంశాలను పరిచయం చేశారు. తాము దక్షిణాపథంలోని రాజ్యాలు, రాజవంశాలను, దేశ వైభవం, రాజకీయాలు, సంస్కృతి, కళలు, సనాతన ఆధ్యాత్మిక వైభవానికి ఎలా సహకారం అందిస్తుందో పరిశోధనలు చేస్తున్నామని వివరించారు.

ఏపీ ప్రభుత్వ మాజీ సీఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. మునుపటి సంవత్సరాలలో చరిత్ర బోధనతో పోలిస్తే.. నేటి కాలంలో సాధారణ పౌరులు, వ్యక్తులు, ఐటీ నిపుణులు, అనేక ఇతర ఔత్సాహికులు చరిత్రపై ఉత్సాహంగా రాస్తున్నారని, దీని ఫలితంగా దేశ వ్యాప్తంగా చరిత్రపై సమృద్ధిగా రచనలు వస్తున్నాయని అన్నారు. మరిచిపోయిన చరిత్రను ప్రజలకు గుర్తు చేయడానికి అనేక చారిత్రక సినిమాలు వస్తున్నాయని, సినిమాలు కూడా తమ వంతు పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. దురదృష్టవశాత్తు కొత్తగా పరిశోధనను చేయకుండా, తమ సొంత మూసలోనే కొందరు ఇరుక్కుపోవడం బాధాకరమన్నారు. మనకు సంబంధించిన అత్యంత పురాతన చరిత్ర నేడు సరికొత్తగా ఆవిష్కృతం అవుతోందని, అయితే నేటి చరిత్ర వివాదాస్పదంగా ఉందన్నారు. మరోవైపు విద్యావేత్తలు ముఖ్యంగా జాతీయ విద్యా విధానం (NEP)లో భాగంగా అనేక ఆసక్తికర రంగాలను అన్వేషించే మార్గాలను చూపిస్తున్నారన్నారు.

జస్టిస్ ఎల్. నరసింహా రెడ్డి మాట్లాడుతూ… నిజమైన హీరోలకి సంబంధించిన చరిత్రను మనం నేర్చుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. లచిత్ బోర్ఫుకాన్, రాణి దుర్గావతి వంటి నిజమైన హీరోల చరిత్రను అధ్యయనం చేయడం లేదన్నారు. భారత స్వాతంత్ర్యోద్యమం విషయంలోనూ ఇటీవల అనేక వెర్షన్లు వస్తున్నాయన్నారు. వక్రీకరించిన చరిత్రలు మనల్ని ఎంతో కలవరపరుస్తున్నాయని, అనేక సందేహాలకు కూడా గురి చేస్తున్నాయని అన్నారు. ఇక.. దక్షిణాపథంలో విజయనగరం వంటి అద్భుత రాజ్యాలు వర్ధిల్లాయన్నారు. రామప్ప ఆలయ నిర్మాణంలో ఉపయోగించిన సాంకేతికత, దానిని ఎలా నిర్మించారో ఇప్పటికీ తెలియదని. అదే విధంగా దక్షిణాపథంలోని మన సాహిత్యం, కళలు, వాస్తుశిల్ప వైభవం ఇంకా తెలియదని, వీటిని తెలుసుకోవాలని సూచించారు.

ఏబీఐఎస్‌వై (అఖిల భారతీయ ఇతిహాస సంకలన సమితి యోజన) జాతీయ నిర్వాహక కార్యదర్శి బాల ముకుంద్ పాండే ఇతిహాస సంకలన సమితి ప్రణాళికను పరిచయం చేశారు. చరిత్ర అవిచ్ఛిన్నమైనదని, అది ఢిల్లీ కేంద్రీకృతంగా ఉండకూడదన్నారు. అంతేగాక ప్రాచీన, మధ్యయుగ, ఆధునిక వంటి కృత్రిమ విభజనలు కూడా ఉండకూడదన్నారు. నిజమైన చరిత్రలో గ్రామాలు, అడవులు, గ్రామీణ ప్రాంతాల క్లుప్త చరిత్ర, స్థానిక సంప్రదాయాలను పొందుపరచడం సహా సాహిత్యం, పూర్వకాలపు సామగ్రిని అధ్యయనం చేయడం, పరిశోధించడం చాలా ముఖ్యమని తెలిపారు. కేవలం రాజకీయమే కాకుండా, దేశ సామాజిక, సాంస్కృతిక చరిత్రలను కూడా వివరంగా అధ్యయనం చేయాలని, తద్వారా యువతరం మన నిజమైన చరిత్ర తెలుసుకుని గర్వపడుతుందని అన్నారు.

– వి. నరసింహం

# SURYA FOUNDATION

B-3/330, Paschim Vihar, New Delhi - 110063, Tel. : 011-25251588, 25253681
Email : interview@suryafoundation.org Website : www.suryafoundation.org

**Surya Foundation is a well-known organization working for the development and training of the youth. Its main objective is to train bright, passionate and determined youth willing to shoulder responsibilities and work for the society. Candidates brought up in Sangh Sanskars, physically fit, interested in social work will be called for interview in the following categories :-**

After being selected in the interview, the necessary training will be provided. After that, one year On Job Training (OJT) will be given in the service activities conducted by Surya Foundation.

| S.No. | Categories | Qualification | Remarks |
|---|---|---|---|
| 1 | **MSW** (Ideal village Project) Master of Social Work | MSW Degree from Recognised University | Candidates from Andhra Pradesh, Karnataka, Telangana & Gujarat will be preferred |
| 2 | **Social Media Deptt** | Bachelor / Masters Degree in Mass Communication | |
| 3 | **Agriculture & Dairy development project** | B.Sc. (Agri.) / M.Sc. (Agri)/ B.Tech (Dairy) / M.Tech (Dairy) | Experience in Agriculture and Dairy Farming |
| 4 | **Commerce Graduates** | B.Com / M.Com Should have minimum two years experience in Accounts | Freshers may also apply |
| 5 | **Skill Development Projects** | ITI / Diploma Holder Experience in Electrical/Electronic repairs/Plumbing Carpentry | |
| 6 | **Video Editor** | Diploma in Multi-Media (Minimum two years experience) | Fresher may also apply |
| 7 | **PTI** | B.P. Ed. / M.P.Ed. | Participants in Republic Day Parade / NCC 'C' Certificate preferred |
| 8 | **Special Duties** | Post Graduate / Graduate (in any discipline) | |

**Salary will be determined during the interview.**

Application can be submitted in Hindi or English along with a detailed bio-data. In your detailed application please mention if you have attended any camp such as NCC / NSS / Sangh Shiksha Varg / Prathamik Shiksha Varg / Sheet Shivir / PDC etc. Specify the details if the candidate has association with Seva Bharti / Vidya Bharti / Vanvasi Kalyan Ashram / Sangh. If there is anyone familiar in the Surya family, Please mention their name and department. Enclose the photocopy of the mark sheet along with the application.

**Please send your CV / application along with detailed resume to the following address or by email.**

B-3/330, Paschim Vihar, New Delhi - 110063 | Email : interview@suryafoundation.org

**Last Date of Application - 31 May 2025**

# ధరాతలం మీద దాశరథి అడుగుజాడ



శ్రీ మహావిష్ణువు ఏడవ అవతారం శ్రీరాముడు. ఆయన గాథ రామాయణం, ఆదికావ్యం. రామాయణం భారతావనికే పరిమితం కాలేదు. కొన్ని మార్పులతో విశ్వవ్యాప్తమైంది. మూడు వందల రామాయణాలు విశ్వవ్యాప్తంగా ప్రాచుర్యంలో ఉన్నాయని అందరూ చెబుతున్న మాట. కానీ ఆ వాదాన్ని తోసిపుచ్చుతూ దాదాపు 2000 రామాయణాలు ఉన్నాయని గ్లోబల్ ఎన్‌సైక్లోపీడియా ఆఫ్ రామాయణ సంస్థ అంచనా వేస్తున్నది. అయోధ్య రిసెర్చ్ ఇనిస్టిట్యూట్‌లో అంతర్భాగమది. 2021లో యోగి ఆదిత్యనాథ్ ఆరంభించారు. ప్రపంచంలో రామకథ ఎక్కడ ఏ రూపంలో ఉన్నా సేకరించే పని ఈ సంస్థ చేస్తున్నది. భారతీయమైన విలువలకు మూలం ఈ కావ్యమే.

ప్రతి మహాకావ్యం పుట్టుక వెనుక గొప్ప గాథ వినిపిస్తుంది. రామాయణ ఆవిర్భావం వెనుక కూడా చక్కని గాథలు వినిపిస్తాయి. మొదట ఈ కథను పార్వతీదేవికి శివుడు వినిపించాడనీ, అమ్మవారితో పాటు ఎందరో ఆ కథ విన్నారనీ ప్రతీతి. మూడున్నర లక్షల శ్లోకాల ఈ కావ్యాన్నే మహా రామాయణం అంటారు. పరాత్పరుడు భగవాన్ రాముడి గురించి ఇందులో పార్వతికి శివుడు తెలియచేస్తాడు. ఇదంతా సంభాషణల రూపంలో ఉంటుంది. వాల్మీకి మహర్షి కంటే ముందే రామకథను 'హనుమన్నాటకం' పేరుతో మారుతి ఒక మహా శిల మీద రాశాడని, కానీ వాల్మీకి ఎదుటే దానిని సాగరంలోకి నెట్టివేశాడని మరొక గాథ. ఎన్ని రామాయణాలు వచ్చినా అవన్నీ వేదయుగం తరువాత రచించినవే. వాటిలో వాల్మీకానిదే అగ్రస్థానం. అదే ప్రామాణికం. ఎందుకంటే రామాయణ గాథలోని కొన్ని ఘట్టాలకు వాల్మీకి మహర్షి ప్రత్యక్ష సాక్షి అని నమ్ముతారు. 24,000 శ్లోకాల ఈ మహాకావ్యం తన సొంతమని వాల్మీకి కూడా చెప్పుకోలేదు. లోకోత్తర పురుషుడైన రామచంద్రుడి గాథకు అక్షరరూపం ఇవ్వవలసిందిగా నారద ముని తనకు సూచించారనే అంటాడాయన. వాల్మీకం తరువాత అంత ఖ్యాతి తెచ్చుకున్నది తులసీ రామాయణం. శ్రీరామ జననాన్ని అనేక విధాలుగా చిత్రించారని, లక్షలలో రామాయణాలు ఉన్నాయని తులసీదాస్ అభిప్రాయపడ్డారు (1:33:6). కాళిదాసు రఘువంశం కూడా రామాయణ గాథే.

నిజానికి మహర్షి ఆరు కాండలతోనే రామాయణం రచించారు. ఉత్తరకాండ తరువాత చేరినదని ప్రతీతి. బుద్ధుని కాలంలో చేరిన ఆ కాండతో అసలు కథకు సంబంధం లేదన్నదే ఎక్కువమంది అభిప్రాయం. బౌద్ధ మతస్థులు రాసుకున్న రామాయణం పేరు 'దశరథ జాతక'. ఇందులో తన మూడో భార్య నుంచి రక్షించడానికి దశరథుడే సీతారామ లక్ష్మణులను అడవులకు పంపుతాడు. సీతాపహరణ ఘట్టం అందులో లేకపోవడం మరొక విశేషం. 11వ శతాబ్దానికి చెందిన ఒక శిలాశాసనం మయన్మార్‌లో దొరికింది. మోన్ భాషలో ఉన్న ఆ శాసనం ప్రకారం బగాన్ వంశీకుడు రాజా క్యైయాన్‌జిత్త తనను తాను రాముని అవతారంగా ప్రకటించుకున్నాడు. గడచిన 2500 ఏళ్లలో రామాయణం దక్షిణ ఆసియా, ఆగ్నేయాసియాలలో విశేష ప్రాచుర్యం పొందింది. అన్నామి, బాలి, చైనీస్, ప్రాకృతం, సంథాలీస్ భాషలలోను కనిపిస్తుంది. పొరుగు దేశం చైనాలో ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క పేరుతో, కొన్ని మార్పులతో ఈ కావ్యం జన బాహుళ్యంలో ఉన్నది. అక్కడి దాయ్ సమాజం చదువుకునే రామాయణం పేరు 'లంగ్ కా సిప్ హో'. అలాగే 'తా లామ్మ' పేరుతో మరొక రామాయణం అక్కడే ప్రాచుర్యంలో ఉన్నది. 1980లో ప్రొఫెసర్ జీ జియాలిన్ వాల్మీకానికి చేసిన యథాతథ అనువాదం కూడా ప్రసిద్ధిలో ఉంది. నేపాల్ మహాకవి సిద్ధిదాస్ మహజు అమాత్య 'సిద్ధి రామాయణం' రాశాడు. ఇది సాంస్కృతిక పునరుజ్జీవనోద్యమ కాలంలో వెలువడింది. అక్కడే ఖాస్ భాషలో




ఇటలీ పురాతన కుడ్యచిత్రాలలో



మయన్మార్ రామాయణ పాత్రలు

మొదట ఈ కథను పార్వతిదేవికి శివుడు వినిపించాడనీ, అమ్మవారితో పాటు ఎందరో విన్నారనీ ప్రతీతి. మూడున్నర లక్షల శ్లోకాల ఈ కావ్యాన్నే మహా రామాయణం అంటారు. పరాత్పరుడు భగవాన్ రాముడి గురించి ఇందులో పార్వతికి శివుడు తెలియచేస్తాడు. వాల్మీకి మహర్షి కంటే ముందే రామకథను 'హనుమన్నాటకం' పేరుతో మారుతి ఒక మహా శిల మీద రాశాడని, కానీ వాల్మీకి ఎదుటే దానిని సాగరంలోకి నెట్టివేశాడని మరొక గాథ.


వాల్మీకి


తులసీదాస్



భానుభక్త రామాయణం అవతరించింది.


ప్రపంచంలో 300 రామాయణాలు ఉన్నాయన్న వాదనను చాలామంది అంగీకరించడం లేదు. ప్రఖ్యాత భాషా శాస్త్రవేత్త ఏకే రామానుజన్ కొన్నేళ్ల క్రితం రాసిన వ్యాసం 'త్రి హండ్రెడ్ రామాయణాస్: ఫైవ్ ఎగ్జాంపుల్స్ అండ్ త్రీ థాట్స్ ఆఫ్ ట్రాన్సిలేషన్' రామాయణాల సంఖ్య మీదనే వివాదం సృష్టించింది. ఒక్క సంస్కృత భాషలోనే 25 వరకు రామాయణాలు కనిపిస్తాయని ఆయనే చెప్పారు. ఆధ్యాత్మ రామాయణం, వాసిష్ఠ రామాయణం (ఇదే యోగ వాసిష్టం), లఘు యోగ వాసిష్ఠ రామాయణం, ఆనంద రామాయణం, ఆగస్త్య రామాయణం, అద్భుత రామాయణం సంస్కృతంలో వచ్చినవే. రామానుజన్ బెల్జియన్ మిషనరీ కామిల్లే బల్కే వాదన మీద ఆధారపడినట్టు కనిపిస్తుంది. ఆ మిషనరీ ప్రపంచ వ్యాప్తంగా 300 రామాయణాలు ఉన్నాయని తేల్చాడు.

**ప్రపంచం చదువుకుంటున్న రామాయణాల పేర్లు:**

1.వాల్మీకి రామాయణం 2.ఆధ్యాత్మ రామాయణం (బ్రహ్మాండ పురాణ భాగం) 3. ఆనంద రామాయణం, 4 అద్భుత రామాయణం, 5. రంగనాథ రామాయణం, 6. మొల్ల రామాయణం (ఈ తెలుగులో వెలువడినాయి. తెలుగులోనే 40 వరకు రామాయణాలు ఉన్నాయి) 7. రూయిపాద్క తేనపది రామాయణం (ఒరియా), 8. రామ్‌కెర్ (కంబోడియా), 9. రామ్‌కెర్తి–రాయంకర్ (కంబోడియా) 10. రామచరిత మానస్ (అవధ్), 11.ఇరామ్‌వత్‌రామ్ (కంబ, తమిళం), 12.జానకీ హరణ (సంస్కృతం, కుమారదాస), 13. మాలేరాజ్ కథ్వ (సింహళ), 14. కావ్యాదర్శ (కిన్రాస్ పున్స్ పా, టిబెట్), 15. కాకవిన్ రామాయణ (ఇండోనేసియా), 16. హికాయత్ సేరీరామ్ (మలేసియా), 17, రామావత్తు (మయన్మార్), 18. హొబుత్సుషు, తెరానో యాసునోరి, శాంబో ఎకోతాబా (జపనీస్), 19. రామ్‌జాతక (లావోస్), 20. భానుభక్త ఆచార్య రామాయణం (నేపాల్), 21. రామ్‌కియేన్ (థాయిలాండ్), 22. ఖోటానీ రామాయణ్ (తుర్కిస్తాన్), 23. జీవక్ జాతక (మంగోలియా), 24. మాషి రామాయణ (పర్షియా), 25. దాస్తాన్ ఎ రామ్ ఒ సితా (షేక్ సది), 26. దశరథ్ కథ, 27. రామకా వాకా (బాలి), 28. కాకావిన్ లేదా యోగేశ్వర్ రామాయణ (జావా, ఇందులో కవిత్వం శ్లోకాలు రాసే ఛందస్సులో ఉంది), 29.రామాయణ స్వర్ణద్వీప (సుమిత్ర). ఇంకా రఘువీర గద్యం (స్వామి దేశికన్). కొన్ని చోట్ల లభ్యమవుతున్న సమాచారం ప్రకారం ఈ రామాయణాలు కూడా ఉన్నాయి. మన దేశంలోనే రాజాజీ, ఆర్‌కె నారాయణ్ వంటివారు ఆంగ్లంలో రామాయణం రచించారు.

'మంత్ర రామాయణం' (రుగ్వేదం), 'సత్యోపాఖ్యానం', 'బృహత్ కోశలకాండ / బ్రహ్మ రామాయణం', 'లోమస రామాయణం', 'మంజుల రామాయణం', 'అగస్త్య రామాయణం', 'రామాయణ మహామాల','రామాయణ మణిరత్న', 'సౌహార్ద్ర రామాయణం', 'శౌర్య రామాయణం', 'చంద్ర రామాయణం', 'స్వాయంభువ రామాయణం', 'దేవ రామాయణం', 'శ్రావణ రామాయణం', 'దురంత రామాయణం', 'సుబ్రహమ రామాయణం', 'మయింద రామాయణం' వంటివి కూడా ఉన్నాయి. వీటి వివరాలు ఇంకాస్త వెలుగులోకి రావడం అవసరం. కశ్మీర్‌లో 19వ శతాబ్దంలో 'రామావతార చరిత' పేరుతో రామాయణం వెలువడింది. 'కంబ రామాయణం' తమిళనాట విశేష ప్రాచుర్యంలో ఉన్నది. ఉభయ కవిమిత్రుడు తిక్కన సోమయాజి 'నిర్వచనోత్తర రామాయణం' కూడా ఇప్పుడు గుర్తు చేసుకోవాలి. గోవా కవి కృష్ణదాస్ శర్మ 15వ శతాబ్దంలో రాసిన రామాయణ కావ్యం వ్రాతప్రతులు పోర్చుగల్‌లో ఉన్నాయి.

భారతీయ భాషలలో రామాయణాల పేర్లేమిటి? మొల్ల రామాయణం, (ఆత్కూరి మొల్ల) రంగనాథ రామాయణం (గోన బుద్ధారెడ్డి),


రామాయణ గాథలతో లావోస్ దారుశిల్పుల ప్రతిభ


అంకోర్‌వాట్ (కంబోడియా) ఆలయం మీద


రామకథతో ఫిలిప్పైన్స్ సింగ్ కిలీ నృత్యం

తులసీదాస్ రామాయణానికీ, అయోధ్యలో వివాదాస్పద కట్టడానికీ ఉన్న బంధం గురించి కూడా సంకురాత్రి చెప్పారు. 1526-28లో రామమందిరం పడగొట్టారు. ఆ శిథిలాల మీద బాబ్రీ మసీదు కట్టారు. అప్పుడు తులసీదాస్ (1511-1623) వయసు దాదాపు పదహారేళ్లు కావచ్చు. ఈ పరిణామాన్ని ఆ కాలంలోనే చారిత్రక, జాతీయతా దృక్పథంతో ఆయన పరిశీలించారు. అందుకే రామకథ అందరికీ తెలియాలనీ, సంస్కృతంలో ఉన్నది కాబట్టి ప్రాంతీయ భాషలోకి తీసుకురావాలని యోచించారనీ సంకురాత్రి విశ్లేషించారు.

శ్రీమద్రామాయణ కల్పవృక్షం (విశ్వనాథ) ప్రధానంగా చెబుతారు. సప్తఖండ రామాయణ (అస్సామీ, మాధవ కందాలి), కృత్తివాసి రామాయణం (బెంగాలీ, కృత్తిదాస్ ఓఝా), మైథిలీ భాష రామాయణం, రామేశ్వర చరిత్ మైథిలీ (బిహార్, చంద్ర ఝా, లాల్‌దాస్), తులసీ క్రత రామాయణం(గుజరాతీ, ప్రేమానంద స్వామి), కుముదేందు రామాయణం (కర్ణాటక, జైనులది), రామచంద్ర చరిత పురాణ (కర్ణాటక, నాగచంద్ర), రామచరితం (కేరళ, చీరమాన్), మాప్పిల్ల రామాయణం (కేరళలో ముస్లింలు ఆలపించే గీతాల రూపంలోని రామాయణం), భావర్త రామాయణం (మహారాష్ట్ర, సంత్ ఏక్‌నాథ్). సిక్కుల గురు గ్రంథ సాహెబాలో కూడా రామాయణ ప్రస్తావన ఉంది. పోథి రామాయణం 1776లో ఉర్దూలో వెలువడిన రామాయణం.

ఫిలిప్పీన్స్‌లో 'మహారాడియా లావన' పేరుతో రామాయణ గాథ ప్రఖ్యాతి గాంచింది. ఆ దేశంలో పేర్గాంచిన నృత్యం సింగ్‌కిల్‌కు ప్రేరణ రామాయణమనే చెబుతారు. రామాయణం జాడలు రష్యాలో కూడా ఉన్నాయి. అక్కడ స్థిరపడిన కల్మయిక్స్ అనే ఒక వర్గం మూలాలు మంగోలియాకు చెందినవి. ఆ ప్రాంతానికి చెందిన మార్‌స్టోన్ ఖాస్ గ్యాల్ అనే ఆయన రామాయణానికి 'శుభసీతారత్న నిధి' పేరుతో వ్యాఖ్యానం రాశాడు. అసలు కైక రష్యాకు చెందినదని కూడా వీరు వాదిస్తారు. ఇటలీలో రామాయణ దర్శనానికి వేరొక ప్రత్యేకత ఉంది. అక్కడ రోమ్ నాగరికతకు ముందు ఎట్రూస్కాన్స్ అనే వారు ఉండేవారు. వారు వదిలిన కుడ్యచిత్రాలలో రామాయణ పాత్రలు కనిపిస్తాయి. అక్కడే పురావస్తు శాఖ తవ్వకాలు జరిపినప్పుడు కొన్నిచోట్ల తోకలు ఉన్న సమూహం, ఒక స్త్రీ, ఒక పురుషుడు వెంట వస్తుండగా నడిచి వెళుతున్న ఒక పురుషుడి చిత్రం కనిపించాయి. పురుషుల భుజాల మీద విల్లంబులు ఉన్నాయి.

జైనం, బౌద్ధం కూడా రామాయణ గాథను ఆదరించాయి. జైనులలో రెండు శాఖలకు రెండు రామాయణాలు ఉన్నాయి. అవి శ్వేతాంబరుల రామాయణం, దిగంబర వర్గ రామాయణం. శ్వేతాంబరుల రామాయణం ప్రాకృతంలో ఉంది. బౌద్ధ వాఙ్మయంలో రామాయణం 'దశరథ జాతక' పేరుతో కనిపిస్తుంది. శ్రీరామచంద్రుడి వలెనే బుద్ధుడు కూడా ఇక్ష్వాకు వంశీకుడేనని ఇవి వాదిస్తాయి.

రామాయణం అంటే భారతీయులందరికీ కూడా బొడ్డుతాడు వంటిదని, కన్నతల్లి గర్భం నుంచి బయటపడిన తరువాత తల్లి భారతి ఒడిలో ఎలా బతకాలో అదే నేర్పుతుందని అంటారు గ్లోబల్ ఎన్‌సైక్లోపీడియా ఆఫ్ రామాయణ కన్వీనర్ బాలవెంకటేశ్వరరావు సంకురాత్రి (టైమ్స్ ఆఫ్ ఇండియా, నవంబర్ 21,2023). భారత్‌లో పుట్టినప్పటికీ వారు ఏ వర్గం నేపథ్యం వారైనప్పటికీ వారందరిని కలిపి ఉంచే అంతసూత్రం కూడా రామాయణమేనని ఆయన అన్నారు. రామాయణం కల్పిత కథ అనుకుంటే పొరపాటనీ, అది చరిత్ర అనీ, కావ్యాన్ని సమగ్రం చేయడానికి రచయితలు, కవులు సృజనాత్మక స్వేచ్ఛను ఉపయోగించుకున్నారనీ ఆయన చెప్పారు. రామాయణం అంటే పురాణం అనుకోవడం సరైన అవగాహన కాదని, అది ఇతిహాసం (చరిత్ర) అన్నారు. గోస్వామి తులసీదాస్ రామాయణానికీ, అయోధ్యలో వివాదాస్పద కట్టడానికీ ఉన్న బంధం గురించి కూడా సంకురాత్రి చెప్పారు. 1526-28లో రామమందిరం పడగొట్టారు. ఆ శిథిలాల మీద బాబ్రీ మసీదు కట్టారు. అప్పుడు తులసీదాస్ (1511-1623) వయసు దాదాపు పదహారేళ్లు కావచ్చు. ఈ పరిణామాన్ని ఆ కాలంలోనే చారిత్రక, జాతీయతా దృక్పథంతో ఆయన పరిశీలించారు. అందుకే రామకథ అందరికీ తెలియాలనీ, సంస్కృతంలో ఉన్నది కాబట్టి ప్రాంతీయ భాషలోకి తీసుకురావాలని యోచించారనీ సంకురాత్రి విశ్లేషించారు. తులసీదాస్ హిందీ మాండలీకాలలో ఒకటైన అవధీలో రామాయణం రాశారు. అదే 'రామచరిత మానస్'. తులసీదాస్ ఆలోచన వాస్తవికమైనదని, ప్రాంతీయ భాషలలో వచ్చిన రామాయణాలు రాముడి స్ఫూర్తిని సజీవంగా నిలిపి ఉంచాయని ఆయన చెప్పారు. ఎన్నో కళారూపాలు. మరెన్నో విశ్లేషణలు. టీకా తాత్పర్యాలు. రామాయణం మీద వచ్చిన విచార ధారకు అంతం లేదు.

వాల్మీకి రామాయణం/ఇతర రామాయణ గాథల మీద కొన్ని అంతర్జాతీయ సదస్సులు కూడా నిర్వహించారు. నరేంద్ర మోదీ బీజేపీ ప్రధాన కార్యదర్శిగా పని చేస్తున్నప్పుడు (1998) మారిషస్‌లో జరిగిన రామాయణ గోష్ఠికి హాజరయ్యారు. భారత జాతిని ఐక్యం చేయడంలో రామాయణం పాత్ర అనే అంశం మీద ప్రసంగించారు. సెప్టెంబర్ 21-23,2001లో ఉత్తర అమెరికాలోని నార్తరన్ ఇల్లినాయిస్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన సదస్సు అందులో ఒకటి. జనవరి 23-25, 2015లో బెంగళూరులో కూడా ఒక అంతర్జాతీయ సదస్సు జరిగింది. శ్రీరామ చరిత భవన్ మార్చి 21-23, 2024 తేదీలలో జైపూర్‌లో నిర్వహించింది. ఈ జూలైలో మలేసియా రాజధాని కౌలాలంపూర్‌లో జరగబోతున్నది.

*ఆ నో భద్రాః క్రతవో యన్తు విశ్వతో దబ్ధాసో అపరీతాస ఉద్భిదః।*
*దేవా నో యథా సదమిద్వృధే అసన్నప్రాయువో రక్షితారో దివేదివే॥*

(అన్ని దిక్కుల నుంచి ఉన్నత భావాలు నాలో ప్రవేశించుగాక: **ఋగ్వేదం**)

★


రామాయణ పాత్రలతో రష్యా కళాకారులు

ఏప్రిల్ 6 శ్రీరామనవమి



**అఖండ భారతావనికి నిత్య ఆరాధనీయుడు, ధర్మత్యాగాలను ఆచరించి చూపిన ఆదర్శమూర్తి రామచంద్రుడు. విళంబి నామ సంవత్సర ఉత్తరాయణం వసంత రుతువు, చైత్రమాస, శుక్లపక్ష నవమి, పునర్వసు నక్షత్ర యుక్త కర్కాటక లగ్నం అభిజిత్ లగ్నం (మధ్యాహ్నం 12 గంటలు) సాక్షాత్తు శ్రీమన్నారాయణుడు శ్రీరాముడిగా ఉదయించిన శుభసమయం. ఆనాడు శ్రీరామజయంతితో పాటు సీతారాముల కల్యాణం జరుపుకోవడం అనుశ్రుతంగా వస్తోంది. దానిని జగత్కల్యాణంగా హైందవ సమాజం సంభావిస్తోంది.**

జానకీరాములు పరిణయం లోకకల్యాణం. రామచంద్రుని జన్మదినం చైత్ర శుక్ల నవమి నాడే కల్యాణం జరిపించడం రుషిప్రోక్తం. వాల్మీకి మహర్షి శ్రీమద్రామాయణం 18వ సర్గలో శ్రీరామజననం, కల్యాణాలను ప్రస్తావన చేశారు. ఇతర దేవీదేవతల అవిర్భావ/అవతార దినాలలో జయంత్యుత్సవాలు పాటించడం సహజం. కానీ రామజన్మదినం నాటి కల్యాణం, మరునాడు పట్టాభిషేకం కాగా, ఒంటిమిట్టలో నవమి నాడు ఉత్సవాలు మొదలై చతుర్దశి నాడు కల్యాణోత్సం, ఆ మరునాడు రథోత్సవం నిర్వహిస్తారు. ఈ సందర్భంలోనే మహాకవి పోతనా మాత్యుని జయంతి జరుపుకోవడం విశేషం.

పాలకుని బట్టే పాలితులు–అనే నానుడికి నిలువెత్తు నిదర్శనం రామచంద్రుడు. ప్రజలు ఆయన

# జానకీరాముల పరిణయం – జగత్కల్యాణం

కల్యాణాన్ని వశిష్ఠ, వాల్మీకాది మహర్షులు దివ్య దృష్టితో ఏర్పరచిన సంప్రదాయంగా చెబుతారు. ఆ ఆదర్శ దంపతుల కల్యాణంతో పాటు కౌసల్య దశరథులను అర్చించడం మరో విశేషం. రఘు కులాన్వయానికి మూలపురుషుడు సూర్య భగవానుడి ఆరాధనతో ఈ ఉత్సవం ప్రారంభమవుతుంది. 'నేను రాముడనే. దశరథరాజు పుత్రుడైన రాఘవుడినే..' అని చాటాడు. అంతటి మాతృపితృభక్తి పరాయణుడు కనుకనే ఆయన కల్యాణం నాడు కౌసల్యా దశరథులనూ అర్చిస్తారు.

మర్యాదా పురుషోత్తముడు రాముడు ధర్మరక్షణకు, మానవులు పాటించవలసిన నీతినియమాల దర్శనకు, రాజ్యపాలనాది క్రమశిక్షణకు అవతరించి, మానవుడిగా, మానవోత్తముడిగా నిలిచాడు.

త్రేతాయుగం నుంచి ఈ యుగం వరకు ఎందరు చక్రవర్తులు,రాజులు, పాలకులు వచ్చినా ఆయననే మహానాయకుడిగా లోకం కీర్తిస్తోంది. ఎందరు పట్టాభిషిక్తులైనా ఆయన పట్టాభిషేకమే లోక ప్రసిద్ధం. ఎన్ని కావ్యాలు వచ్చినా రామాయణాన్నే మహా కావ్యంగా సంభావిస్తారు. శ్రీరాముడు అవతరించింది ఉత్తర భారతదేశం అయోధ్యలో అయినా, తెలుగు వారు ఆయనను సొంతం చేసుకున్నారు. 'పది కొంపలును లేని పల్లెనైనను రామభజన మందిర ముందు ఒరలు గాత' అని పెద్దలు పలికారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో లెక్కకు మిక్కిలిగా రామాలయాలు పూజలు అందుకుంటుండగా భద్రాచలం (తెలంగాణ), ఒంటిమిట్ట (ఆంధ్రప్రదేశ్)లో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా కల్యాణోత్సవాలు నిర్వహిస్తూ, స్వామి వారికి తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పిస్తున్నాయి. భద్రాచలంలో నవమినాడు




ధర్మపథాన్నే అనుసరించారు. రఘువంశ పాలకులు, పాలితులు అన్యోన్యతతో దేశం సుభిక్షంగా, సమస్త సిరిసంపదలతో తులతూగిందని చరిత్ర చెబుతోంది. జన వాక్యంతు కర్తవ్యం'... అన్నట్లు ప్రజాభిప్రాయాన్ని మన్నించాలనే సత్ సంప్రదాయం రామరాజ్యంలో కనిపించే కీలక అంశం. రాముడు సింహాసనం అధిష్టించే ముందు ప్రజామోదం కోరాడు. సింహాసనాన్ని వీడేటప్పుడూ ప్రజాజ్ఞను అభ్యర్థించాడు. రాజ్యం ప్రజలదని, తాను కేవలం వారి ప్రతినిధిననే భావించాడు. దానిని పరిపాలనలో ప్రతి క్షణం రుజువు చేస్తూ వచ్చాడు. ధర్మవిరుద్ధమైన అంశాలు పాలనలోకి జొరబడకుండా చూసుకుంటూ, పారదర్శకతకు పెద్ద పీట వేశాడు. పాలనా ప్రయోజనాలన్నీ పాలితులకే చెందాలని భావించాడు. అందుకు పటిష్టమైన పాలనా వ్యవస్థను నిర్మించాడు. తాను స్వయంగా శక్తిమంతుడే అయినా, పాలనా భారాన్ని ఇతర మంత్రులు, అధికారులకు అప్పగించాడు. ధర్మనిర్దేశకుడుగా వశిష్టుడిని గురుస్థానంలో నిలుపుకున్నాడు. అమాత్యులను, అధికారులను గౌరవించాడు. విరామ సమయాలలో శీలవృద్ధులతో సదాచారాల గురించి, వయోవృద్ధులతో సత్ సంప్రదాయాలను, జ్ఞానవృద్ధులతో వేదాం రహస్యాలను చర్చించి తెలుసుకొనేవాడట. ఒక్క మాటలో– రామరాజ్యం ధర్మరాజ్యంగా (రూల్ ఆఫ్ లా)గా విలసిల్లింది. ఆయన పాలన రీతి, నీతి ఆధునిక పాలనకు తారకమంత్రం.

రావణ వధానంతరం, స్వర్ణమయమైన లంక తన స్వాధీనమైన వేళ 'జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి' అంటూ ప్రవచించిన దేశభక్తుడు. ప్రకృతి శక్తులు సయితం రాక్షస శక్తుల ముందు మోకరిల్లిన వేళ, అల్పప్రాణులు వానరులను సమీకరించి సమతను స్థాపించిన కార్యదక్షుడు.

ఎంత పాడుకున్నా అంతులేని కావ్యం. ఎన్నిమార్లు విన్నా నవ్యాతి నవ్యం శ్రీమద్రామాయణ గాథ. రామభక్తి, రామభజన, రామస్మరణ ముక్తి దాయకాలు అన్న భక్త తులసీదాస్ 'భూమినంతటిని కాగితంగా, భువిపై వృక్షాలను కలాలుగా, సముద్రజలాలను సిరాగా చేసి రాసినా రామాయణం ఉన్నతి వర్ణన ఇంకా మిగిలే ఉంటుంది' అనడం ఆ మహాకావ్య పరమోన్నతికి చిరు ఉపమానం.



**డా॥ ఆరవల్లి జగన్నాథస్వామి**
వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్




# చీకటితెరలో పగటివేషం



అరిస్టాటిల్ చెప్పినట్లు మానవుడు సంఘజీవి. కష్టమొచ్చినా, సుఖమొచ్చినా ఒకే వర్గానికి చెందినవారందరూ ఒకచోట చేరడం సహజం. అలా చేరినప్పుడు ముఖ్యంగా పండుగలు, పబ్బాలప్పుడు ఆనందోత్సాహాలతో ఆటలు ఆడతారు. పాటలు పాడుకుంటారు. ఆయా సందర్భాల నుంచి పుట్టినవే నృత్యం, సంగీతం, సాహిత్యం, నాట్యం లాంటి కళలు. ఆదిమ మానవుని ఆటపాటల నుంచే (బాలే డ్యాన్స్) అన్ని కళలూ ఉత్పన్నమయ్యాయని ఆర్.జి.మౌల్టన్ సిద్ధాంతీకరించాడు. "పెళ్లి, కొడుకు పుట్టడం, ఆనందం, అభ్యుదయం, తదితర సందర్భాల్లో వినోదం కోసమని నృత్యం ఉద్భవించింది" అని భరతముని చెప్పాడు. పతంజలి మహాభాష్యంలో నటులు సకుటుంబంగా ప్రదర్శన ఇచ్చినట్టు తెలుస్తోంది. కాళిదాసు 'మాళవికాగ్నిమిత్రం' నాటకంలో "నాట్య" పదాన్ని ప్రయోగించాడు. నాట్యం ప్రదర్శన ప్రధానమైంది. కళాప్రియులు రసాస్వాదన చేస్తారు. కానీ పగటివేషం, బుడబుక్కలు, ఇతర ప్రదర్శన కళలు నానాటికీ చీకటి తెరలోకి వెళ్లిపోతున్నాయి. దీనిని అంతా గుర్తించాలి.

భారత–భాగవత–రామాయణ తదితర కావ్యాల్లోని ఘట్టాలను స్వీకరించి, వాటికి సంగీతాన్ని, నృత్యాన్ని జోడించి, నాటకంగా ప్రదర్శించే వారిని "నాట్యమేళ" అంటారు. భగవంతుని లీలలతో భగవదారాధనమే ప్రధానంగా ఉండేవి "భాగవతములు". వీటిని ప్రదర్శించేవారిని భాగవతులు అంటారు. అలాగే నాలుగు వీధుల కూడలిలో ప్రదర్శించిన వారిని వీధి భాగవతులు అని పిలుస్తారు. అలాంటివారిలో కూచిపూడి భాగవతులు ప్రసిద్ధులు. కూచిపూడి వారంతా బ్రాహ్మణులే కాని అర్వాచీన కాలంలో పిచ్చుక కుంట్లు, ఏనాదులు, గొల్లలు, మాలలు, తదితర సామాజిక వర్గాల వారు కూడా వీటిని ప్రదర్శించేవారు.

భామా కలాపం రచనకు మోక్షదృష్టో మరేదో ప్రేరేపించినప్పటికీ అది ఒక అపూర్వ కళాసృష్టి. ఆద్యంతమూ ప్రణయ కలహమాడే భర్తకు దూరమైన సత్యభామ ఆ విరహంతో చేసిన అభినయమే భామాకలాపం. ఒకరోజు సత్యభామ, శ్రీకృష్ణుడు మాట్లాడుకుంటూ ఉండగా ఇద్దరిలో ఎవరు ఎక్కువ అందంగా ఉంటారు అనే ప్రశ్న పుట్టుకొచ్చింది. ఆ సందర్భంగా సత్యభామ ముందూ వెనకా ఆలోచించకుండా నేనే ఎక్కువ అందగత్తెను అని గర్వంతో చెప్పింది. దాంతో కృష్ణుడికి కోపమొచ్చి అక్కడ్నుంచి వెళ్లిపోయాడు. తన తప్పు తెలుసుకున్న సత్యభామ విరహంతో విలపించింది. విరహం భరించలేక దూతను స్వామి సన్నిధికి రాయబారం పంపింది. అయితే దూత మాటతో కృష్ణుడు రాధా సమేతుడై రావడం సత్యభామలో మరోసారి అసూయకు దారి తీస్తుంది. ఇరువురు భామల కయ్యం మధ్య చివరకు కృష్ణుడు సత్యభామను మన్నించి, ఇద్దరితో సుఖంగా ఉంటాడు. ఇది భామా కలాపం కథ. భామా కలాపం ఆడిన స్త్రీలలో పెండ్యాల సత్యభామ, చిత్తజల్లు వైదేహి, పురుషుల్లో రావూరి కామయ్య, కొల్లూరి వెంకయ్య, పుల్లా పంతుల చలమన్న, తదితరులు సుప్రసిద్ధులు.

పోతకమూరు అన్నలు ఆరుగురు. వీరినే పోతకమూరు భాగవతులు అంటారు. వీరు నారాయణయ్య, ఔబళయ్య, అచ్యుతయ్య, అనంతయ్య, లక్ష్మయ్య, శ్రీచెన్నయ్య. వీరు నాట్యవినోదులు. ఈ ఆరుగురు అహోబిల క్షేత్రాన శ్రీయౌబలేశ్వరుని పటం చాటున నాట్యమాడేవారట. వీరిది కేవలం పూజా నృత్యం. సింహాచల క్షేత్రంలో సంకీర్తనాచార్యుడైన కృష్ణమాచార్యుల ఎదుట సింహాచలేశ్వరుడు బాలుడై ఆడేవాడట. పోతకమూరు అన్నలు అది విని సింహాచలానికి వచ్చి కృష్ణమాచార్యులను కలుసుకున్నారు. శ్రీ వేంకటేశ్వరస్వామి అన్నమయ్యతో "ఆడుచు పోతకమూరన్నలు జోల పాడగా నాడెల్ల పసిబిడ్డనైతి" అని అన్నమాచార్యుల చరిత్రలో ఉంది.

చైత్రమాసంలో జరిగే మరో దైవోత్సవం వసంతోత్సవం. వీటినే చైత్ర మాసోత్సవాలని కూడా అంటారు. ఇవి భారతదేశంలో చాలా కాలంగా ప్రచారంలో ఉన్నప్పటికీ రెడ్డి రాజుల కాలానికి వచ్చేసరికి వీటికి చాలా పేరు వచ్చింది. ముఖ్యంగా కుమారగిరిరెడ్డి కాలంలో చైత్ర మాసోత్సవాలు అత్యంత వైభవంగా జరిగేవి. ఇలా నిత్య వసంతోత్సవ ప్రియుడైన కారణంగా కుమారగిరి రెడ్డిని "వసంతరాయలు" అని పిలిచేవారు. ఆ ఉత్సవాల్లో వాడే కర్పూరాన్ని బట్టి ఈయనే కర్పూర వసంతరాయగా పేరొందారు.

సోమదేవుడు కథాసరిత్సాగరంలో (1063–1082) వసంతోత్సవాలను వివరించాడు. ఎక్కువగా తీగలు, పూలు, చెట్ల శోభను వర్ణించాడు. ఇక వసంతోత్సవ సమయంలో తోటల్లో విహారాలు, మధుపానం సేవించినవారు చేసే సరససల్లాపాలు ప్రధానమైనవి. అందుకనే కాలక్రమంలో వసంతోత్సవం కాస్త మదనోత్సవమైంది. వాత్స్యాయన కామసూత్రాల్లో "సువసంతక" అనే దేశీయ క్రీడ ప్రస్తావన ఉంది. ఇది జనసమూహానికి చెందిన ఉత్సవం అన్నమాట. దీన్ని చైత్ర శుద్ధ త్రయోదశినాడు మన్మథుడు తిరిగి ప్రాణం పోసుకున్న రోజున జరుపుకుంటారు. ఇదే

విషయాన్ని హేమాద్రి తన "వ్రతఖండ" లో పేర్కొన్నాడు.

వసంతోత్సవంలో నీరు పోతలాట, నృత్యాలు, పాటలు, పుష్పాపచయం, మధుపానం, చల్లుపోరు (జలకేళి) ఉండేవి. కుమారగిరి రెడ్డి వసంతోత్సవ కేళిలో "కస్తూరి కారేణు సమూహమే మేఘములు, హిమాంబులే వర్షాధారలును, కర్పూర ఖండములే వడగండ్లు"ను అయ్యేవట. ప్రతీ సంవత్సరం వసంతోత్సవానికని తగినంత కస్తూరి, కుంకుమ, ఘనసార, సంకుమద, హిమాంబు, కాలాగురు, గంధసార మొదలైన వాటిని ద్రవ్య భాండాగారాధ్యక్షుడు అవచి తిప్పయ్యసెట్టి సరఫరా చేసేవాడని హరవిలాసంలో ఉంది. పారిజాతాపహరణాన్ని బట్టి కృష్ణదేవరాయలకు

కృష్ణాజిల్లా వీరంకిలాకు దగ్గర ఉన్న గడ్డిపాడు పగటివేషగాళ్లకు ప్రసిద్ధి చెందింది. కాబట్టి వీళ్లను గడ్డిపాడు భాగవతులని పిలుస్తారు. గడ్డిపాడు భాగవతులు దాదాపు 64 పగటి వేషాలు వేసేవారు. వాటిలో దొర వేషం, బుడబుక్కల వేషం, పేకముక్కలతో గారడీ, ఇంద్రజాలం, గారడీ, అర్థనారీశ్వరుడు లాంటివి ఉన్నాయి. ప్రస్తుతం పగటివేషగాళ్లు వేషం కట్టడాన్ని పూర్తిగా మానుకున్నారు. ఇలాంటి ఎన్నో కళలు కనుమరుగైపోతున్నాయి, అంతరించపోతున్నాయి.





కూడా వసంతోత్సవం అంటే చాలా ఇష్టమని తెలుస్తోంది.

వసంతోత్సవం క్రీడ ప్రధానంగా జరుపుకునే వేడుక ఐనప్పటికీ అది లలిత కళాభివృద్ధికి కూడా తోడ్పడింది. ఈ ఉత్సవంలో నర్తకులు నృత్యం చేసేవారు. నటులు నాటకాలు ప్రదర్శించేవారు. గాయకులు పాటలు పాడేవారు. కళాకారులు ఏడాది పాటు చేసిన కృషికి వసంతోత్సవం ఒక ప్రముఖ వేదికగా అవతరించేది.

తంజావూరు నాయకరాజులతో రఘునాథ నాయకుని కాలంలో అనేక నాటకశాలలు ఉన్నాయని 'విజయ విలాసం' (చేమకూర వేంకటకవి) ద్వారా తెలుస్తోంది. పేరి సూరి అనే నటుడు వసుచరిత్రను "వసు మంగళ నాటకము" పేరిట మధుర మీనాక్షి ఉత్సవ సమయంలో ప్రదర్శించాడుట. విజయ రాఘవుడు అనేక యక్షగాన నాటకాలను రచించి, ప్రదర్శించిన వాగ్గేయకారుడు. క్షేత్రయ్య, విజయరాఘవుని ఆస్థానాన్ని దర్శించుకొని, అతడిపై పదములు చెప్పడం గమనార్హం. బొమ్మలాటను గురించి పండితారాధ్య చరిత్రలో

**"భారతాది కథల జీరమరుగుల**
**నా రంగ బొమ్మల నాడించువారు;**
**కదునద్భుతంబుగ గంబ సూత్రంబు**
**లడరంగ బొమ్మల నాడించువారు"** అని ఉంది.

చీర మరుగులతో భారతం, తదితర కథలను ప్రదర్శించే ఆట తోలు బొమ్మలాట. కంబ సూత్రాల ఆట కర్ర బొమ్మలాట. ఈ రెండింటిని ప్రదర్శించడంలో తెలుగువారే సుప్రసిద్ధులు. ఒక శాసనం ప్రకారం కడప మండలంలో కమలాపురానికి దగ్గర్లో ఉన్న చిడిపిరాల గ్రామవాసి చంద్రమయ్య, పెద్ద చిట్టయ్య మొదలైనవారు వీటిని ప్రదర్శించడంలో ప్రసిద్ధులు. రంగనాథ రామాయణం లాంటి ద్విపద రచనలను బొమ్మలాటకు ఉపయోగిస్తారు.

ఛాయా నాటక ప్రదర్శనం అనే మరో ప్రక్రియ ప్రచారంలోకి వచ్చింది. తోలు బొమ్మలాట(షేడో ప్లే)లో తోలుబొమ్మలు తెరను అంటిపెట్టుకొని ఉంటాయి. కాని దీంట్లో వ్యక్తులు కాని, జంతువులు కాని దీపానికీ తెల్లటి, సన్నటి తెరకు మధ్య తోలు బొమ్మలను నిలబెట్టి, వాటి నీడలు తెరపై పడేటట్లు చేస్తారు. కేవలం చేతి వేళ్లతో పెద్ద ఆకారాలను సృష్టించవచ్చు. హస్తాభినయం తెలిసిన వారికి ఇది చాలా సులభం.

కొరవంజి (సోది చెప్పడం) అనే పదాన్ని మొట్టమొదటిసారిగా వాడిన తెలుగుకవి అయ్యలరాజు రామభద్రుడు. చెంగల్వరాయ రచించిన "ఎరుకల కథలు"లో వారి ఆచార వ్యవహారాలు, ఆహార విహారాలు లాంటి వాటికి సంబంధించిన వివరాలు ఉన్నాయి.

కథానాయకుడు ఎరుకల వేషంలో కథానాయికను కలుసుకుంటాడు. ఆమె చేతి గీతలు పరీక్షిస్తాడు. త్వరలో ఆమెకు అనుకూలుడైన భర్త దొరుకుతాడని చెప్తాడు. ఇలాంటి వర్ణనలతో కూడిన ఈ కథలు సుఖాంతం అవుతాయి.

పాల్కురికి సోమనాథుడు పగటి వేషాలను గురించి వర్ణించాడు. పగటివేషగాళ్లు గంధర్వ, యక్ష, విద్యాధర, తదితరుల వేషాలు కట్టి, పాటలు పాడుతూ, ఆటలాడుతూ ఉండేవారని వివరించాడు. గుర్తు పట్టని విధంగా వేషాలు వెయ్యడం, చివరికి పట్టపగలు కూడా గుర్తుపట్ట వీలులేని విధంగా వేషం కట్టడం పగటివేషగాళ్ల ప్రత్యేకత. వీళ్లతో కొందరైతే పగటి వేషాలను ఓ వృత్తిగా చేపట్టారు. కృష్ణాజిల్లా వీరంకిలాకు దగ్గర ఉన్న గడ్డిపాడు పగటివేషగాళ్లకు ప్రసిద్ధి చెందింది. కాబట్టి వీళ్లను గడ్డిపాడు భాగవతులని పిలుస్తారు.

గడ్డిపాడు భాగవతులు దాదాపు 64 పగటి వేషాలు వేసేవారు. వాటిలో దొర వేషం, బుడబుక్కల వేషం, పేకముక్కలతో గారడీ, ఇంద్రజాలం, గారడీ, అర్థనారీశ్వరుడు లాంటివి ఉన్నాయి. ప్రస్తుతం పగటివేషగాళ్లు వేషం కట్టడాన్ని పూర్తిగా మానుకున్నారు. ఇలాంటి ఎన్నో కళలు కనుమరుగైపోతున్నాయి, అంతరించపోతున్నాయి.



**డా. కాశింశెట్టి సత్యనారాయణ**
**విశ్రాంత ఆచార్యుడు**

**మూలం:** పోణంగి శ్రీరామ అప్పారావు రచించిన తెలుగు నాటక వికాసము. పుటలు –100, 108, 147, 155, 157, 159 నుంచి 161.



# మత రిజర్వేషన్లు

## ఆర్‌ఎస్‌ఎస్ అఖిల భారత

**బెంగళూరులో మార్చి 21 నుంచి 23 వరకు ఆర్‌ఎస్‌ఎస్ అఖిల భారత ప్రతినిధి సభ జరిగింది. మీడియా ఊహించినట్టుగానే చాలా కీలకమైన విషయాలపై నిర్ణయాలు, తీర్మానాలు వెలువడినాయి. బాంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న అమానుష హింసపై ఆర్‌ఎస్‌ఎస్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. సంఘ శతాబ్ది నిర్వహణ, నియోజకవర్గాల పునర్విభజన, మాతృభాష, మత రిజర్వేషన్లు వంటి అంశాలను సభ చర్చించింది. ప్రపంచశాంతి, సౌభాగ్యాలకు ఐకమత్యంతో కూడిన హిందూ సమాజ నిర్మాణం అత్యవసరమని కూడా అఖిల భారత (ఆ.భా) ప్రతినిధి సభ తీర్మానించింది.**

### మతం ప్రాతిపదికగా రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధం

మతం ప్రాతిపదికగా రిజర్వేషన్లు ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధమని ఆర్‌ఎస్‌ఎస్ సర్‌కార్యవాహ దత్తాత్రేయ హొసబలే అన్నారు. బెంగుళూరులో మూడు రోజుల ఆర్‌ఎస్‌ఎస్ అఖిల భారత ప్రతినిధి సభ ముగింపు సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ "మతం ప్రాతిపదికగా రిజర్వేషన్లు సాధ్యం కాదు. అది ఒక మతంలో వెనుకబడిన తరగతులకు చెందినవారికి మాత్రమే సాధ్యమౌతుంది. బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం మతం ప్రాతిపదికగా రిజర్వేషన్లను ఆమోదించదు. ఎవరైనా అలాంటి పని చేస్తే అది రాజ్యాంగ రూపకర్తకు వ్యతిరేకంగా వెళ్లినట్టవుతుంది" అని అన్నారు.

### మరో పది వేలు పెరిగిన శాఖలు

ప్రస్తుతం భారతదేశం నలుమూలలా లక్షా పదిహేను వేల శాఖలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. నిత్య శాఖ రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్‌కు ఊపిరి. శాఖలను విస్తరింప చేయడం ఒక యజ్ఞంలా సంఘం స్వీకరిస్తుంది కూడా. హిందువుల మధ్య సాంఘిక ఏకాత్మత నిర్మాణానికి నిత్య శాఖా కార్యక్రమమే సరైన ప్రక్రియ అని సంస్థ ప్రగాఢంగా విశ్వసిస్తుంది. కొద్దిసేపు చరిత్రను, అందులోని పాఠాలను గమనించడం, కొద్దిసేపు శారీరక వ్యాయామాలతో శాఖలు జరుగుతూ ఉంటాయి. దాదాపు గంట సేపు సాగే ఈ కార్యక్రమం భారతమాతకు జై అన్న నినాదంతో ముగుస్తుంది. ఇది హిందువులలో సామాజిక దూరాన్ని తగ్గిస్తూ వస్తోంది. కాలం లేదా చరిత్ర రుజువు చేసింది కూడా అదే. సంఘ శతాబ్ది నేపథ్యంలో నిత్య శాఖల సంఖ్య 10,000 పెరిగింది. ఈ మేరకు నివేదికలు అందాయని ఆర్‌ఎస్‌ఎస్ సహసర్‌కార్యవాహ సీఆర్ ముకుంద బెంగళూరులో వెల్లడించారు. దేశంలో 51,710 స్థలాలలో 83,129 శాఖలు ప్రతిరోజు జరుగుతున్నాయి. వారానికోసారి జరిగే సాప్తాహిక్ మిలన్‌లు 38,989(గత సంవత్సరం కన్నా 5,188 పెరిగాయి.) నెలకొకసారి జరిగే సంఘమండలి 12,091 (గత సంవత్సరం కన్నా 1524 వృద్ధి.) శాఖలు, సాప్తాహిక్ మిలన్, సంఘమండలి అన్ని కలిపి 1,34,149.

మార్చి 21 నుంచి బెంగళూరులో మూడు రోజుల అఖిల భారత ప్రతినిధి సభకు వచ్చిన సభ్యులు శాఖల వివరాలు అందించారు.

గ్రామీణ ప్రాంతాలలో శాఖలను విస్తరింప చేసే కృషిలో ఆర్‌ఎస్‌ఎస్ నిమగ్నమై ఉంది. ఇటీవలి కాలంలో గ్రామీణ మండలాలలో శాఖల పట్ల ఆదరణ పెరుగుతున్నది. సంఘ పరిధిలో 58,939 మండలాలు ఉన్నాయి. ఇక్కడ 30,770 నిత్య శాఖలు జరుగుతున్నాయి. వీటి సంఖ్య గతం కంటే 3,050 పెరిగింది. సంఘ్‌లో చేరుతున్న వారి సంఖ్య కూడా ఇతోధికంగా పెరిగింది. గడచిన ఏడాది 2,22,962 మంది చేరారు. వీరిలో 1,63,000 మంది 14–25 మధ్య వయస్కులే. ఆన్‌లైన్ ద్వారా ఇచ్చిన జాయిన్ ఆర్‌ఎస్‌ఎస్ పిలుపును గురించి ముకుంద్ తెలియచేశారు. 2012 నుంచి సంస్థను 12,73,453 మంది సంప్రతించారని చెప్పారు. వీరంతా ఆర్‌ఎస్‌ఎస్ చేపడుతున్న వివిధ సామాజిక, సాంస్కృతిక, సేవా కార్యక్రమాలలో భాగస్థులు కావడానికి ముందుకు వచ్చినవారే. 46,000 మంది మహిళలు కూడా సంఘ్‌ను సంప్రతించారు. వీరిని సంఘ పరివార్‌లోని వివిధ సంస్థలకు పరిచయం చేశారు. ఆర్‌ఎస్‌ఎస్ పురుషులకు మాత్రమే ప్రవేశం కల్పిస్తుంది. రాష్ట్రీయ సేవా సమితి మహిళల కోసం ఉద్దేశించినది. దుర్గా వాహిని, మైత్రి శక్తి విశ్వహిందూ పరిషత్ అనుబంధ సంస్థలు. ఇవన్నీ సంఘ పరివార్‌లో భాగస్వాములు.

ఇటీవల దివంగతులైన సంఘ ప్రముఖులకే కాకుండా, వివిధ రంగాలలో ఇతోధిక సేవలు అందించి కీర్తిశేషులైన లబ్ధ ప్రతిష్టులకు ప్రతినిధి సభ నివాళి ఘటించింది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, విదేశాంగ వ్యవహారాల మాజీ మంత్రి ఎస్‌ఎం కృష్ణ, సినీ దర్శకుడు శ్యామ్ బెనెగల్, ఆర్థికవేత్త వివేక్ దేవ్‌రాయ్, దేవేంద్ర ప్రధాన్ (కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తండ్రి), దక్షిణ మధ్య క్షేత్ర పూర్వ క్షేత్ర సంఘచాలక్ పర్వతరావు వారిలో ఉన్నారు.

### బాధ్యతల్లో మార్పు

ఇప్పటివరకు మన దక్షిణ మధ్య (కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ) క్షేత్రానికి క్షేత్ర ప్రచారక్‌గా పనిచేసిన సుధీర్, అఖిల భారత సహ బౌద్ధిక్ ప్రముఖ్‌గా, సహక్షేత్ర ప్రచారక్‌గా ఉన్న భరత్‌కుమార్ క్షేత్ర ప్రచారక్‌గా అ.భా.ప్రతినిధి సభలో నియుక్తి అయ్యారు.

# రాజ్యాంగ విరుద్ధం

## ప్రతినిధి సభ హెచ్చరిక

- సంఘ శతాబ్ది సంకల్పం
- కార్యాచరణపై చర్చ
- బాంగ్లా హిందువులకు సంఘీభావం
- నియోజకవర్గాల పునర్విభజనపై విపక్షాల వైఖరి సరికాదు
- మాతృభాషను గౌరవించాలి

### ఏడాదిపాటు శతాబ్ది కార్యక్రమాలు

**విజయదశమినాడు సర్‌సంఘచాలక్ ప్రసంగం**

ఆర్ఎస్ఎస్ శతాబ్దిని పురస్కరించుకొని ఏడాది పాటు జరిగే కార్యక్రమాల్లో ప్రధానంగా అక్టోబర్ 2న విజయదశమినాడు సర్‌సంఘ్‌చాలక్ స్వయం సేవకులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమంతో పాటుగా మొత్తం లక్ష శాఖలు లక్ష్యంగా ప్రతి మండలంలోనూ శాఖలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాల లక్ష్యం పెద్ద సంఖ్యలో బస్తీలకు, ఇండ్లకు చేరుకోవడం.

**హిందూ సమ్మేళనాలు**

మండల స్థాయిలో జరిగే ఈ సమ్మేళనాలు ఓ వివక్షారహితమైన, పటిష్టమైన, సామరస్యపూర్వకమైన సమాజం ఆవశ్యకతను నొక్కి చెబుతాయి. దైనందిన జీవితంలో పంచ పరివర్తన పాటించే విధానం గురించి మార్గదర్శనం చేస్తారు.

**సామాజిక సద్భావన సమావేశాలు**

స్వయంసేవకుల ప్రయత్నాల కారణంగా సామాజిక ఐక్యత బలోపేతమైంది. లక్ష్యం సమాజాన్ని ఐక్యంగా ఉంచడం. ఈ సమావేశాలు ఆధ్యాత్మిక సుసంపన్నత, సామరస్యం, ఏదేనీ వ్యసనం నుంచి యువతకు విముక్తి, స్థానికంగా పరిశుభ్రతపై దృష్టి పెడతాయి.

**ప్రముఖజన గోష్ఠి - మేధావులతో గోష్ఠి**

ఈ సమావేశం జాతీయ అంశాలపై దృష్టి పెడుతుంది. సంవత్సరాల తరబడి బహుళ ప్రాచుర్యం పొందుతున్న తప్పుడు కథనాలను సరిచేయాల్సిన అవసరం ఉంది. లక్ష్యం విమర్శలో మార్పు తీసుకురావడం.

**డాక్టర్ మోహన్ భాగవత్ ఇష్టాగోష్ఠి**

పూజనీయ డాక్టర్ మోహన్ భాగవత్ దేశంలోని నాలుగు ప్రముఖ నగరాల్లో ప్రసంగించడం ద్వారా జాతీయ వ్యాఖ్యానంలో సరికొత్త ఒరవడిని సృష్టిస్తారు.

**శాఖ విస్తరణ ప్రణాళిక**

సెప్టెంబర్ నుంచి అక్టోబరు 2025 దాకా లక్షకు పైగా ప్రాంతాల్లో వారం రోజులపాటు శాఖలను నిర్వహిస్తారు.

**యువత కార్యక్రమం**

13 నుంచి 30 ఏళ్ల లోపు వయసున్న కళాశాల విద్యార్థులు, యువత కోసమని పంచ పరివర్తన, సేవ, జాతి అభివృద్ధి, సమాజానికి యువత తోడ్పాటు, మరోసారి సౌభాగ్యవంతమైన దేశంగా భారత్ అనే అంశాలపై దృష్టి పెడుతూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

* * *

**దైనందిన జీవితంలో మాతృభాష తప్పనిసరి**

ఆర్ఎస్ఎస్ దైనందిన జీవితంలో మాతృభాష వాడకాన్ని గట్టిగా సమర్థించింది. ప్రతీ వ్యక్తీ తన మాతృభాష, ఓ ప్రాంతీయ భాష, వృత్తి, వ్యాపకాలకు పనికొచ్చే ఓ భాష (హిందీ, ఇంగ్లీషు, కన్నడ, తదితరాలు) ఇలా కనీసం మూడు భాషలు నేర్చుకోవాలి. అయితే వృత్తి, వ్యాపకాలకు సంబంధించి ఏ భాషను ఎంచుకోవాలనేది వ్యక్తికే వదిలేయాలి.

**రాణి అబ్బక్క జీవితం యావత్ జాతికి స్ఫూర్తిదాయకం**

ఆర్ఎస్ఎస్ సర్‌కార్యావహ దత్తాత్రేయ హొసబలె అఖిల భారతీయ ప్రతినిధి సభలో ఉల్లాల మహారాణి అబ్బక్క 500వ జయంతిని పురస్కరించు కొని మాట్లాడుతూ "భారతదేశపు గొప్ప స్వరాజ్య సమరయోధురాలైన ఉల్లాల మహారాణి అబ్బక్క ఉత్తమ నిర్వాహకురాలు, అజేయమైన వ్యూహకర్త, అత్యంత పరాక్రమంతో కూడుకున్న పాలకురాలు. ఆమె కర్ణాటకలోని కోస్తా ప్రాంతంలో ఉల్లాల సంస్థానాన్ని విజయవంతంగా పరిపాలించారు. రాణి అబ్బక్క 500వ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ అజేయమైన ఆమె వారసత్వానికి హృదయ పూర్వక శ్రద్ధాంజలి సమర్పించు కుంటున్నది.

ఆమె తన ఏలుబడిలో ప్రపంచంలోనే అజేయమైన సైనిక శక్తుల్లో ఒకటైన పోర్చుగీసు చొరబాటుదారులను పదేపదే ఓడించడం ద్వారా తన రాజ్యాపు స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకున్నారు. ఆమె దౌత్యనీతిజ్ఞత, వ్యూహాత్మక సంబంధాలు మరీ ముఖ్యంగా ఉత్తర కేరళకు చెందిన రాజా సాముద్రి (జమొరిన్) లాంటి పాలకులతో సంబంధాలు ఆమె ఈ ఘనతను సాధించడానికి సుసాధ్యం చేశాయి. ఆమె వ్యూహం, శౌర్యం, నిర్భయ నాయకత్వం ఆమెకు



చరిత్ర పుటల్లో 'అభయరాణి' అనే పేరును తెచ్చిపెట్టాయి.

మహారాణి అబ్బక్క భారతదేశపు సంఘటిత సంప్రదాయాన్ని అనుసరిస్తున్నట్టుగా అనేక శివాలయాలను నిర్మించారు. తీర్థయాత్ర స్థలాలను ప్రోత్సహించారు. ఆమె సర్వ మతాలను సమానమైన గౌరవంతో చూశారు. సమాజంలోని అన్ని రంగాలను సమగ్రంగా అభివృద్ధి చేశారు. ఈ గౌరవం, ఐక్యతల వారసత్వం కర్ణాటకలో నేటికీ ప్రతిధ్వనిస్తోంది. స్ఫూర్తిమంతమైన ఆమె వృత్తాంతాలు యక్షగానాలు, జానపద గీతాలు, సంప్రదాయ నృత్యాల రూపంలో సజీవంగా ఉన్నాయి.

భారత ప్రభుత్వం ఆమె అజేయమైన పరాక్రమం, ధర్మం పట్ల, జాతి పట్ల ఆమె అంకితభావం, ఆమె ప్రభావితమైన పరిపాలనను గుర్తిస్తున్నట్టుగా 2003లో ఆమె పేరిట తపాలా బిళ్లను విడుదల చేసింది. తద్వారా ధైర్య, సాహసాలతో కూడిన ఆమె వృత్తాంతాలను జాతితో పంచుకుంది. దీనికి తోడు నావికా దళాన్ని వీరోచితంగా నడిపించిన ఆమె వారసత్వానికి స్ఫూర్తిమంతమైన దీప స్తంభం అన్నట్టుగా భారత ప్రభుత్వం 2009లో ఒక గస్తీ నౌకకు రాణి అబ్బక్క అని నామకరణం చేసింది.

మహారాణి అబ్బక్క జీవితం యావత్ జాతికి స్ఫూర్తిదాయకమైనది. ఆమె 500వ జయంతిని పురస్కరించుకొని ఈ అద్వితీయమైన వ్యక్తికి రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ నివాళులర్పిస్తోంది. తేజోమయమైన ఆమె జీవితం నుంచి స్ఫూర్తిని పొంది ప్రస్తుతం కొనసాగుతున్న జాతి నిర్మాణ యజ్ఞంలో పాలుపంచుకోవాలని యావత్ సమాజానికి పిలుపునిస్తోంది.

### తీర్మానం

# బాంగ్లాదేశ్‌లో హిందు...

**బాం**గ్లాదేశ్‌లో తీవ్రవాద ఇస్లాం శక్తుల చేతుల్లో హిందువులు, ఇతర అల్పసంఖ్యాక వర్గీయులు ఒక ప్రణాళిక ప్రకారం నిరంతరాయంగా ఎదుర్కొంటున్న హింస, అన్యాయం, అణచివేతపై ఆర్‌ఎస్‌ఎస్ అఖిల భారతీయ (అ.భా) ప్రతినిధి సభ తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేసింది. ఇది కచ్చితంగా మానవ హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన తీవ్రమైన అంశమని పేర్కొంది. బాంగ్లాదేశ్‌లో ఇటీవల పాలనాపరమైన మార్పు చోటు చేసుకున్న తర్వాత మఠాలు, దేవాలయాలు, దుర్గాపూజ మండపాలు, విద్యా సంస్థలపై దాడులకు సంబంధించి అనేక సంఘటనలు జరిగాయి. ఇవి చాలదన్నట్టుగా దేవతా విగ్రహాలను అపవిత్రం చేయడం, దారుణమైన హత్యలు, ఆస్తుల లూటీ, మహిళల అపహరణ, వారిపై అత్యాచారం, నిర్బంధ మత మార్పిడులు అడ్డూఅదుపూ లేకుండా సాగుతున్నాయి. అవి కేవలం రాజకీయపరమైన ఘటనలే అని నమ్మబలకడం ద్వారా వాటి వెనుక మతపరమైన కోణాన్ని కప్పిపుచ్చడమంటే ఆ సంఘటనల్లో అనేక మంది హిందువులు, ఇతర అల్పసంఖ్యాక వర్గీయులు బాధితులైన వాస్తవాన్ని నిరాకరించడమే అవుతుంది.

బాంగ్లాదేశ్‌లో మతోన్మాద ఇస్లాం శక్తుల చేతుల్లో హిందువులు, ఇతర అల్పసంఖ్యాక వర్గీయులు మరీ ముఖ్యంగా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు చెందినవారు పీడనకు గురికావడమనేది కొత్త విషయం కాదు. బాంగ్లాదేశ్‌లో నిరంతరాయంగా పడిపోతున్న హిందువుల జనాభా (1951లో 22 శాతంగా ఉన్న వారి జనాభా నేడు 7.95 శాతానికి చేరుకుంది) వారు ఎదుర్కొంటున్న అస్తిత్వ సంక్షోభానికి అద్దం పడుతోంది. అయితే గత ఏడాది కాలంగా హింస, విద్వేషానికి ప్రభుత్వపరమైన, సంస్థాగతమైన మద్దతు తీవ్రమైన ఆందోళన కలిగించే అంశం. దీనికి తోడు బాంగ్లాదేశ్‌లో నిరంతరాయంగా వినిపిస్తున్న భారత్




### శతాబ్ది వేళ సంకల్పం

# ప్రపంచశాం...

**రా**ష్ట్రీయ స్వయంసేవక సంఘ్ – తన శతాబ్దిని పురస్కరించుకొని ధర్మం, ఆత్మ విశ్వాసం, పౌరసంబంధిత బాధ్యతలో వేళ్లూనుకున్న సామరస్య పూర్వకమైన, వివక్షారహితమైన, పరిసరాల పట్ల స్పృహ కలిగిన సమాజాన్ని అభివృద్ధి చేయడంలో తన నిబద్ధతను పునరుద్ఘాటించింది. ఈ మేరకు ఆర్‌ఎస్‌ఎస్ అఖిల భారత ప్రతినిధి సభ సంకల్పంతో ప్రపంచాన్ని శాంతి, ఐక్యతల వైపునకు నడిపించే ఆధ్యాత్మికంగా సుసంపన్నమైన, భౌతికంగా సౌభాగ్యవంతమైన భారత్‌కు పునాది వేసింది.

అనాదిగా హిందూ సమాజం మానవ ఐక్యత, లోకహితం సాధనే లక్ష్యంగా అతి విస్తారమైన, అద్భుతమైన ప్రయాణం చేస్తున్నది. మన దేశంలో అనేక ఒడిదుడుకులు ఉన్నప్పటికీ సాధువులు, యోగులు, మహానుభావులు, తేజస్సుతో కూడిన మాతృమూర్తుల ఆశీస్సులతో పురోగమిస్తున్నది.

పూజనీయ డాక్టర్ కేశవ్ బలిరామ్ హెడ్గేవార్ చాలా కాలంగా మన జాతిని అంటిపెట్టుకున్న బలహీనతను తొలగించడానికి, ఒక సంస్థాగతమైన, ధర్మబద్ధమైన, శక్తిమంతమైన దేశంగా భారత్‌ను సమున్నతమైన పరమ వైభవ స్థానానికి చేర్చడం కోసమని 1925లో రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్‌ను ఆరంభించారు. డాక్టర్ హెడ్గేవార్ సంఘ కార్యానికి విత్తనాలు నాటుతున్నట్టుగా రోజువారీ శాఖ రూపేణా ఓ సరికొత్త వ్యక్తి నిర్మాణ విధానాన్ని రూపొందించారు. అది కాలక్రమేణా మన శాశ్వతమైన సంప్రదాయ విలువలు, ఆచారవిచారాలకు తగ్గట్టుగా జాతిని పునర్

## వుల రక్షణకు ఐరాస పూనుకోవాలి

వ్యతిరేక గళం ఇరు దేశాల మధ్య సంబంధాలను తీవ్రంగా దెబ్బ తీస్తాయి.

కొన్ని అంతర్జాతీయ శక్తులు దేశాల మధ్య పరస్పర అపనమ్మకం, ఘర్షణతో కూడుకున్న వాతావరణాన్ని సృష్టించడం ద్వారా భారత్‌ను ఆవరించి ఉన్న యావత్ ప్రాంతంలో అస్థిరత్వాన్ని పెంచిపోషించడానికి గట్టిగా ప్రయత్నిస్తున్నాయి. అ.భా.ప్రతినిధి సభ అంతర్జాతీయ సంబంధాలకు చెందిన ఆలోచనాపరులైన నేతలకు, విద్యావేత్తలకు అలాంటి భారత్ వ్యతిరేక కార్యకలాపాలపైన, పాకిస్తాన్, డీప్ స్టేట్ కార్యకలాపాలపైన నిఘా ఉంచి, వాటిని ఎండగట్టాలని పిలుపునిచ్చింది. అ.భా.ప్రతినిధి సభ యావత్ ప్రాంతానికి ఓ సమష్టి సంస్కృతి, చరిత్ర, సామాజిక బంధాలు ఉన్నాయనే వాస్తవాన్ని ప్రధానంగా ప్రస్తావించింది. ఆ కారణంగానే ఏదైనా ఒక చోట ఒడిదుడుకులు తలెత్తితే యావత్ ప్రాంతం ఆందోళన చెందుతుంది. అ.భా. ప్రతినిధి సభ అప్రమత్తంగా ఉండేవారంతా భారత్, దాని ఇరుగుపొరుగు దేశాలకు చెందిన ఈ సమష్టి వారసత్వాన్ని బలోపేతం చేసే దిశగా ప్రయత్నాలు చేయాలని అ.భా. ప్రతినిధి సభ భావించింది.

బాంగ్లాదేశ్‌లో ఇంతటి సంక్షుభిత సమయంలో హిందూ సమాజం తమపై జరుగుతున్న అఘాయిత్యాలను ఒక ప్రశాంతమైన, సమష్టి, ప్రజాస్వామ్య పంథాలో ధైర్యంగా ఎదుర్కోవడం ఇక్కడ ప్రస్తావించాల్సిన వాస్తవం. అంతేకాకుండా ఈ సంకల్పానికి భారత్‌తో పాటుగా ప్రపంచమంతటా విస్తరించి ఉన్న హిందూ సమాజం నుంచి నైతిక, మానసిక మద్దతు లభించడం శ్లాఘనీయం. భారత్‌లో, వేర్వేరు దేశాలలో అనేక హిందూ సంస్థలు ఈ హింసపై తీవ్రమైన ఆందోళన తెలిపాయి. ప్రదర్శనలు, పిటిషన్లు ద్వారా బాంగ్లాదేశ్‌లో హిందువులకు భద్రతను, గౌరవాన్ని డిమాండ్ చేశాయి. అంతర్జాతీయ సమాజానికి చెందిన అనేక మంది నేతలు వారి స్థాయిలో ఈ విషయాన్ని సైతం లేవనెత్తారు.

భారత ప్రభుత్వం బాంగ్లాదేశ్‌లో హిందువులు, ఇతర అల్పసంఖ్యాక వర్గీయులకు అండదండగా నిలబడటంపైన, వారికి అవసరమైన భద్రత పైన తన నిబద్ధతను నిలబెట్టుకుంది. భారత ప్రభుత్వం ఈ విషయాన్ని బాంగ్లాదేశ్‌లో మధ్యంతర ప్రభుత్వం దృష్టికి, అనేక అంతర్జాతీయ వేదికల దృష్టికి తీసుకొనివెళ్లింది. భారత ప్రభుత్వాన్ని బాంగ్లాదేశ్ ప్రభుత్వంతో నిరంతరాయంగా, అర్థవంతమైన చర్చలు జరుపుతూనే బాంగ్లాదేశ్‌లో హిందువుల భద్రత, ఆత్మగౌరవం, శ్రేయస్సు కోసమని సాధ్యమైనన్ని ప్రయత్నాలు చేయాలని అ.భా.ప్రతినిధి సభ విజ్ఞప్తి చేసింది. బాంగ్లాదేశ్‌లో హిందువులు, ఇతర అల్పసంఖ్యాక వర్గీయుల పట్ల జరుగుతున్న అమానుషమైన ఘాతుకాలను తీవ్రంగా పరిగణించి, అలాంటి హింసాత్మక చర్యలకు ముగింపు పలికేలా బాంగ్లాదేశ్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన బాధ్యత ఐక్యరాజ్యసమితి లాంటి అంతర్జాతీయ సంస్థలకు, అంతర్జాతీయ సమాజానికి ఉందని అ.భా.ప్రతినిధి సభ అభిప్రాయపడింది. బాంగ్లాదేశ్‌లో హిందువులు, ఇతర అల్పసంఖ్యాక వర్గీయులకు సంఘీభావం తెలుపుతూ గళమెత్తాలని వేర్వేరు దేశాల్లో హిందూ సమాజానికి, నేతలకు, అంతర్జాతీయ సంస్థలకు సైతం అ.భా.ప్రతినిధి సభ పిలుపునిచ్చింది.

## ంతికి హిందూ సమాజ నిర్మాణం

నిర్మించడంలో నిస్వార్థమైన తపస్సుగా మారింది. ఆయన జీవించి ఉన్న కాలంలోనే అది దేశమంతటా విస్తరించింది. ఆర్ఎస్ఎస్ రెండవ సర్‌సంఘచాలక్ పరమ పూజనీయ గురూజీ (మాధవ సదాశివ గోల్వాల్కర్) నేతృత్వంలో వారి దూరదృష్టితో సమాజంలోని వేర్వేరు రంగాలలో శాశ్వత చింతన అనే వెలుగులో కాలానుగుణంగా వివిధ క్షేత్రాలు ప్రారంభమయ్యాయి.

ఆర్ఎస్ఎస్ ఈ వందేళ్ల ప్రస్థానంలో రోజువారీ శాఖలో పొదిగిన విలువలతో సమాజం నుంచి అచంచలమైన విశ్వాసం, అభిమానాన్ని సంపాదించుకుంది. ఈ కాలంలోనే సంఘ స్వయంసేవకులు మర్యాదలు, అవమానాలు, ఇష్టాలు, అనిష్టాలకు అతీతంగా ప్రతీ ఒక్కరిని ప్రేమాభిమానాల శక్తితో ముందుకు తీసుకువెళ్లడానికి పాటుపడ్డారు. సంఘ శతాబ్ది సంవత్సరాన్ని పురస్కరించుకొని అన్ని రకాల అవరోధాల మధ్య వారి ఆశీస్సులు, సహకారంతో కొండంత బలంగా నిలిచిన పూజ్యులైన సాధువులను, సజ్జనులను, వారి జీవితాలను అంకితం చేసిన స్వార్థమెరుగని స్వయంసేవకులను, అంకితభావంలో తలమునకలై ఉన్న స్వయంసేవకుల కుటుంబాలను స్మరించుకోవడం మన విధి.

భారత్‌కు సుసంపన్నమైన సంప్రదాయాలను పుణికిపుచ్చుకున్న పురాతనమైన సంస్కృతి ప్రవాహంతో సామరస్యపూర్వకమైన ప్రపంచాన్ని సృష్టించే అనుభవపూర్వకమైన వివేకం ఉంది. మన ఆలోచనలు వేర్పాటువాద, స్వీయ విధ్వంసక ధోరణుల నుంచి యావత్ మానవాళిని కాపాడుతూ, చరాచర సృష్టిలో ఏకత్వ భావనను, శాంతిని పాదుగొల్పుతాయి.

ధర్మం ఆధారంగా పొందిన సంపూర్ణ ఆత్మ విశ్వాసం, సంస్థాగత సమష్టి జీవనం ప్రాతిపదికగా హిందూ సమాజం తన భౌగోళిక బాధ్యతను సమర్థమంతంగా పూర్తి చేయగలదని సంఘం విశ్వసిస్తోంది. కనుక, మనం సామరస్యపూర్వకమైన విధానాలను పాటిస్తూ, అన్ని రకాలైన వివక్షలను తోసిరాజంటూ, పర్యావరణ హిత జీవన శైలి ప్రాతిపదికగా ఆవిర్భవించిన విలువ ఆధారిత కుటుంబాలను ప్రోత్సహిస్తూ, పనిలోపనిగా స్వేచ్ఛాధీనత, పౌర విధుల్లో పూర్తిగా నిమగ్నమైన సమాజాన్ని సృష్టిస్తూ ఆదర్శవంతమైన సమాజ నిర్మాణానికి సంకల్పం చేద్దాం. ఇది మనల్ని భౌతికంగా సుసంపన్నమైన, ఆధ్యాత్మికతను పుణికిపుచ్చుకున్న పటిష్టమైన జాతి జీవనాన్ని నిర్మించి, సమాజంలో సవాళ్లను అధిగమించి అన్ని సమస్యలను పరిష్కరించేలా చేస్తుంది.

అ.భా.ప్రతినిధి సభ సజ్జనుల నేతృత్వంలో యావత్ సమాజాన్ని కలుపుకొని సామరస్యపూర్వకమైన, ఐకమత్యంతో కూడిన భారత్ నమూనాను ప్రపంచం ముందు ఉంచాలని సంకల్పం చేసుకుంది.

మూడు రోజుల పాటు సాగిన అ.భా. ప్రతినిధి సభ మార్చి 23న ముగిసింది. ★

# ఆర్‌ఎస్‌ఎస్ నూతన కార్యాలయం ఆరంభం

**భాగ్యనగర్:** సికింద్రాబాద్‌లోని పాత బోయిగూడలో "శ్రీరాం సాఠే స్మారక భవన్" పేరిట పునర్నిర్మించిన ఆర్‌ఎస్ఎస్ నూతన కార్యాలయం ప్రారంభమైంది. దీనిని ఆర్ఎస్ఎస్ సర్‌కార్యవాహ్ దత్తాత్రేయ





హొసబలే మార్చి 14న ప్రారంభించారు. సంఘ సాధారణ జీవన విధానం, సాంస్కృతిక వారసత్వం, పర్యావరణ సానుకూలతలు ప్రతీకగా భద్రత, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ కార్యాలయాన్ని నిర్మించారు.

ఈ సందర్భంగా దత్తాత్రేయ మార్గదర్శనం చేస్తూ "ఈ భవన నిర్మాణం నేటి నుంచి సమాజ సేవలో స్వయంసేవకుల కోసం సిద్ధమైంది. దీనికోసం నిబద్ధతతో కటిబద్ధులై పనిచేసిన వారందర్నీ అభినందిస్తున్నాను. సంఘ్ వందవ సంవత్సరంలోకి అడుగుపెట్టింది. చాలా పనులు చేస్తున్నాం. భారతీయ సంస్కృతిని రక్షించడం, కొనసాగించడం అందులో ఓ అంశం. ప్రపంచం ముందు ఓ సంక్షోభమూ ఉంది, అలాగే ఓ అవకాశమూ ఉంది. మానవులు శ్రేష్ఠమైన జీవనం కొనసాగించడానికి దేశానికి ఓ దిశనివ్వాల్సిన అవసరం ఉంది. దీనిని ఎవరో ఒకరే చెప్పడం లేదు. రామకృష్ణ పరమహంస లాంటి వారూ కూడా ఇదే చెప్పారు. ఇలా తీర్చిదిద్దే బాధ్యతను సంఘ్ తన భుజస్కంధాలపై ఎత్తుకుందని అన్నారు.

సంఘ్ ఉంది కాబట్టే దేశం ఉందని మాతా అమృతానందమయి, పండిట్ రవిశంకర్ గురూజీ చెప్పారు. భవ్యమైన భారత సమాజం నిర్మాణంలో దేశం కీలక పాత్ర పోషించాలన్నా సశక్తి, సంఘటనాత్మకమైన, సమృద్ధమైన, స్వాభిమాన సమాజాన్ని నిర్మించినప్పుడే సంభవమవుతుంది. ఇందులో లౌకిక జీవనంతో పాటు ఆధ్యాత్మిక జీవన పాత్ర కూడా ఉంది. అయితే ఈ రెండు అంశాలను సమతౌల్యం చేస్తూ ముందుకు సాగే అనుభవం భారత్‌కి ఉంది. కుంభమేళాలో కొన్ని కోట్ల మంది పుణ్యస్నానాలు చేయడానికి వచ్చారు. పూజ లేదు, ఏమీ లేదు. కేవలం స్నానాలు చేయడానికి వచ్చారు. భారత్ అంటే ఇదే. భారత్‌లో ఉన్న ఈ శ్రద్ధతో పాటుగా భారత్ భక్తి కేంద్రం. దీని ప్రేరణతో భౌతిక జగత్తును కూడా సరిగ్గా ఉంచాలి. అందరి జీవితాలు సుఖమయంగా ఉండాలి. సురక్షితంగా ఉండాలి. ఇలాంటి వారిని తయారు చేయడానికే సంఘ శాఖ. ఈ లక్షణాలున్న వ్యక్తులను మనతో జోడించుకోవాలి. అందుకే సంఘ కార్యాలయం" అని అన్నారు.

ఈ కార్యక్రమంలో శ్రీరాంసాఠే భవన నిర్మాణ సమితి అధ్యక్షులు ఉప్పలంచల అమర్నాథ్, ప్రాంత సంఘచాలక్ బర్ల సురేందర్‌రెడ్డి, సంభాగ్ సంఘచాలక్ గంజాం కృష్ణప్రసాద్, విభాగ్ సంఘచాలక్ దుర్గారెడ్డి, సహక్షేత్ర ప్రచారక్ భరత్, విభాగ్‌లోని స్వయంసేవకులు పాల్గొన్నారు. ★

# ఇందూరు నగర శాఖల సంగమం



**ఇందూరు :** ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఇందూరు, గిరిరాజ్ కళాశాల మైదానంలో ఇటీవల నగర శాఖల సంగమం జరిగింది. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య క్షేత్ర ధర్మజాగరణ సంయోజక్ అమర లింగన్న, విభాగ్ సహకార్యవాహ వరంగంటి శ్రీనివాస్, జిల్లాకార్యవాహ దస్తగిరి, పాల్గొన్నారు. మొత్తం బస్తీలు 50, మొత్తం శాఖలు 56, పాల్గొన్న బస్తీలు 50, పాల్గొన్న శాఖలు 56. బాల 651, తరుణ, ప్రౌఢ 1539, మొత్తం :2190.

# హిందువుల ఐక్యత అవశ్యం



కడప : ప్రస్తుత పరిస్థితుల్లో హిందువులంతా ఏకమైతేనే ఫలితం ఉంటుందని ఆంధ్రప్రదేశ్ ప్రాంత కుటుంబ ప్రబోధన్ ప్రముఖ్ పుట్టాశేషు అన్నారు. ఆర్ఎస్ఎస్ శతవసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఇటీవల కడపజిల్లా, సింహాద్రిపురం జున్ను నారాయణరెడ్డి ఆయిల్ మిల్‌లో సింహాద్రిపురం ఖండ స్వయంసేవకులతో సభాకార్యక్రమం జరిగింది. అంతకుముందుగా సింహాద్రిపురం పురవీధుల గుండా స్వయంసేవకుల పథసంచలన్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెంకటనాథరెడ్డి విచ్చేసారు. ఈ కార్యక్రమంలో 7 మండలాల నుండి 12 పంచాయతీలు, 218 మంది గణవేశ ధారి స్వయంసేవకులు, 260 మంది ఇతరులు 40 మంది మాతృమూర్తులు, మొత్తం 518 మంది పాల్గొన్నారు.



# సేవాతత్పరులకు సన్మానం

శ్రీ సోమేపల్లి సోమయ్య స్మారక సేవా అధ్యాయన సంస్థ ఆధ్వర్యంలో ఇటీవల నల్లగొండలో సామాజిక సేవాతత్పరులకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్ఎస్ఎస్ క్షేత్ర సేవాప్రముఖ్ ఎక్కా చంద్రశేఖర్ మాట్లాడుతూ సోమయ్యగారు తన జీవితంలో సమయపాలన కు అత్యంత ప్రాధాన్యత ఇచ్చేవారని అన్నారు. ప్రతి మనిషి క్రమశిక్షణ ఆచరిస్తూ, వారి జీవితాన్ని ఆదర్శంగా స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పల్‌రెడ్డి రామ్‌రెడ్డి, సంస్థ కార్యదర్శి నాగశేఖర్, కోశాధికారి హనుమంతరావు, సభ్యులు గొట్టుముక్కల భాస్కర్, విభాగ్ సంఘచాలక్ గార్లపాటి వెంకటయ్య, సహ సంఘచాలక్ ఇటికాల కృష్ణయ్య, ప్రాంత పర్యావరణ ప్రముఖ్ నన్నూరి రామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నల్గొండ ఉమ్మడి జిల్లాలోని 25 వివిధ స్వచ్ఛంద సంస్థలవారికి సన్మానం చేశారు.

# కరీంనగర్‌లో ఉచితవైద్య శిబిరం



**కరీంనగర్:** మాధవసేవా సమితి ఆధ్వర్యంలో కరీం నగర్, కిసాన్‌నగర్ బస్తీలో ఇటీవల నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ప్రముఖ డాక్టర్లు ఈ&టి స్పెషలిస్టు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, డాక్టర్ రవికాంత్, డాక్టర్ జయప్రకాష్, డాక్టర్ ప్రమోద్, చిల్డ్రన్ స్పెషలిస్ట్ డాక్టర్ విజయ్, డాక్టర్ సందీప్, డెర్మటాలజీ డాక్టర్ వికాస్ లాహోటి, జనరల్ ఫిజీ షియన్ డాక్టర్ శేష శైలజ, డాక్టర్ నవీన ఆర్ఎంఓ, డాక్టర్ గంగాధర్, మేడికో చక్రవర్తుల సుబ్రహ్మణ్యం, వారి వైద్య బృందంతో శిబిరం నిర్వహిం చారు. శిబిరంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహించి తదుపరి వారికి ఉచితంగా మందుల పంపిణి చేశారు. ఈ శిబిరంలో విభాగ్ సహ వ్యవస్థాప్రముఖ్ దావులూరి మురళి, మాధవసేవ సమితి కరీంనగర్ సంయుక్త కార్యదర్శి కామారపు ప్రసాద్, సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# సామూహిక సాగర హారతి



**బాపట్ల :** చీరాల మండలం వాడరేవు(సముద్ర తీర గ్రామం) లో ఫాల్గుణ పౌర్ణమినాడు హిందూ చైతన్య వేదిక చీరాల వారి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా సామూహిక సాగర హారతి కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా ఆర్ఎస్ఎస్ గుంటూరు విభాగ్ సంపర్క ప్రముఖ్ కృష్ణమోహన్ సాగర హారతి గురించి, సముద్రుని గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సహసంయోజక్ బండారు జ్వాలా నరసింహం, హిందూ చైతన్య వేదిక చీరాల ప్రముఖ్ తాడివలస దేవరాజ్ పాల్గొన్నారు. ★

సినిమా



సీనియర్ నటుడు సాయికుమార్ తనయుడు ఆది సాయికుమార్ తొలి చిత్రం 'ప్రేమ కావాలి'తో మంచి విజయాన్ని అందుకున్నాడు. ఆ తర్వాత చేసిన 'లవ్ లీ' కూడా యువతరాన్ని మెప్పించింది. అలా హీరోగా గాడిలో పడిన ఆది... పుష్కరకాలంగా ఇరవైకిపైగా సినిమాల్లో నటించాడు. కానీ అందులో కమర్షియల్ సక్సెస్ అయిన చిత్రాలను వేళ్ల మీద లెక్కించాల్సిందే! మంచి విజయం కోసం 'ఆపరేషన్ గోల్డ్ ఫిష్' వంటి భిన్నమైన చిత్రాలు చేసినా.... విజయం మాత్రం ముఖం చాటేసింది. తాజాగా డివోషనల్ థ్రిల్లర్ మూవీ 'షణ్ముఖ'లో నటించాడు. ఫిబ్రవరి 21న అది జనం ముందుకొచ్చింది.

# లాజిక్, మ్యాజిక్ లేని 'షణ్ముఖ'

రెండేళ్ల క్రితం 'శాసనసభ' చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేశారు సప్పాని బ్రదర్స్. ఆ పొలిటికల్ డ్రామా ఆశించిన స్థాయిలో పండకపోవడంతో ఆ నిర్మాతల్లో ఒకరైన షణ్ముగం సప్పాని తానే దర్శకుడిగా మారి 'షణ్ముఖ' సినిమాను తెరకెక్కించాడు. అంతేకాదు... ఇందులో ఓ కీలక పాత్రనూ పోషించాడు. ఇంతకూ కథేమిటంటే... ఓ తండాలో నివసించే విగాండ (చిరాగ్ జానీ) భార్య ఆపసోపాలు పడి మగబిడ్డకు జన్మనిస్తుంది. ఆ పిల్లాడు ఆరు ముఖాలతో వికృతంగా పుడతాడు. దాంతో అతనికి షణ్ముఖ అనే పేరు పెట్టుకుంటారు. ఆ బాబును చూసి తోటి పిల్లలు భయపడి పారిపోతారు. రాళ్లతో కొడుతుంటారు. దాంతో కొడుకును ఏకముఖుడిని చేయడానికి విగాండ క్షుద్ర శక్తులను ఆశ్రయిస్తాడు.

ఆరు రాశులకు చెందిన అమ్మాయిలను బలి ఇస్తే... షణ్ముఖ మామూలు వాడు అవుతాడని ఓ మాంత్రికుడు చెబుతాడు. విగాండ, అతని బావమరిది ఆ పనిలో పడతారు. ఇదిలా ఉంటే కొందరు అమ్మాయిలు మిస్ కావడం, వారి బోయ్ ఫ్రెండ్స్ సూసైడ్ చేసుకోవడం అనే అంశం జర్నలిజం రిసెర్చ్ స్కాలర్ అయిన సారా (అవికా గోర్) దృష్టికి వస్తుంది. దానిపై ఆమె మరింత లోతుగా పరిశోధన చేస్తూ, ఒకప్పుడు తాను ప్రేమించి, బ్రేకప్ చెప్పిన పోలీస్ ఆఫీసర్ కార్తీ (ఆది సాయికుమార్) సాయాన్ని కోరుతుంది. సారాకు కార్తీ సహకరించాడా? వీరిద్దరూ కలిసి విగాండ చేస్తున్న అకృత్యాలను అరికట్టగలిగారా? తన కొడుకును సాధారణ మనిషిని చేయాలనుకున్న విగాండ కోరిక తీరిందా? వీటికి సమాధానమే మిగిలిన సినిమా.

ఎక్కడో తండాలో మొదలైన ఈ కథ ఆ తర్వాత నగరం చేరుతుంది. ఇక్కడ జరిగే అమ్మాయిల కిడ్నాప్, అబ్బాయిల సూసైడ్ తో ఊహించని మలుపు తిరుగుతుంది. యువతుల మిస్సింగ్ మిస్టరీని ఛేదించే క్రమంలో జరిపే విచారణ ఆసక్తిని కలిగిస్తుంది. నిజానికి ఇవాళ మలయాళ సినిమా రంగంలో ఇదే తంతు నడుస్తోంది. అయితే... వాళ్లు ఓ చిన్న పాయింట్‌ను తీసుకుని, ఆసక్తికరంగా తెరకెక్కించి నట్లు మనవాళ్లు తీయడం లేదు. 'షణ్ముఖ' విషయంలోనూ అదే జరిగింది. ఆరుముఖాలు ఉన్న పిల్లాడు పుట్టడం, దానికి పరిష్కారంగా క్షుద్రపూజలు చేయడం, అందులో భాగంగా అమ్మాయిలను బలి ఇవ్వడం, దీనికి తోడు వాళ్ల బోయ్ ఫ్రెండ్స్‌ను సూసైడ్‌కు పురిగొల్పడం అనేది... ఎక్కడ నుంచో ఎక్కడికో వెళ్లిపోయింది. దీనికి డివోషనల్ థ్రిల్లర్ అనే పేరు పెట్టినా... ఎక్కడా ఆ జానర్‌లో ఇది ఇమిడేలా లేదు. ప్రేక్షకులలో ఆసక్తిని రేకెత్తించడం కోసం దర్శక నిర్మాతలు ఆ రకమైన బిల్డప్ ఇచ్చారనిపిస్తోంది.

తొలిసారి మెగా ఫోన్ పట్టుకున్న నిర్మాత సప్పాని షణ్ముఖంకూ కొన్ని విషయాలలో క్లారిటీ కొరవడింది. క్షుద్రపూజల సమయంలో జరిగే తంతు పరమ దారుణంగా ఉంది. కథే కాదు... కథనం కూడా ఏ మాత్రం ఆసక్తి కలిగించేలా లేదు. సహజంగా ఇలాంటి సినిమాలలో ఎవరూ లాజిక్‌ను చూడరు, అయితే... అది తెర మీద సన్నివేశాలు మ్యాజిక్ చేసినప్పుడే! కానీ ఇందులో లాజిక్, మ్యాజిక్ రెండూ లేవు. హీరోహీరోయిన్ల మధ్య బంధాన్ని కూడా దర్శకుడు ఆసక్తికరంగా చూపడంలో విఫలమయ్యాడు. ఈ సినిమాలో డివోషనల్ అంశం ఏదైనా ఉందంటే... పతాక సన్నివేశం పూర్తయిన తర్వాత ఎ.ఐ.తో చిత్రీకరించిన పాట మాత్రమే. ఓ చిన్నపాటి సందేశంతో సినిమాను ముగించినా అది ప్రేక్షకుల బుర్రలోకి వెళ్లడం కష్టమే.

నటీనటులు విషయానికి వస్తే... ఆది సాయికుమార్ పోలీస్ ఆఫీసర్‌గా బాగానే చేశాడు. అవసరం మేరకు యాక్షన్, లవ్ సీన్స్‌లో మెప్పించాడు. ఇందులో నాయిక అవికా గోర్. ఆమెది చాలా కీలకమైన పాత్ర. అయితే ఆ వేరియేషన్స్‌ను పూర్తి స్థాయిలో పండించలేక కాస్తంత తడబడింది. ప్రధాన ప్రత్యర్థిగా చిరాగ్ అలీ, అతని భార్యగా మీనా వాసు నటించారు. ప్రముఖ నటుడు ఆదిత్య ఓం విలన్స్‌లో ఒకడిగా నటించాడు. అతనికి సహకరించే బుల్లెట్ పాత్రను దర్శక నిర్మాత షణ్ముగం సప్పాని చేశాడు. ఇతర ప్రధాన పాత్రలను కృష్ణుడు, మధుమణి, మనోజ్ నందం, చిత్రం శ్రీను, అరియానా, వీరశంకర్, సీవీఎల్ నరసింహారావు తదితరులు చేశారు.

'కేజీఎఫ్, సలార్' చిత్రాలకు సంగీతం అందించిన రవి బస్రూర్ దీనికి సంగీత దర్శకుడు. అయితే ఆయన మార్క్ ఏమంత కనిపించదు. మిగిలిన సాంకేతిక నిపుణుల గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. ఇప్పుడు హారర్ సినిమాల సీజన్ నడుస్తోంది కదాని అలాంటి జానర్‌కు డివోషనల్ టచ్ ఇవ్వాలని దర్శకుడు షణ్ముగం సప్పాని ప్రయత్నించాడు కానీ అందులో పస లేదు. బయట జరిగిన ప్రచారాన్ని నమ్మి డివోషనల్ థ్రిల్లర్ అనే భావనతో 'షణ్ముఖ' చిత్రానికి వెళితే మోసపోయినట్లే!

**అరుణ**, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్



# అహ్మదాబాద్ వేదికగా 2036 ఒలింపిక్స్...?

**ప్రపంచంలోనే అతిపెద్ద క్రీడల పండుగ ఒలింపిక్స్‌కు ఆతిథ్యమివ్వాలన్న పట్టుదలతో భారత్ పావులు కదుపుతోంది. అహ్మదాబాద్ వేదికగా 2036 ఒలింపిక్స్ నిర్వహించడా నికి ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో సన్నాహాలు ప్రారంభమయ్యాయి.**

స్వతంత్రభారత చరిత్రలో మరే ప్రధాని తీసుకోని సాహసోపేత నిర్ణయాలు తీసుకోడం ద్వారా దేశచరిత్రగతినే మార్చిన ప్రధాని నరేంద్ర మోదీ మరో ఘనతను సాధించడానికి సిద్ధమయ్యారు. ప్రపంచం లోనే ఐదవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా రూపుదిద్దు కొంటున్న భారత గడ్డపై ఒలింపిక్స్ క్రీడాసంబరాలను నిర్వహించి తీరాలన్న పట్టుదలతో ఉన్నారు.

అహ్మదాబాద్ వేదికగా 2036 ఒలింపిక్స్ నిర్వహించడం ద్వారా భారత్ తన సత్తాను, సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పాలని భావిస్తున్నట్లు ఇటీవలే ముగిసిన జాతీయక్రీడల ప్రారంభ కార్యక్రమంలో ప్రకటించారు. ఇదే మాటను జాతీయ క్రీడల ముగింపు వేడుకల్లో సైతం కేంద్ర హోంమంత్రి అమిత్ షా నొక్కిచెప్పారు.

**ఒలింపిక్స్ సంఘం తొలి అడుగు...**

204 దేశాలకు చెందిన 10వేల మంది క్రీడాకారులు తలపడే ఒలింపిక్స్ కు ఆతిథ్యమివ్వడం అంటే మాటలు కాదు. రూ.లక్షల కోట్లు మంచినీళ్ల ప్రాయంలా ఖర్చు చేయటం ద్వారా అత్యాధునిక క్రీడామౌలిక సదుపాయాలు, ప్రపంచ ప్రమాణాలతో కూడిన స్టేడియాలు నిర్మించుకోడం ఒక ఎత్తయితే.. క్రీడలు నిర్వహించే అవకాశాన్ని దక్కించుకోడం మరో ఎత్తు. అయితే..ఒలింపిక్స్ నిర్వహణకు అవసరమైన వనరులు, హంగులు, సామర్థ్య భారత్‌కు పుష్కలంగా ఉన్నాయని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. భారత పారిశ్రామిక రాజధాని అహ్మదాబాద్ నగరంలో ఒలింపిక్స్ నిర్వహించడానికి తగిన క్రీడావసతులు ఉన్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియంగా పేరు పొందిన నరేంద్ర మోదీ స్టేడియంలో లక్షా 13వేల మంది కూర్చొనే వీలుంది. మరిన్ని స్టేడియాలు నిర్మించడానికి, క్రీడావసతులు కల్పించడానికి తగిన అవకాశం అహ్మదాబాద్ నగరంలో ఉంది.

**భారత్ కు వందేళ్ల చరిత్ర....**

ఆధునిక ఒలింపిక్స్‌తో భారత్‌కు నూరేళ్లకు పైగా అనుబంధం ఉంది. 1896 నుంచి ఒలింపిక్స్ ఉద్యమంలో భారత్ చురుకైన పాత్ర పోషిస్తూ వస్తోంది. ఇప్పటి వరకూ జరిగిన ప్రతి ఒలింపిక్స్ లోనూ పాల్గొంటూ వచ్చిన అతికొద్ది దేశాలలో భారత్ కూడా ఒకటి. అంతేకాదు..72 దేశాలు తలపడిన 2010 కామన్వెల్త్ గేమ్స్, 45 దేశాలు పోటీపడిన 1951, 1982 ఆసియాక్రీడలు, మొట్ట మొదటి ఆఫ్రో–ఆసియాక్రీడల్ని నిర్వహించిన ఘనత భారత్‌కు ఉంది. 2036 ఒలింపిక్స్‌కు ఆతిథ్యమివ్వడం ద్వారా భారత క్రీడాప్రతిష్టను ఉన్నత శిఖరాలకు చేర్చాలన్న పట్టుదల ప్రధాని మోదీలో కనిపిస్తోంది. ఆ ఒలింపిక్స్, పారా ఒలింపిక్స్‌ను నిర్వహిస్తామంటూ భారత ఒలింపిక్ సంఘం అంతర్జాతీయ ఒలింపిక్స్ సమాఖ్యకు ఇప్పటికే లాంఛనంగా అభ్యర్థన పత్రాన్ని అందచేసింది. ప్రపంచంలోనే అత్యధిక జనాభా, అత్యధిక యువజన సంతతితో పాటు ఐదవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా కూడా ఉండటం భారత్‌కు అనుకూలంగా ఉన్నాయి. వీటన్నింటికీ మించి అంతర్జాతీయంగా భారత ప్రధానికి ఉన్న పలుకుబడి, గుర్తింపు అదనపు బలంకానున్నాయి.

**ఐదు దేశాలతో భారత్ పోటీ...**


ఆసియా ఖండ దేశాలలో ఒలింపిక్స్ నిర్వహించిన ఘనత ఇప్పటి వరకూ జపాన్, దక్షిణ కొరియా, చైనా దేశాలకు మాత్రమే ఉంది. వచ్చే ఒలింపిక్స్ నిర్వహించడం ద్వారా నాలుగో ఆసియా దేశంగా నిలవాలని భారత్ భావిస్తోంది. మరో పుష్కరకాలంలో జరిగే ఒలింపిక్స్ కు ఆతిథ్యమిస్తా మంటూ భారత్‌తో పాటు టర్కీ, ఇండోనేసియా, చిలీ, కొరియా, ఈజిప్టు పోటీపడుతున్నాయి.

ఒలింపిక్స్ నిర్వహణ హక్కులు భారత్‌కు మాత్రమే దక్కేలా భారత ఒలింపిక్స్ సంఘం, అంతర్జాతీయ ఒలింపిక్స్ సమాఖ్యలో భారత ప్రతినిధి నీతా అంబానీ పాటు పడుతున్నారు. భారత్‌తో పోటీపడుతున్న ఐదు దేశాలలో కొరియాకు మాత్రమే ఒలింపిక్స్ నిర్వహించిన అనుభవం ఉంది. ఏ విధంగా చూసినా మిగిలిన నాలుగు దేశాలు భారత్ ముందు దిగదుడుపే.

**మహాకుంభమేళా స్ఫూర్తితో....**

ప్రయాగ్‌రాజ్ వేదికగా ఇటీవలే ముగిసిన మహాకుంభమేళాను అత్యంత సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా తన నిర్వహణ సామర్థ్యం ఏ పాటిదో భారత్ ప్రపంచానికి చాటి చెప్పింది. పైగా ప్రత్యక్షంగా ఉత్తరప్రదేశ్‌కు, పరోక్షంగా భారత ఆర్థికవ్యవస్థకు వేలకోట్ల రూపాయల మేర లబ్ధి చేకూరింది. అదే స్ఫూర్తితో ఒలింపిక్స్‌ను నిర్వహించడం ద్వారా లక్షల కోట్ల రూపాయల సంపద సృష్టించాలన్న లక్ష్యంతో భారత ప్రధాని తనవంతు ప్రయత్నం చేస్తున్నారు.

మరోవైపు.. ఒలింపిక్స్‌కు ఆతిథ్యమివ్వాలన్న భారత ప్రభుత్వ నిర్ణయాన్ని క్రీడారంగ నిపుణులు, ఆర్థికవేత్తలు గట్టిగా సమర్థిస్తున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా భారత్ తయారు కావాలంటే ఒలింపిక్స్‌కు ఆతిథ్యమివ్వటాన్ని మించినది మరొకటి లేదని అంటున్నారు. ఒలింపిక్ నిర్వహణ కోసం ఖర్చు చేసే రూ.లక్షల కోట్ల పెట్టుబడి భారత ఆర్థికవ్యవస్థ స్వరూప స్వభావాలనే సంపూర్ణంగా మార్చి వేస్తుందని భావిస్తున్నారు. ఒలింపిక్స్ నిర్వహణతో దేశజనాభాలో 20 శాతానికి పైగా ఉన్న యువజన జనాభాకు ఎంతో మేలు జరుగుతుందని, క్రీడాసంస్కృతితో పాటు ఆరోగ్య వంతమైన, ప్రధాని నినాదం 'ఏక్ భారత్.. శ్రేష్ట భారత్' కలను సాకారం చేసుకోడానికి వీలు కలుగుతుందని నిపుణులు చెబుతున్నారు. భారత ప్రభుత్వ ప్రయత్నాలు సఫలమై 2036 ఒలింపిక్స్ భారత గడ్డపైనే జరగాలని కోరుకొందాం.



**కృష్ణారావు చొప్పరపు**
సీనియర్ జర్నలిస్ట్, 84668 64969

కథ

"ఏంటండీ అలా ఉన్నారు?" బజారు నుండి వచ్చి సోఫాలో నీరసంగా కూర్చున్న చలపతికి మంచినీళ్లు ఇస్తూ అడిగింది నీలవేణి.. చెప్తాను అన్నట్లు చేత్తో సైగ చేసి మంచినీళ్లు తాగి గ్లాసు అందిస్తూ అన్నాడు. "పెళ్లిళ్లు విపరీతంగా ఉన్నాయి కదా.. ఇదివరకు రెండులక్షలు ఉన్న మ్యారేజ్ హాల్ ఇప్పుడు పది లక్షలు అయింది. అంత డబ్బు పెట్టడం మన వల్ల కాదు. సంబంధమేమో కుదిరింది. వాళ్లకు ఏం చెప్పాలో ఎలా చెప్పాలో తెలియటం లేదు.. మనం మరీ అంత ఉన్న వాళ్లం కాదు..పోనీలే అనుకొని ఉన్నదానితో పెళ్లి అయ్యిందనిపించినా రేపటి రోజున పిల్లాడి చదువుకు కావాలి కదా. ఉద్యోగంలో ఇల్లు కట్టుకోగలిగాం.. వీళ్లిద్దరి బాధ్యతలు జాగ్రత్తగా నెరవేర్చగలుగుతున్నాం మనం వేసుకున్న ప్లాన్స్ అన్ని తికమకగా అయ్యేట్లుంది.. ఈ సిటీలో పెళ్లి ఎలా చేయగలం?" చేతులు శూన్యంలోకి ఊపుతూ దిగులుగా అన్నాడు చలపతి. గదిలో కూర్చుని తల్లి తండ్రి మాటలు వింటున్న పుష్యమి బయటకు వచ్చింది. "కొత్త కత్తి అని మెడ కోసుకుంటామా నాన్నా? మీరు కష్టపడి కూడపెట్టినదంతా నా పెళ్లికి ఖర్చు పెట్టకండి నాకు చాలా బాధగా ఉంటుంది. మనకు ఎలాంటి ఆర్భాటాలు ఆడంబరాలు వద్దు. పెళ్లి ఎట్ల చేసినా పెళ్లే" "అది మన ఆలోచన.. వాళ్లు మనలాగా ఎందుకు ఆలోచిస్తారు? వాళ్ల అమ్మాయి పెళ్లి వాళ్లు ఘనంగా చేశామని చెప్పారుగా.. కొడుకు పెళ్లి కూడా అలా జరగాలని వాళ్లు కోరుకోవడంలో తప్పేముంది?"

"సంప్రదాయబద్ధంగా మన స్థాయిలో పెళ్లి చేస్తామని వాళ్లతో చెబితే ఏమవుతుంది? వాళ్లు అర్థం చేసుకోరా?"

"అర్థం చేసుకోరు తల్లి.. మన కుటుంబం చూసి.. ముఖ్యంగా నీ వినయ విధేయతలు గమనించి నీతో మాట్లాడి మన సంబంధాన్ని ఇష్టపడ్డారు. కట్నం వద్దన్నారు.. పెళ్లి ఘనంగా చేయాలని కోరారు. మరి.. వాళ్లు అడిగిన దాన్ని మనం నెరవేర్చాలి కదా..



మనం ఏదైనా చెబితే మన సంబంధాన్ని కాదనుకుంటే ఏం చేస్తాం?"

"నాన్న.. మీరు ఇంకోలా ఆలోచించకండి. ముందుగానే ఏదేదో అనుకోవటం ఎందుకు? అడిగి చూడండి"

"పుష్యమి చెప్పింది బాగానే ఉంది. ఆలోచించండి.. వాళ్లు మంచివాళ్లలాగానే ఉన్నారు" అంది నీలవేణి.

"మనుషులు మంచిగా ఉండటం వేరు. వాళ్ల విషయాలు వచ్చేసరికి వాళ్ల ఆలోచనలు వేరుగా మారుతాయి..అయినా ఇక చేసేది కూడా ఏమీలేదు.. ఏదో ఒక ప్రయత్నంగా వాళ్లతో మాట్లాడి విషయం చెప్తాను" అంటూ వాళ్లకు ఫోన్ కలపబోతుంటే వారించింది పుష్యమి.

"ఫోన్లో వద్దు నాన్న.. కలిసి మన పరిస్థితి చెప్పటం మంచిది'' ఆ విషయం మీద చాలాసేపు చర్చించుకున్నారు ముగ్గురూ.. తెల్లవారి వాళ్లను కలవడానికి వెళ్లాడు చలపతి.

* * *

కాబోయే వియ్యంకుడు వియ్యపురాలు చేస్తున్న మర్యాదలు చూసి ఆశ్చర్యంతో విస్తుపోయాడు చలపతి. కాసేపు మామూలు విషయాలు మాట్లాడుకున్న తర్వాత వాళ్లకున్న ఆస్తులు..వాళ్ల మనస్తత్వ విధానాలు.. వాళ్ల బంధువర్గం..



# శుభమస్తు

## కోటమర్తి రాధాహిమబిందు

అమెరికాలో కూతురు అల్లుడు ఇల్లు కొనుక్కున్నారని.. కొడుకు కూడా ఇంకో ఇల్లు కొనే ఆలోచనలో ఉన్నాడని..ఇలా అన్ని విషయాలు ఇద్దరూ చెబుతుంటే చలపతి గుడ్లప్పగించి శ్రోతలాగా అయ్యాడు.

"నేను మీతో ఒక విషయం మాట్లాడాలని వచ్చాను" చాలా ఇబ్బందిగా అన్నాడు చలపతి.

"మీ అమ్మాయిని మా ఇంటికి ఇస్తున్నారని ఇవన్నీ మీకు తెలియాలని మీకు చెప్పాం. ఏదో గొప్పకోసం కానేకాదు.. చెప్పండి.. త్వరలో మన రెండు కుటుంబాలు ఒకటి కాబోతున్నాయి" వరప్రసాద్ ప్రోత్సహిస్తూ మాట్లాడటం ప్రభావతి ఆపేక్షగా చూస్తుంటే చలపతి తాను చెప్పాలనుకుంది వాళ్ల ముందుంచాడు. తాను ఎంత కష్టపడి పిల్లల్ని చదివించింది, పిల్లల్ని ఎంత పద్ధతిగా పెంచుకున్నది, తనకున్న ఆదాయం.. ఖర్చు.. పెళ్లిని అంత భారీ ఎత్తుగా చేయలేని పరిస్థితిని ఇలా అన్ని విషయాలు చెప్పాడు.

వరప్రసాద్ ప్రభావతి కొద్దిసేపు మౌనంగా ఉండిపోయారు.

"మీకు డబ్బు సహాయం చేయమంటారా?" అడిగింది ప్రభావతి.

"అయ్యయ్యో ఎంత మాట..అలా వద్దండి..నేను పాత పద్ధతిలో నా ఇంటి ముందు అమ్మాయి పెళ్లి చేస్తాను.. మీకు ఏ చిన్నలోటు రానీయను. అన్ని సౌకర్యాలు కలుగచేస్తాను'' ఇంట్లో అనుకున్న విషయాలన్నీ వాళ్లతో వివరంగా చెప్పాడు.

వరప్రసాద్ ప్రభావతి ఇద్దరూ ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు." పిల్లలతో మాట్లాడి ఏ విషయం చెప్తాం" అని చెప్పారు. ఇద్దరికీ నమస్కరించి వెళ్లొస్తానంటూ లేచాడు చలపతి. క్యాబ్‌లో వస్తుంటే ఇదే ఆలోచన అతన్ని చాలా వేధించింది. ఈ కారణంగా సంబంధం తప్పిపోతుందేమో అని భయపడ్డాడు.

* * *

తెల్లవారి సాయంత్రం వాళ్ల నుండి ఫోన్ రావడంతో ముగ్గురు ఒకచోట చేరారు. వాళ్లు 'సరే' అనటం ముగ్గురిని ఎంతో ఆశ్చర్యపరిచింది. శుభవార్తను హైదరాబాదులో బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్న కొడుకు శౌర్యతో ఆనందంగా చెప్పారు. కొత్త ఉత్సాహంతో ఎదురుగా నూటయాభై గజాలు పక్కన రెండువందలయాభై గజాల జాగా ఉన్న ఇద్దరికీ ఫోన్లు చేశాడు. ఇలా పెళ్లికి వాడుకుంటానని.. తుప్పలుగా పెరిగిన మొక్కలను తీసేయించి నేలను చదునుచేసి తనకు అనుకూలంగా మార్చుకుంటామని చెప్పాడు. వాళ్లు సరే అన్నారు.. ఎదురుగా ఉన్న జాగా పెళ్లి వేదిక.. పక్కనున్న జాగా భోజనాలకు అనుకున్నాడు. తెల్లవారి పెళ్లి పనులు ప్రారంభం అయ్యాయి. రెండు జాగాలను శుభ్రం చేయించాడు. అడుగుతున్న వాళ్లందరికీ విషయం చెప్పాడు. "మీ పెళ్లి ఇలాగే జరిగి ఉంటుంది కద నాన్నా"

"అవును..అప్పటి మా పెళ్లిలా ఇప్పుడు నీ పెళ్లి

జరిపిస్తాం..నిజానికి ఇలాగే నీ పెళ్లి చేయాలని ఉంది.. కానీ ఇప్పటి ఆలోచనలు పద్ధతులు పూర్తిగా మారిపోయాయి కదా.. వాళ్లు ఒప్పుకున్నారు అదే చాలు మాకు.. మనకు ఎంతో భారం తగ్గింది.. ఈ మధ్యకాలంలో మనవాళ్లు ఇలా పెళ్లిళ్లు ఎవరూ చేయలేదు" నవ్వుతూ అన్నాడు చలపతి.

* * *

పెళ్లిరోజు రానే వచ్చింది. రెండు బస్సులలో, కొన్ని కార్లలో దిగిన పెళ్లివారికి చక్కటి వేడుకలు మర్యాదలు చేసి ప్రేమగా ఆహ్వానించారు చలపతి, నీలవేణి. ఎక్కడ ఏ చిన్న లోటు లోపం రాకుండా దగ్గరి బంధువులకు స్నేహితులకు పనులు అప్పచెప్పటంతో వాళ్లు సైనికుల్లా రెడీగా ఉన్నారు. 'ఇంటి దగ్గర పెళ్లి అంటే ఎంత కంజెస్టెడ్‌గా ఉంటుందో' అని చిరాగ్గా అనుకుంటూ వచ్చిన వాళ్లంతా మలయమారుతంలా వీస్తున్న చల్లటి గాలికి హాయిగా ఫీలయ్యారు. లోపలికి వెళ్లగానే ముత్తయిదువులకు బొట్టు, గంధం, పసుపు, పువ్వు ఇచ్చి ఆహ్వానించారు. చలి వాతావరణం కావటంతో వెల్కమ్ డ్రింక్ వేడిగా టమాటా సూప్ ఇచ్చారు. డిజె హోరు లేకుండా చక్కటి సన్నాయిమేళం కృతులు వాయించారు. అరటి బోదెలు కొబ్బరి ఆకులతో వేదికను అలంకరించి శుభప్రదంగా మామిడి తోరణాలు కట్టారు. ఆకుపచ్చదనంతో ఆ ఏరియా అంతా అందరికీ నచ్చింది. పెళ్లయిపోగానే అందరూ భోజనాల వైపు వెళ్లారు. పసుపురంగు అందమైన షామియానా కింద నాలుగు వరుసల్లో విడతకు రెండొందల మంది భోజనం చేసేలా టేబుల్స్ వేసి ఉంచారు. అరిటాకుల్లో భోజనం.. పప్పు.. రెండు కూరలు.. ఒక పచ్చడి.. పూర్ణం బూరెలు.. క్యారెట్ సొరకాయ హల్వాతో స్వీట్..పులిహోర.. ఆలుగడ్డ బజ్జీ.. సాంబారు గడ్డ పెరుగు..వడియాలు అప్పడాలతో చక్కటి విందు భోజనాన్ని చేయి తిరిగిన వంట వాళ్లతో వండించారు.. అనుభవం ఉన్న ఇద్దరు మగవాళ్ల పర్యవేక్షణలో ఆరుగురు ఆడవాళ్లు పాత పద్ధతిలో ఎంతో హుషారుగా వడ్డనకు పూనుకున్నారు. మగపెళ్లివాళ్లు చాలా సంతృప్తిగా భోజనాలు చేయటం చలపతి నీలవేణిని ఎంతగానో ఆనందపరిచింది. పెళ్లికి వచ్చిన ప్రతి ఒక్కరూ "ఈమధ్య కాలంలో ఇంత రుచికరమైన భోజనం చేయలేదు" అని అభినందించారు.



"మేము ఏమో అనుకున్నాం. మా అబ్బాయి వాడి ఫ్రెండ్స్ ఎంతో సంతోషపడ్డారు. వాడు మళ్లీ మీతో మాట్లాడుతాడు. ఆర్భాటం లేకుండా ఎంతో విశిష్టంగా పెళ్లి జరిపించారు. ఇలాంటి భోజనమే ఎవరైనా కోరుకుంటారు. అరవై ఆరు రకాల వంటకాలు అవసరమా? నిజానికి మనిషి ఎంత తింటాడో తెలియదా?

* * *

"సార్.. మీ ఇద్దరూ మీ జాగాల ఇచ్చి నాకు చాలా చాలా భారం తగ్గించారు. థాంక్యూ సర్ థాంక్యూ వెరీ మచ్" అంటూ సొంత అన్నదమ్ములైన నరేష్ సురేష్‌లకు చెయ్యి కలిపి సంతోషంతో ధన్యవాదాలు తెలుపుకున్నాడు చలపతి. "సార్.. మీకే మేము థాంక్స్ చెప్పుకోవాలి. మా నాన్నగారు తాను ఉద్యోగం చేస్తున్న రోజుల్లో ఈ జాగా కొని భవిష్యత్తులో పిల్లలకు ఉంటుంది అనుకున్నారు. మేము అక్కడెక్కడో చాలా దూరంగా ఉంటున్నాం.. ఎప్పుడో ఒకసారి వచ్చి చూసి వెళ్తున్నాం. ఈ మధ్య కబ్జాల వ్యవహారం ఎక్కువగా నడుస్తుంది కదా! మా జాగాలు ఉన్నాయో ఎవరైనా కబ్జా చేశారో అని భయపడుతున్న సమయంలో మీరు మా ఫోన్ నెంబర్ సంపాదించి ఫోన్ చేసారు"

"ఇకనుండి మీ జాగాలకు నేను కాపలాగా ఉంటాను. అయినా మీరో పని చేయండి సార్.. జాగా చుట్టూ ప్రహరీ కట్టించి ఒక గదివేసి కరెంట్ పెట్టించి ముఖ్యమైన అవసరాలు తీరేలా చేసి ఎవరికైనా అద్దెకు ఇస్తే మంచిది. ఇప్పుడు ఎవరినీ నమ్మేట్లుగా లేదు. మన జాగ్రత్త మనం పడాల్సిందే. మీరు సరే అనుకుంటే మీకు నేను సహాయంగా ఉంటాను. మీరు పదే పదే రావాల్సిన అవసరం లేదు. ఇక్కడ జరిగే పని మీకు చెప్తుంటాను. అంతదాకా ఇలా ఎవరైనా అడిగితే ఇవ్వండి"

"ధర బాగానే పలుకుతుంది కాబట్టి అమ్మితే మంచిదా అనే ఆలోచన మా ఇంట్లో చేస్తున్నారు.. మీరేమైనా కొంటారా?"

"అమ్మో.. నాకు అంత శక్తి ఎక్కడుంది? మా వియ్యంకుడు వస్తున్నారు'' అంటూ చలపతి వియ్యంకుడికి ఎదురెళ్లాడు.

"మేము ఏమో అనుకున్నాం. మా అబ్బాయి వాడి ఫ్రెండ్స్ ఎంతో సంతోషపడ్డారు. వాడు మళ్లీ మీతో మాట్లాడుతాడు. ఆర్భాటం లేకుండా ఎంతో విశిష్టంగా పెళ్లి జరిపించారు. ఇలాంటి భోజనమే ఎవరైనా కోరుకుంటారు. అరవై ఆరు రకాల వంటకాలు అవసరమా? నిజానికి మనిషి ఎంత తింటాడో తెలియదా? ఒకరిని చూసి ఒకరు తప్పదని బాగుండదని ఉన్నదంతా వృథాగా ఖర్చుపెట్టి గొప్పలకు పోవడం తప్పు.. ఇలా మన ఇంట్లో పెళ్లి మన ఇష్టం అని అనుకుంటే.. ఇదిగో ఇలాగే ఎప్పటికీ గుర్తుండే పెళ్లి భోజనాలు ఉంటాయి. ఆరు వందల మందికి అవలీలగా మీ వాళ్లు వడ్డించారు. మీకు ఒక మాట చెప్పాలనిపిస్తుంది. ఇక్కడికి వచ్చిన వాళ్లలో కనీసం సగంమంది తప్పకుండా మీ మార్గంలో నడుస్తారు" అంటూ వియ్యంకుడు కౌగిలించుకుంటుంటే చలపతికి కళ్లు చెమర్చాయి. ప్రభావతి నీలవేణితో ఇదే విషయంలో మెచ్చుకోలుగా మాట్లాడింది. "అప్పగింతల కార్యక్రమం రండి" అంటూ పురోహితుడు పిలిచేసరికి నవ్వుతూ కదిలారు ఆ నలుగురు.




వచ్చేవారం కథ..

**బిడ్డ సంచి**

- జి. ఉమామహేశ్వర్




శ్రీ విశ్వావసు నామ సంవత్సర
శ్రీరామ నవమి & బీజేపీ ఆవిర్భావ దినోత్సవ (ఏప్రిల్ 6)
శుభాకాంక్షలు
పుప్పాల శ్రీనాథ్
భాగ్యనగర్ జిల్లా
బీజేపీ కార్యదర్శి


హిందూ బంధువులకు..
శ్రీ విశ్వావసు నామ సంవత్సర
ఉగాది & శ్రీరామ నవమి శుభాకాంక్షలు
BRAHMADANDI RAMESH
Senior Advocate
Smt BRAHMADANDI SWARNALATHA
Advocate
Off: # 3-4-493, 1st Floor, Maa Gayatri Apartment, Reddy Womens Vollege to
PF Office Road, Y.M.C.A Barkathpura, Hyderabad-500 027.
Cell: 9396530946 / 9030030946, Off: 040-48555946, Email: rameshbrahmadandi.0946@gmail.com


శ్రీ విశ్వావసు నామ సంవత్సర
శ్రీరామనవమి & బిజెపి ఆవిర్భావ దినోత్సవం
(ఏప్రిల్ 6) శుభాకాంక్షలు
పెండ్యాల శివపార్వతి నరసింహ
మాజీ కార్పొరేటర్
మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్

# బాల జాగృతి

## బాల భక్తులు

### ప్రహ్లాదుడు



ప్రహ్లాదుడు దానవరాజు హిరణ్యకశిపుడి కుమారుడు. పరమ హరిభక్తుడు. తండ్రి హిరణ్యకశిపుడు హరిద్వేషి. కుమారుడి హరినామ స్మరణ ఆయనకు నచ్చదు. ఆతనితో హరి భక్తిని మానిపించాలని అనేక రకాలుగా నచ్చచెప్ప చూశాడు. పాములతో కరిపించాడు. ఏనుగులతో తొక్కించాడు. విషాహారం తినిపించాడు. కొండలపై నుంచి సముద్రంలోకి పడతోయించాడు. అగ్నిలో దింపాడు. చివరికి 'నీ హరి ఎక్కడ' అని కుమారుడిని ప్రశ్నించాడు. ప్రహ్లాదుడు 'హరి అంతటా ఉన్నాడు' అనడంతో హిరణ్యకశిపుడు స్తంభాన్ని పగలకొట్టగా విష్ణువు నరసింహుడిగా అవతరించి దానవరాజును సంహరించి ముక్తిని ప్రసాదించాడు. తల్లిదండ్రులు, గురువులు, భగవంతుని పట్ల భక్తి కలిగి ఉంటూ విద్యాబుద్ధులు నేర్వాలన్నది ప్రహ్లాదుడి కథ సారాంశం.

## కథ | నిజాయతీ!



"అమ్మా! మీకు పనిమనిషి కావాలని పక్క వీధిలో చెప్పారు. అందుకే వచ్చాను. నేను బాగా పని చేస్తాను" అన్నది, అలివేలు ఎంతో ఆస్తిపాస్తులున్న అనసూయమ్మతో..

"నీ గురించి తెలియకుండా నిన్ను ఎలా పనిలోకి పెట్టుకొనేది. సరే ముందు ఈ బట్టలు ఉతికి ఆరేసి రా తరువాత నీతో మాట్లాడుతాను" అన్నది అనసూయమ్మ..

అలివేలు బట్టలు తీసుకుని సబ్బు నీళ్లలో నానపెడుతుండగా, ఓ చొక్కా జేబులో ఐదు వందల రూపాయల నోటు కనిపించింది.

ఆ నోటు తీసుకుని వెనక్కి తిరిగి చూసింది.

హాలులో అనసూయమ్మ టీవీ చూస్తోంది.

వెంటనే అలివేలు, ఆమె వద్దకు వెళ్లి నోటును అందించి చెప్పింది.

## పద్యం

**ఎడ్డెమనుష్యుఁడేమెఱుఁగు నెన్ని దినంబులు గూడియుండినన్**
**దొడ్డ గుణాఢ్యునందుఁగల తోరపు వర్తనలల్లఁబ్రజ్ఞ నే**
**ర్పడ్డ వివేకి రీతి రుచిపాకము నాలుక గాకెఱుంగనే?**
**తెడ్డది కూరలోఁగలయ ద్రిమ్మరుచుండినైన భాస్కరా!**

**భావం :** భాస్కరా! మూఢాత్ముడు గుణవంతుని వెంట తిరుగుచున్ననూ అతని సద్గుణములతో కూడిన నడవడికలు గుర్తించలేడు, జ్ఞాని గుర్తించగలడు. ఎలా అంటే కూరలో తిరుగుతున్న తెడ్డు ఆ రుచిని గుర్తించలేదు. కూర రుచిని నాలుకే గుర్తిస్తుంది.

## శ్లోకం

**జీవనే యావదాధానం స్యాత్ ప్రదానం తతోధికమ్**
**ఇత్యేకం ప్రార్థనాస్మాకం భగవాన్ పరిపూర్యతే**

**భావం :** జీవితంలో పొందిన దానికి మించి సమాజానికి ఇవ్వాలి. హే! భగవాన్ ఈ ఒక్క ప్రార్థనను నెరవేర్చు.

## జతపరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| స్టీమ్ ఇంజన్ | స్పాంగ్లర్ |
| సేఫ్టీ పిన్ | చార్లెస్ హెచ్ టౌన్స్ |
| వాక్యూమ్ క్లీనర్ | థామస్ సేవరి |
| లేజర్ | కార్ల్ బెంజ్ |
| పెట్రోల్ కార్ | వాల్టర్ హంట్ |

**జవాబులు :** స్టీమ్ ఇంజన్–థామస్ సేవరి; సేఫ్టీ పిన్–వాల్టర్ హంట్; వాక్యూమ్ క్లీనర్–స్పాంగ్లర్; లేజర్–చార్లెస్ హెచ్ టౌన్స్; పెట్రోల్ కార్–కార్ల్ బెంజ్.

## శాస్త్రవేత్తలు

### సర్ సీవీ రామన్



భారతదేశానికి చెందిన ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త. 1888 నవంబరు 7న తమిళనాడులోని తిరుచిరాపల్లి సమీపంలోని అయ్యన్ పెటాయ్ అనే గ్రామంలో జన్మించారు. రామన్ ఎఫెక్ట్‌ను కనిపెట్టారు. ద్రవాలపై పడిన కాంతి కిరణాలు ఎలా పరిక్షేపం చెందుతాయో తెలిపే పరిశోధన ఫలితాన్నే రామన్ ఎఫెక్ట్ అంటారు. 1930 డిసెంబరులో రామన్‌కు నోబెల్ బహుమతి వచ్చింది. 1954లో భారత ప్రభుత్వం ఆయనను భారతరత్న పురస్కారంతో సత్కరించింది. ఆయన పరిశోధన ఫలితాన్ని ధ్రువపరిచిన రోజును (ఫిబ్రవరి 28) జాతీయ సైన్స్‌దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించింది. 1970 నవంబర్ 21న మరణించారు.



అనసూయమ్మ సంతోషంతో “నీ నిజాయతీకి మెచ్చుకుంటున్నాను. ఇదిగో అమ్మాయి, నేను నీ గురించి నా మనసులో అనుకున్నది ఉన్నది ఉన్నట్టుగా చెప్పదలచుకున్నాను. మొదట నిన్ను చూశాక నువ్వు నిజాయతీగా ఉంటావో లేదో అని పక్క వీధిలో వారిని విచారించాలి అనుకున్నాను. కానీ ఆ అవసరం లేకుండానే నిన్ను నీవు నిరూపించుకున్నావు. నీ నిజాయతీ నాకు నచ్చింది. నీ గురించి చెప్పేందుకు వేరే వాళ్లు ఇక అవసరం లేదు.” అంటూ ఆమెను పనిలో కుదుర్చుకుంది. ★

## జనరల్ నాలెడ్జ్

1. భారతదేశంలో అతి ఎత్తైన విమానాశ్రయం ఏది?
2. భారత కురువృద్ధుడు అని ఎవరిని పిలుస్తారు?
3. భారతదేశంలో అతిపెద్ద గిరిజన తెగ ఏది?

సమాధానాలు :1. లేహ్ (లడఖ్), జమ్ము కశ్మీర్; 2. దాదాభాయి నౌరోజీ; 3. గోండు

## మెదడుకు మేత

కుడితి తాగదు,
మేత మేయదు,
కానీ కుండెడు పాలిస్తుంది..
ఏమిటది?

జవాబు : తాటిచెట్టు

## మంచిమాట

ఇతరులను అదుపు చేయడం గొప్ప విషయమే. కానీ తనను తాను అదుపు చేసుకోవడం అంతకన్నా గొప్ప విషయం.




B.N.COMMUNICATIONS


COMPLETE SOLUTIONS FOR OFFICE AUTOMATION

We are Dealing with Telecom, CCTV Cameras & Security Products
We undertake AMC`s of All EPABX Systems/ CCTV Surveillance & Telephones

HIKVISION CP PLUS Panasonic POLYCOM beetel MATRIX GeM

Office : 6-2-952/1, 1st Floor, Opp. Pavani Estate, Street No.8,
Beside Canara Bank, Metro Pillar No. 1187, Khairtabad, Hyd-500004.
(Ph) : 040-23371680, (M) : 9989121586
Email : bncommunicationshyd@gmail.com

శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది & శ్రీరామ నవమి శుభాకాంక్షలు



Estd: 2004
EAMCET Code: VKSP
VKSP
ADMISSIONS OPEN
VIKAS
COLLEGE OF PHARMACEUTICAL SCIENCES
Rayanigudem, Suryapet Dist. - 508 376, Telangana State, INDIA.
Affiliated to JNTUH, Permitted by Govt. of T.S. Approved by AICTE & PCI
COURSES OFFERED
DEGREE COURSES :
B.Pharmacy
B.Pharmacy (Lateral Entry)
Pharm.D., (6 Years Course)
Pharm.D., (Post Baccalaureate)
M.PHARMACY COURSES :
Pharmaceutics
Pharmaceutical Analysis & Quality Assurance
Pharmaceutical Chemistry
Pharmacology
Pharmacy Practice
MOU with JNUR
JAIPUR NATIONAL UNIVERSITY
Five Star Accredited
www.vikascps.com
Call : 98660 88883/4/5/6, 98663 02299, 99455 20215




శ్రీ విశ్వావసు నామ సంవత్సర
ఉగాది & శ్రీరామ నవమి
శుభాకాంక్షలతో...
P. SHASHI KIRAN
Telangana High Court wing VICE PRESIDENT
ADVOCATE OFFICE AT FLAT NO 601, 6th floor,
Arunodaya Apartment Street No.15, Himayatnagar, Hyderabad-29




విందు.. వినోదం... పెండ్లి.. పేరంటం...
అన్నింటా మీ నేస్తం.
క్రేన్
వక్క పలుకులు
వీటికి సాటి మరేవి లేవు
శ్రీ గ్రంధి సుబ్బారావు మరియు శ్రీమతి గ్రంధి లక్ష్మీనరసమ్మ
ఇప్పుడు మీ కోసం
సరికొత్త ప్యాకింగ్‌లో
సరికొత్త రుచులతో
Taste of India
CRANE
BETEL NUT PIECES
Since 60 Years
CRANE
SWEET BETEL NUT PIECES
CRANE NUT POWDER WORKS GUNTUR
www.craneindia.net
TARA ◆ 9044



శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది & శ్రీరామ నవమి
శుభాకాంక్షలతో...
M/s. SRINIVASA
SEEDS & FERTILIZERS
Prop : K. TIRUMALA REDDY
Shop No : 2-11- 49, 50, 51, Near Bus Stand, Mahaveer Complex,
Shamshabad, RangaReddy Dist.E-mail : tirumalareddykandada@gmail.com
Cell : 9392234353,
Ph : 08413-222014




హిందూ బంధువులకు
శ్రీ విశ్వావసు నామ సంవత్సర
ఉగాది & శ్రీరామ నవమి
శుభాకాంక్షలు
మేచినేని శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, తెలంగాణ




శ్రీ విశ్వావసు నామ సంవత్సర
ఉగాది
శుభాకాంక్షలు
SUN DENTAL CARE
24-124,Beside Venkateshwara Swamy Temple, Anand Bagh X Roads, Safilguda, Malkajgiri, Hyd-47.
+91 98485 15000, 94924 40466, 040-35537653
మీ శ్రవణ్ ఊరపల్లి MCA
G.H.M.C కార్పొరేటర్,

# వారఫలాలు

31 మార్చి- 6 ఏప్రిల్ 2025



సింహంభట్ల సుబ్బారావు

6300674054

**మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం**

పనుల్లో ఆటంకాలు తొలగుతాయి. ఆత్మీయుల నుంచి కీలక సమాచారం అందుతుంది. ఆశ్చర్యకరమైన సంఘటనలు ఎదురవుతాయి. మీ బాధ్యతలు మరింత పెరుగుతాయి. వివాహాది వేడుకలలో పాల్గొంటారు. ఉద్యోగులకు విధుల్లో ప్రతిబంధకాలు తొలగుతాయి. రాజకీయవేత్తలు, కళాకారులు, రచయితలకు విశేష గుర్తింపు లభిస్తుంది. 5,6 తేదీల్లో అనుకోని ప్రయాణాలు. బంధు విరోధాలు. అంగారక స్తోత్రాలు పఠించండి.

**వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు**

శుభకార్యాలకు డబ్బు వెచ్చిస్తారు. అందరిలోనూ గుర్తింపు. ఆకస్మికంగా ధనలాభాలు. కొత్త కార్యక్రమాలు ప్రారంభిస్తారు. చిన్ననాటి విషయాలు గుర్తు తెచ్చుకుంటారు. వ్యాపారులకు నూతన పెట్టుబడులు సమకూరతాయి. ఉద్యోగులకు చికాకులు తొలగుతాయి. కళాకారులు, రచయితలు, క్రీడాకారులకు సన్మానాలు, అనుకోని విదేశీ పర్యటనలు. 31,1 తేదీల్లో కుటుంబంలో చికాకులు. శ్రమాధిక్యం. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

**మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు**

ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. నూతన ఉద్యోగయత్నాలలో పురోగతి కనిపిస్తుంది. ఒక సంఘటన ఆకట్టుకుంటుంది. ప్రముఖులతో పరిచయాలు. దేవాలయాలు సందర్శిస్తారు. వాహనయోగం. వ్యాపారులు లాభాలు అందుకుంటారు. ఉద్యోగులకు ప్రమోషన్లు దక్కుతాయి. పారిశ్రామికవేత్తలు, కళాకారులు, రచయితలకు విదేశీ పర్యటనలు. 4,5 తేదీల్లో అనారోగ్యం. చికాకులు. ఆంజనేయ దండకం పఠించండి.

**కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష**

ఆప్తులతో కష్టసుఖాలు పంచుకుంటారు. ఆదాయం ఆశాజనకంగా ఉంటుంది. సోదరులు, స్నేహితులతో వివాదాలు సర్దుబాటు చేసుకుంటారు. ఇంటి నిర్మాణయత్నాలు సానుకూలమవుతాయి. ఆలోచనలు అమలు చేస్తారు. పరిచయాలు పెరుగుతాయి. వ్యాపారస్తులకు కృషి ఫలిస్తుంది. ఉద్యోగులకు హోదాలు పెరుగుతాయి. పారిశ్రామికవేత్తలు, కళాకారులకు ఆహ్వానాలు అందుతాయి. 2,3 తేదీల్లో దుబారా ఖర్చులు. ఆదిత్య హృదయం పఠించండి.

**సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం**

కార్యక్రమాలు సజావుగా సాగుతాయి. వాహనాలు, ఆభరణాలు కొనుగోలు. చిన్ననాటి విషయాలు గుర్తుకువస్తాయి. సంభలు, సమా వేశాలలో పాల్గొంటారు. వ్యాపారులకు పెట్టుబడులు అందుతాయి. ఉద్యోగాలలో ఇబ్బందులు తొలగి ఊరట చెందుతారు. కళాకారులు, రచయితలకు విశేష ఆదరణ లభిస్తుంది. 1,2 తేదీల్లో కుటుంబంలో గందరగోళం. దూరప్రయాణాలు. నవగ్రహస్తోత్రాలు పఠించండి.

**కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు**

ముఖ్యమైన కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు. ఆత్మీయులతో ముఖ్య విషయాలు చర్చిస్తారు. సమాజసేవలో భాగస్వాములవుతారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడతారు. వ్యాపారులకు లాభాలు అందు తాయి. ఉద్యోగులకు హోదాలు పెరుగుతాయి. పారిశ్రామికవేత్తలు, కళాకారులకు సన్మాన, సత్కారాలు. 31,1 తేదీల్లో వృథా ఖర్చులు. మనశ్శాంతి లోపిస్తుంది. అన్నపూర్ణాష్టకం పఠించండి.

**తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు**

అదనపు ఆదాయం సమకూరుతుంది. నిరుద్యోగులకు శుభవార్తలు అందుతాయి. పలుకుబడి పెరుగుతుంది. ఆస్తి వివాదాలు తీరతాయి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ఉద్యోగులకు విధి నిర్వహణలో ప్రశంసలు. రాజకీయ, పారిశ్రామిక వర్గాలు, కళాకారులు ఉత్సాహవంతంగా గడుపుతారు. అనుకున్నది సాధిస్తారు. 3,4 తేదీల్లో వివాదాలు. ఆరోగ్యసమస్యలు. శివాష్టకం పఠించండి.

**వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ**

కొత్త కార్యక్రమాలు చేపడతారు. పరపతి పెరుగుతుంది. శుభకార్యాలకు డబ్బు వెచ్చిస్తారు. చిన్ననాటి సంఘటనలు గుర్తుకు వస్తాయి. వ్యాపారులు లాభాల దిశగా సాగుతారు. ఉద్యోగులకు ఒడిదుడుకులు తొలగి ఊరట లభిస్తుంది. కళాకారులు, రచయితలు, క్రీడాకారులకు గౌరవ పురస్కారాలు. 5,6 తేదీల్లో ఆటంకాలు. దూరప్రయాణాలు. శ్రీకృష్ణ స్తోత్రాలు పఠించండి.

**ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం**

అదనపు రాబడితో ఉత్సాహంగా గడుపుతారు. ఇంటర్వ్యూలు అందుకుంటారు. కొన్ని కార్యక్రమాలు విజయవంతంగా సాగుతాయి. బంధువులతో సత్సంబంధాలు. వ్యాపారులకు లాభాలు అందుతాయి. ఉద్యోగులకు విధుల్లో ప్రతి బంధకాలు తొలగుతాయి. రచయితలు, పారిశ్రామికవర్గాలకు విదేశీ పర్యటనలు. 4,5 తేదీల్లో వృథా ఖర్చులు. కుటుంబంలో ఒత్తిడులు. శ్రీరామరక్షాస్తోత్రాలు పఠించండి.

**మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు**

కొత్త కార్యక్రమాలు ప్రారంభిస్తారు. శుభ కార్యాలలో పాల్గొంటారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకుంటారు. బంధువర్గంతో సత్సంబంధాలు నెలకొంటాయి. వ్యాపారులకు లాభాలు అందుతాయి. ఉద్యోగులకు మరింత పురోభివృద్ధి. రాజకీయ, పారిశ్రామికవేత్తలు, క్రీడాకారులకు అరుదైన ఆహ్వానాలు అందుతాయి. 1,2 తేదీల్లో వృథా ఖర్చులు. అనుకోని ప్రయాణాలు. లక్ష్మీనృసింహస్తోత్రాలు పఠించండి.

**కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు**

ఆస్తి వివాదాల నుంచి బయటపడతారు. విద్యార్థుల పరిశోధనలు ఫలిస్తాయి. చిన్ననాటి స్నేహితులతో ఉత్సాహంగా గడుపుతారు. సోదరుల నుంచి శుభవార్తలు అందుతాయి. యుక్తితో వ్యవహా రాలు చక్కదిద్దుతారు. వాహనసౌఖ్యం. వ్యాపారులకు లాభాలు. ఉద్యోగులకు హోదాలు. రచయితలు, కళాకారులకు సన్మానాలు. 2,3 తేదీల్లో కుటుంబంలో సమస్యలు. విష్ణుసహస్రనామ పారాయణ చేయండి.

**మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి**

ఆదాయం అంతగా లేక అప్పులు చేస్తారు. తరచూ ప్రయాణాలు చేస్తారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. చిన్ననాటి విషయాలు గుర్తుకు వస్తాయి. ఆస్తుల విషయంలో ఒప్పందాలు వాయిదా. వ్యాపారులకు ఒత్తిడులు పెరుగుతాయి. ఉద్యోగులకు పనిభారం తప్పదు. పారిశ్రామికవేత్తలు, కళాకారులు, రచయితలకు కొంత గందరగోళం. 3,4 తేదీల్లో శుభవార్తలు. వాహనయోగం. లక్ష్మీస్తోత్రాలు పఠించండి.

# పదరసం - 507

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | | ■ | 3 | ■ | 4 | ■ | 5 |
| | ■ | | ■ | 6 | | | | | |
| 7 | | | 8 | ■ | | ■ | | ■ | |
| | ■ | ■ | 9 | | | 10 | ■ | 11 | |
| ■ | 12 | 13 | | ■ | ■ | 14 | | | ■ |
| 15 | ■ | | ■ | 16 | | | ■ | | ■ |
| 17 | | | ■ | | ■ | 18 | | | |
| | ■ | 19 | 20 | | 21 | ■ | ■ | | ■ |
| 22 | 23 | ■ | | ■ | 24 | | 25 | | 26 |
| ■ | 27 | | | | | ■ | | ■ | |

## ఆధారాలు

**అడ్డం**

1) కొత్త తెలుగు సంవత్సరం (4)
6) ఎల్లప్పుడూ గుర్తుపెట్టుకోతగినది (6)
7) దుస్స్వప్నం తిరగబడింది (4)
9) మంచి సరుకు కాదు (4)
11) కోయంబత్తూరుని తేలికగా ఇలా అంటారు (2)
12) అందగత్తె (2)
14) ఒక డప్పు వాయిద్యం తిరగబడింది (3)
16) సమాప్తి చేయడం సరిగా లేదు (3)
17) ఇది వేయడమంటే మోసం చేయడం (3)
18) నదులకు అప్పుడప్పుడూ వచ్చేవి (4)
19) 12 అడ్డానికి వ్యతిరేకం, చెదరిపోయింది (4)
22) భర్త (2)
24) చదువు / పని మధ్యలో ఇచ్చే విరామం (5)
27) ఒకరికిచ్చే పరోక్ష సూచన (5)

**నిలువు**

1) ఒక శృంగార నాయిక (4)
2) పగిలిన కుండ (3)
3) చాలీచాలని (4)
4) స్ఫూర్తిలాంటిది, పురికొల్పడం (3)
5) విష్ణువు ధరించిన వనమాల పైకొచ్చింది (4)
8) పిసినిగొట్టు (3)
10) ద్వేషం, ఈర్ష్య (4)
11) ఏమీ చేయకుండా హెచ్చులు చెప్పుకునేవాడిని ఇలా అనడం రివాజు (6)
13) పటాపంచలైన తప్పు (4)
15) తలక్రిందులైన డాబు, ఆర్భాటం (4)
16) సువాసనగల ఒక ఆకుకూర (3)
20) చెదరిన హద్దు (3)
21) మిన్ను విరిగింది (3)
23) పైకి ఎక్కువ (2)
25) గింజ (2)
26) పులిమీద... అని సామెత (2)

## పదరసం - 506 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| లో[2] | పా | య[2] | కా | రి[3] | ■ | న[4] | మ్మ | క[5] | ■ |
| టు | ■ | మా | ■ | వ | ■ | వ | ■ | ల్ల[6] | గు[7] |
| పా | ■ | ■ | ఆ[8] | ట | పె[9] | ల | ది[10] | ■ | ప్పె |
| ట్లు[11] | క్క | ఇ[12] | ■ | ■ | ల్ల | ■ | గు[13] | మొ[14] | డు |
| ■ | ■ | బ్బం[15] | సి | ది[16] | ■ | వే[17] | ■ | ద | ■ |
| వి[18] | డి | ది | ■ | ము[19] | చ్చె | మ | ట | లు | ■ |
| ర్ర | ■ | ■ | లు[20] | కా | ■ | న | ■ | పె | ■ |
| వీ[21] | లు | నా | మా | ■ | చీ[22] | ■ | పు[23] | ట్టు | క[24] |
| గు | ■ | ■ | తి[25] | లో | ద | కా | లు | ■ | త్తు |
| ■ | లు[26] | దు | బ | ■ | ర | ■ | సు[27] | ద్దు | లు |



మా అమ్మనాన్నలకు
శ్రీమతి & శ్రీ కాశెట్టి వసంత & కుమార్‌లకు
33వ వివాహ వార్షికోత్సవము (29 మార్చి)
శ్రీ విశ్వావసు నామ సంవత్సర
ఉగాది & శ్రీరామ నవమి
శుభాకాంక్షలు
Son & Daughter-in-law
Dr. Kranthi Kiran, M.S, General Surgeon,
Dr. Pravinya, M.D, Pulmonology
Daughter & Son-in-law
Srilakshmi
Shravan Kumar
మా అన్న వదినలకు
వివాహ మొదటి వార్షికోత్సవ
(మార్చి 30)
శుభాకాంక్షలు
SriLakshmi, MA
డాక్టర్ కాశెట్టి కుమార్
KVK Infrastructure MD.
ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో భూములు అమ్మకానికి ఉన్నాయి.
Plots for Sale, Contct No: 9908671999


TNR
JAGADAMBA
MALLPLEX
SMART INVESTMENT FOR
ASSURED RENTAL INCOME
OWN A BUSINESS PLACE AT FINEST LANDMARK
శ్రీ విశ్వావసు నామ సంవత్సర
ఉగాది & శ్రీరామ నవమి
శుభాకాంక్షలతో...
IBRAHIMPATNAM
Opp. Bus Stand & Sub. Station
Project Approved By
hmda
TS RERA
P02400003305
TNR JAGADAMBA MALLPLEX
GROUND, 1ST & 2ND FLOOR : SHOPS AND SHOWROOMS
3RD FLOOR : FOOD COURT AND GAMING ZONE
4TH AND 5TH FLOOR : MULTIPLEX SCREENS
3 LEVEL : CELLAR PARKING
www.tnrconstructions.com
Call: 7288071666 | 7799797917/19
TNR Corporate, Kothapet to Nagole Main Road, Mohan Nagar, Hyderabad-35
• Strategically Located at Ibrahimpatnam, a Commercial Hotspot on Sagar Highway
• An Iconic Business Address for 100 Villages Nearby
• Close to Prominent Landmarks Including IT Park, OCTOPUS (Govt. Organisation), Villa Township, Engineering Colleges, and International Schools
• 5 Minutes Drive from ORR, TCS Adibatla, TATA Aerospace
TNR
GROUP
Excellence in everything
26
Years of Trust & transformation


శ్రీ విశ్వావసునామ సంవత్సర
శ్రీరామ నవమి శుభాకాంక్షలు
శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే।
సహస్రనామ తత్తుల్యం రామ నామ వరాననే॥
AMRUTHA
Children's hospital
24 HOURS EMERGENCY SERVICES AVAILABLE
R.T.C. Bus Stand Back Side, R.B. Nagar, Shamshabad, Ranga Reddy Dist. T.S. - 501218.
Contact : 08413-222967 | 78939 00706 | Email: amruthachildrenshospital7@gmail.com

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 77 Issue : 23

अँधेरा हटेगा...
सूरज नकिलेगा...
कमल खिलेगा...

చీకట్లు తొలగిపోతాయి...
సూర్యుడు ఉదయిస్తాడు...
కమలం వికసిస్తుంది...

06 ఏప్రిల్ 2025

జాతీయవాదాన్ని నరనరాన నింపుకొని దేశంకోసం, పార్టీకోసం, ప్రాణాలర్పించిన కార్యకర్తలను స్మరించుకుంటూ..

ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరించేందుకు కృషి సల్పిన బిజెపి నాయకులకు, కార్యకర్తలకు, మద్దతుదారులందరికీ పేరుపేరునా

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

పోరెడ్డి కిషోర్ రెడ్డి
రాష్ట్ర అధికార ప్రతినిధి, భాజపా – తెలంగాణ